తెలుగు మాసపత్రిక

# కమలవాణి
# KAMALAVANI

రూ.25/-

పేజీలు : 52

సంపుటి : 27 సంచిక : 1 జనవరి 2026



## ● భాజపా జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులుగా నితిన్ నబిన్ సిన్హా బాధ్యతల స్వీకరణ



● విజయవాడలో ఏకాత్మ మానవతా దర్శన్ 60 ఏళ్ల ప్రస్తాన స్మరణోత్సవం



రాష్ట్రానికి హైస్పీడు రైళ్లు కేటాయింపు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి
మోదీ ప్రభుత్వ మరో కానుక
మచిలీపట్నం పోర్ట్ కనెక్టివిటీ రహదారి
₹573.77 కోట్లు మంజూరు
NH-65 & NH-216 జంక్షన్ నుంచి మచిలీపట్నం పోర్ట్ వరకు
సరుకు రవాణా సమయం తగ్గి, ట్రాఫిక్ రద్దీ తగ్గి,
లాజిస్టిక్స్ సామర్థ్యం భారీగా పెరుగుతుంది
6 లేన రహదారి
సర్వీస్ రోడ్లు
3 ఫ్లైఓవర్లు
ఓవర్‌పాస్-కమ్-
ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో ‘జాతీయ స్ఫూర్తి ప్రదాన ప్రాంగణంలో
శ్రీఅటల్‌జీ విగ్రహావిష్కరణ చేసిన ప్రధానమంత్రి శ్రీనరేంద్రమోడీ

తెలుగు మాసపత్రిక

# కమలవాణి

KAMALAVANI

సంపుటి : 27 సంచిక : 1 జనవరి 2026

## లోపలి పేజీల్లో


- భాజపా జాతీయ అధ్యక్షులుగా నితిన్ నబీన్ 4
- నేను కార్యకర్తను, నా బాస్ నితిన్ నబీన్! మోదీ 6
- వికసిత భారత్ నిర్మాణమే మా అంతిమ లక్ష్యం 8
- ఏకాత్మ మానవ దర్శనంతోనే సమస్యల పరిష్కారం 12
- వాజ్‌పేయి స్ఫూర్తితో మోడీ పాలన 14
- భావదాస్యం వీడితేనే 'వికసిత్ భారత్' సాధ్యం 16
- భారతీయ జీవన విధానం 20
- ప్రపంచ శాంతికి భారతీయ దర్శనమే శరణ్యం 22
- ఘనంగా రిపబ్లిక్ డే దినోత్సవం 32
- గుంటూరులో వాజ్‌పేయి విగ్రహ ఆవిష్కరణ 36
- ప్రజలతో మమేకమైతేనే రాజకీయ భవిష్యత్తు 38
- దేశ గతిని మార్చిన దార్శనికుడు వాజ్‌పేయి 40
- ప్రకృతి వ్యవసాయంతోనే స్వయం సమృద్ధి 42
- వికసిత్ భారత్ దిశగా కేంద్ర బడ్జెట్ 2026-27 44
- కేంద్ర బడ్జెట్ 2026-27లో ఏపీకి కేటాయింపులు 48
- భవిష్యత్తుకు రోడ్‌మ్యాప్ 52
- ఏపీకి గేమ్ ఛేంజర్‌గా బుల్లెట్ రైళ్లు 54
- అనుభవంతోనే సంఘ్ అవగాహన 56
- అమెరికా టారిఫ్‌లు 18 శాతానికి తగ్గింపు 58
- భారత్, ఈయూ మధ్య 'స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం' 60


మీ వార్తలు, సంబంధిత ఫొటోలు, ఫొటోలోని వారి పేర్లు, బాధ్యతలతో సహా మెయిల్‌లో కూడా కమలవాణికి పంపించవచ్చు. మీరు పంపాల్సిన చిరునామా ఈ మెయిల్

Kamalavani 2017@ gmail.com

Published and Printed by
NUKALA MADHUKAR on behalf of Bharateeya Janata Party and Printed at Kala Jyoti Process Pvt Ltd, Nidumukkala village, Tadikonda mandal,GUNTUR - 522016. A.P. Editor : VAMARAJU SREE SATYA MURTY Phone: 0866-2441135

Vulluri Gangadhar, Associate Editor,
Ch.Srinivas, Sub Editor

## సంపాదకీయం

### మోదీ బడ్జెట్- ఆంధ్రప్రదేశ్‌కు స్వర్ణయుగం

ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన 2026-27 బడ్జెట్, దేశాభివృద్ధి పథంలో ఆంధ్రప్రదేశ్‌ను కీలక భాగస్వామిగా చేసింది. హైటెక్ ఏఐ హబ్‌ల నుంచి ధర్మవరం చేనేత మగ్గాల వరకు, రాష్ట్రంలోని అన్ని వర్గాలు ప్రయోజనం పొందనున్నాయి. మౌలిక సదుపాయాలకు కేంద్రం గట్టిమద్దతు ప్రకటించింది. అమరావతి అభివృద్ధికి రూ. 1,128.91 కోట్లు, రాజధాని పట్టణాభివృద్ధికి రూ. 432.09 కోట్లు, గ్రామీణ రహదారులకు రూ. 500. 99 కోట్లు, తాగునీరు-మురుగునీటి నిర్వహణకు రూ. 800 కోట్లు, రోడ్లు-వంతెనల పునర్నిర్మాణానికి రూ. 350 కోట్లు కేటాయించారు. ఈ నిధులు పట్టణ-గ్రామీణ విభజన తగ్గించి, సమాన అభివృద్ధి సాధిస్తాయి. జల భద్రతకు ప్రాధాన్యత ఇచ్చారు. పోలవరం ప్రాజెక్టుకు రూ. 3,320 కోట్లు కేటాయించి, 41.15 మీటర్ల నీటి నిల్వ సాధించనున్నారు. ఇది సాగునీరు సమస్యలుతీర్చి, వ్యవసాయాన్ని వికసిస్తుంది. అరుదైన ఖనిజ కారిడార్ల ఆమోదంతో పెట్టుబడులు, ఉద్యోగాలు పెరుగుతాయి. రవాణా రంగంలో దూరదృష్టి చూపారు. హైదరాబాద్ - బెంగళూరు, హైదరాబాద్-చెన్నై, చెన్నై-బెంగళూరు హైస్పీడ్ రైలు మార్గాలు ఆంధ్రప్రదేశ్‌ను దక్షిణ భారత కీలక రవాణా కేంద్రంగా మారుస్తాయి. ఇవి వాణిజ్యం, పర్యాటకం, ఉద్యోగాలను పెంచుతాయి. వ్యవసాయంలో కొబ్బరి, కోకో, జీడిమామిడి పంటలను 2030 నాటికి అంతర్జాతీయ బ్రాండ్లుగా తీర్చిదిద్దే వ్యూహం రూపొందించారు. ఇది కోనసీమ, ఉద్దానం రైతులకు మేలు చేసి, ఎగుమతి పెంచి ఆదాయం రెట్టింపు చేస్తుంది. పర్యాటకానికి ఊపిరి పోశారు. అరకు లోయలో ట్రెక్కింగ్ ట్రైల్స్, పులికాట్ సరస్సులో పక్షి పరిశీలన కేంద్రాలు ఏర్పాటుతో ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ గమ్యస్థానంగా మారుస్తారు. 14.87 లక్షల 'లఖ్పతి దీదీ'లకు కమ్యూనిటీ మార్ట్లు మహిళా సాధికారతకు నిదర్శనం. ఎంఎస్ఎంఈ గ్రోత్ ఫండ్, చేనేత ఆధునీకరణ, మత్స్యకార సుంకం మినహాయింపులు ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. పన్ను మినహాయింపులతో ఐటీ రంగం ఊతం పొంది, విశాఖపట్నం వంటి నగరాల్లో యువతకు ఉద్యోగాలు సృష్టిస్తుంది. ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ సమతుల్య అభివృద్ధే లక్ష్యం. కేంద్రం ఆంధ్రప్రదేశ్ పట్ల చూపిన నిబద్ధతకు ఇది నిదర్శనం. మోదీ నాయకత్వంలో భాజపా, రాష్ట్రాన్ని వికసిత భారత్‌లో ముందు వరుసలో నిలబెట్టనుంది. ఈ బడ్జెట్‌తో ఆంధ్రప్రదేశ్ స్వర్ణయుగం ఆరంభమవుతుంది. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, భాజపాతో ముందుకు సాగాలి.

# భాజపా జాతీయ అధ్యక్షులుగా నితిన్ నబీన్



భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులుగా శ్రీనితిన్ నబీన్ సిన్హా బాధ్యతలు స్వీకరించారు. నితిన్ నబీన్ సిన్హా బిహార్ రాష్ట్రానికి చెందినవారు. 45 సంవత్సరాల పిన్న వయస్సులోనే ప్రపంచంలోని అతిపెద్దపార్టీ పగ్గాలందుకున్నారు. జాతీయ రాజకీయాల్లో పెద్దగా పేరు లేకున్నా అనూహ్యంగా పార్టీలో అత్యున్నత స్థానానికి చేరారు. ఇది ఒక్క భారతీయ జనతా పార్టీలోనే సాధ్యం! నబీన్ కిశోర్ ప్రసాద్ సిన్హా వారసుడిగా రాజకీయాల్లో ప్రవేశించినా అనతికాలంలోనే తనకంటూ ప్రత్యేకగుర్తింపు సాధించారు. యువ మోర్చా కార్యకర్త నుంచి ఇటీవలి జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడి వరకు పార్టీలో ఏబాధ్యత అప్పజెప్పినా సమర్థుడిగా పేరు తెచ్చుకున్నాడు. వరుసగా ఐదుసార్లు గెలిచి ప్రజల మన్ననలు అందుకున్నారు. బిహార్ ప్రభుత్వంలోమంత్రిగా తనదైన ప్రత్యేకత చాటుకున్నారు. ప్రజానాయకుడిగా దేశసేవ పట్ల అంకితభావం ప్రదర్శిస్తూ, క్రమశిక్షణ గల పార్టీ కార్యకర్తగా సిద్ధాంతాలకు నిబద్ధుడై, కార్య సాధకుడిగా నిలిచాడు కాబట్టే నితిన్ నబీన్ నేడు బిజెపి జాతీయ అధ్యక్షుడయ్యారు.

జనవరి 20న ఢిల్లీలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ, కేంద్రమంత్రులు, ఇతర అతిరథ మహారథుల సమక్షంలో లాంచనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన గౌరవార్థం కేంద్ర కార్యాలయంలో అభినందన సభను నిర్వహించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నూతన అధ్యక్షుడికి పూల మాల వేసి సాదరంగా ఆహ్వానించారు. పూర్వ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా, కేంద్ర రక్షణశాఖమంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోం, సహకార శాఖ మంత్రి అమిత్‌షా, రోడ్డు రవాణా, రహదారులశాఖ మంత్రి నితిన్ గడ్కరీ, ఇతర కేంద్ర మంత్రులు, బిజెపి పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు, భాజపా రాష్ట్ర అధ్యక్షులు తదితరులు నితిన్ నబీన్‌ను అభినందించారు.

భాజపా జాతీయ అధ్యక్షుడి ఎన్నిక పూర్తిగా ప్రజాస్వామ్యయుతంగా జరిగింది. భాజపా జాతీయ అధ్యక్షుడి ఎన్నికలు నిర్వహించాలంటే పార్టీ నిబంధనల ప్రకారం కనీసం 50 శాతం రాష్ట్రాల్లో అధ్యక్ష ఎన్నికలు పూర్తి కావాలి. దేశంలోని మొత్తం 36 రాష్ట్రాలలో 30 రాష్ట్రాలకు అధ్యక్షులు ఎన్నికయ్యారు. అవసరమైన దాని కన్నా చాలా ఎక్కువ రాష్ట్రాల్లో అధ్యక్ష ఎన్నికల ప్రక్రియ పూర్తయింది. దీంతో భాజపా జాతీయ అధ్యక్షుడి ఎన్నికల ప్రక్రియకు తెరలేచింది. జనవరి 16, 2026న షెడ్యూల్ నోటిఫికేషన్ వెలువడింది, అనంతరం ఓటర్ల జాబితా ప్రచురితమైంది. షెడ్యూల్ ప్రకారం, 19 జనవరి 2026 మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నామినేషన్ ప్రక్రియ పూర్తయింది. జాతీయ అధ్యక్ష పదవికి నితిన్ నబీన్‌కు అనుకూలంగా 37 సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలయ్యాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ నేతృత్వంలో రాష్ట్ర బృందం కూడా ఒక సెట్ నామినేషన్ దాఖలు చేసింది. అన్ని నామినేషన్ పత్రాల సెట్లు నిర్దిష్టమైన ఫార్మాట్‌లో చెల్లుబాటు అయ్యే విధంగా ఉన్నాయి. నామినేషన్ల ఉపసంహరణ గడువు కూడా ముగిసిన తర్వాత భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్ష పదవికి నితిన్ నబీన్ పేరును మాత్రమే ప్రతిపాదించారని బిజెపి సంస్థాగత ఎన్నికల జాతీయ రిటర్నింగ్ అధికారి హోదాలో రాజ్యసభ సభ్యుడు డా. కె. లక్ష్మణ్ ప్రకటించారు. దీంతో నితిన్ నబీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నితిన్ నబీన్ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన ట్లు మరునాడు జనవరి 20న ప్రమాణ స్వీకారో త్సవ కార్యక్రమం ముందు భాజపా ఎన్నికల జాతీయ రిటర్నింగ్ అధికారి డాక్టర్ కె లక్ష్మణ్ అధికారికంగా ప్రకటించారు. అధ్యక్ష నియామక పత్రాన్ని లాంచనంగా ఆయనకు అందించారు. అనంతరం నరేంద్ర మోదీ, జె.పి. నడ్డా, అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్, భాజపా సంస్థాగత ప్రధా న కార్యదర్శి బి.ఎల్. సంతోష్ సమక్షంలో జాతీ య అధ్యక్ష స్థానంలో ఆసీనులై బాధ్యతలు స్వీక రించారు. ఈ కార్యక్రమం ముందు నితిన్ నబీన్ ఢిల్లీలోని ఝండేవాలన్ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నా రు. పార్టీ కార్యాలయంలో శ్యామ ప్రసాద్ ముఖర్జీ, దీన్‌దయాళ్ ఉపాధ్యాయ విగ్రహాలకు పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు.



### ఎన్నికల ఇన్‌ఛార్జుల నియామకం

బిజెపి జాతీయ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన వెం టనే నితిన్ నబీన్ సంస్థాగత నియామకాలు చేప ట్టారు. త్వరలో ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలకు, మున్సిపల్ ఎన్నికలకు ఇంచార్జీలు, కోఇంచార్జీల ను నియమించారు. ఇందులో భాగంగా తెలం గాణ మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీ ఎన్ని కలకు మహారాష్ట్ర ఐటీ మంత్రి ఆశీష్ శేలార్ ను ఇంచార్జిగా, రాజస్థాన్ బిజెపి మాజీ అధ్యక్షుడు అశోక్ పర్నామీ, జాతీయ మహిళా కమిషన్ మాజీ చైర్ పర్సన్, హరియాణా రాజ్యసభ సభ్యురాలు రేఖా శర్మలను కోఇంచార్జీలుగా నియమించారు. ఇక కేరళ అసెంబ్లీ ఎన్నికలకు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి వినోద్ తావ్డే ను ఇంచార్జీగా, కేంద్రమంత్రి శోభా కరంద్లాజేను కోఇంచార్జీగా నియమించారు. వినోద్ తావ్డేకు చండీఘడ్ మేయర్ ఎన్నికల అబ్జర్వర్‌గాను బాధ్య తలు అప్పజెప్పారు. గ్రేటర్ బెంగళూరు కార్పొరే షన్ కు ఇంచార్జీగా సీనియర్ నాయకుడు రాం మాధవ్, కోఇంచార్జీలుగా రాజస్థాన్ మాజీ అధ్య క్షుడు సతీష్ పూనియా, మహారాష్ట్ర ఎమ్మెల్యే సం జయ్ ఉపాధ్యాయను నియమించారు. ఈ మేర కు జనవరి 20న బిజెపి జాతీయ ప్రధాన కార్య దర్శి అరుణ్‌సింగ్ ప్రకటన విడుదల చేశారు.

### ఆంధ్రప్రదేశ్‌లో సంబరాలు

భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ బాధ్యతలు స్వీకరించిన సందర్భం గా విజయవాడలోని రాష్ట్ర కార్యాలయంలోను, రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా వేడుకలు జరిగాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలు టపాసులు పేల్చి, మిఠాయిలు తినిపించుకుంటూ, ఆనందం వ్యక్తం చేశారు. "జై బిజెపి" నినాదాలతో పార్టీ కార్యాలయం హోరెత్తింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పివిఎన్ మాధవ్, పార్టీ నాయకు లు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు.

### ప్రజాస్వామ్యానికి నిదర్శనం - మాధవ్

45 ఏళ్ల వయసులోనే నితిన్ నబీన్ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం భారతీయ జనతా పార్టీలో ఉన్న నిజమైన ప్రజాస్వామ్యానికి నిదర్శ నమని అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పేర్కొన్నారు. దేశంలో గానీ, రాష్ట్రంలో గానీ కాంగ్రెస్, బీఆర్ ఎస్ వంటి కుటుంబ పార్టీల్లో పదవులు వంశపా రంపర్యంగా, సీల్డ్ కవర్‌లో నిర్ణయిస్తారని అన్నా రు. భాజపా మాత్రమే ఒక సామాన్య కార్యకర్త కేంద్రమంత్రిగా, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా, జాతీ య అధ్యక్షుడిగా ఎదిగే అవకాశం ఉందన్నారు. భాజపా యువతకు, సామాన్య కార్యకర్తలకు అవకాశాలు ఇస్తుందని నితిన్ నబీన్ ఎన్నిక స్పష్టం చేస్తోందన్నారు. నితిన్ నబీన్ నాయక త్వంలో, మోదీ ప్రధానిగా రాష్ట్రంలో బిజెపిని బలోపేతం లక్ష్యంగా పని చేస్తామన్నారు.



# నేను కార్యకర్తను, నా బాస్ నితిన్ నబీన్! : మోదీ



మూడుసార్లు దేశ ప్రధాని కావడం కన్నా, 50 ఏళ్ల వయస్సులోనే ముఖ్యమంత్రి అవడం కన్నా, 25 సంవత్సరాలు ప్రభుత్వాధినేతగా ఉండడం కన్నా కూడా బిజెపి కార్యకర్త కావడమే నాకు అన్నింటికన్నా గర్వకారణమని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. పార్టీలో తాను ఒక కార్యకర్త అని, నితిన్ నబీన్ తన బాస్ అని స్పష్టం చేశారు. బిజెపి జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన నితిన్ నబీన్ గౌరవార్థం జనవరి 20న పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొని, ప్రసంగించారు. నితిన్ నబీన్‌కు పూలమాలలు వేసి మోదీ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మోదీ ప్రసంగిస్తూ.. "ప్రపంచంలో అతి పెద్ద రాజకీయ పార్టీ అధ్యక్షునిగా ఎన్నికైన నితిన్ నబీన్‌కు అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుతున్నాను. బిజెపి రాజ్యాంగం స్ఫూర్తిని, అందులో పేర్కొన్న అంశాలను దృష్టిలో ఉంచుకుని, పార్టీలోని ఒక చిన్న యూనిట్ నుండి జాతీయ అధ్యక్షుడి ఎన్నిక వరకు వంద శాతం ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగింది. ఈ ఎన్నిక బిజెపిలోని ప్రజాస్వామ్య విశ్వాసాలకు, సంస్థాగత క్రమశిక్షణ, కార్యకర్త కేంద్రీకృత ఆలోచనకు నిదర్శనం. ఈ ప్రక్రియను విజయవంతం చేసిన దేశవ్యాప్తంగా ఉన్న కార్యకర్తలను అభినందిస్తున్నాను.

గత ఒకటిన్నర సంవత్సరాలుగా శ్యామా ప్రసాద్ ముఖర్జీ, అటల్ జీ శత జయంతిని, సంఘ్ 100 వ స్థాపన దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఇవి దేశం కోసం జీవించాలనే సంకల్పాన్ని బలోపేతం చేసే ప్రేరణలు. మన నాయకత్వం సంప్రదాయంపై నడుస్తుంది, అనుభవంతో సుసంపన్నమైంది, దేశానికి సేవచేసే స్ఫూర్తితో పార్టీని ముందుకు తీసుకెళ్తుంది. నరేంద్ర మోదీ దేశ ప్రధాని అని, మూడోసారి ప్రధాని అయ్యారని, 50 ఏళ్ల వయసులోనే ముఖ్యమంత్రి అయ్యారని, ఆయన 25 సంవత్సరాలు ప్రభుత్వాధినేతగా ఉన్నారని, ప్రజలు అనుకుంటారు. కానీ నా జీవితంలో అతిపెద్ద విషయం నేను బిజెపి కార్యకర్త కావడం. ఇది నాకు అన్నింటి కన్నా గర్వకారణం. పార్టీ విషయానికి వస్తే, నేను ఒక కార్యకర్త, నితిన్ నబీన్ నా బాస్!

బిజెపి ఒక సంస్కృతి, ఒక కుటుంబం. మనకు అధ్యక్షులు మారతారు, కానీ ఆదర్శాలు మారవు. నాయకత్వం మారుతుంది, కానీ దిశ మారదు. మనకు – మన కంటే పార్టీనే ప్రాధాన్యం, పార్టీ కంటే దేశమే ప్రాధాన్యం. ఇది ప్రతి బిజెపి కార్యకర్త సంస్కృతి, జీవిత మంత్రం. ఈ స్ఫూర్తితో మనం గత 11 సంవత్సరాలలో అనేక సవాళ్లను అధిగమించాం. జమ్ము, కశ్మీర్ లో ఆర్టికల్ 370 గోడను కూల్చివేయాలన్నా, ట్రిపుల్ తలాక్‌కు వ్యతిరేకంగా చట్టాన్ని రూపొందించాలన్నా.. ఒకప్పుడు అసాధ్యంగా భావించే వారు, నేడు అవి వాస్తవం అయ్యాయి.

నితిన్ నబీన్ మన అధ్యక్షుడు, బిజెపిని నడిపించడమే కాదు, ఎన్డీయేతో సమన్వయం చేసుకునే బాధ్యత కూడా చూసుకోవాలి. బిజెపి యువ మోర్చా బాధ్యత అయినా, రాష్ట్ర ఇంచార్జి అయినా, నితిన్ తాను చేపట్టిన బాధ్యతను నెరవేర్చారు. ఇది 21వ శతాబ్దం, మొదటి 25 సంవత్సరాలు వేగంగా పూర్తయ్యాయి, రాబోయే 25



సంవత్సరాలు చాలా ముఖ్యమైనవి. అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించాల్సిన కాలం ఇది. ఈ కాలం ప్రారంభంలో బిజెపి వారసత్వాన్ని నితిన్ ముందుకు తీసుకెళ్తారు. నేటి యువత భాషలో నితిన్ మిలీనియల్. అతను చిన్నతనం లో రేడియో నుండి సమాచారం పొందిన తరానికి చెందినవాడు, ఈ రోజు అతను ఏఐతో కూడా పని చేస్తున్నాడు. ఇది మన పార్టీలోని ప్రతి కార్యకర్తకు చాలా ఉపయోగకరంగా ఉ ంటుంది.

జనసంఘ్ ఏర్పడి ఈ సంవత్సరం 75 సంవత్స రాలు పూర్తయింది. భారతదేశం తన నరనరాల్లో ప్రజాస్వామ్యాన్ని కలిగి ఉన్న దేశం అని ప్రపం చానికి చెప్పాలి. ఇక్కడ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ ఉంది. బిజెపికి జాతీయ స్వభా వం, జాతీయ స్ఫూర్తి ఉంది. మన మూలాలు లోతుగా ఉన్నాయి. 1984లో కాంగ్రెస్‌కు 400కు పైగా సీట్లు వచ్చాయి, కానీ నేడు 100 సీట్ల కోసం తహతహలాడుతోంది. కాంగ్రెస్ తన పతనాన్ని ఎప్పుడూ సమీక్షించదు, పతనానికి గల కారణాలను విశ్లేషిస్తే కాంగ్రెస్‌ను ఆక్రమించిన ఆ కుటుంబంపై ప్రశ్నలు వస్తాయి. పతనానికి అసలైన కారణం కనుగొనే ధైర్యం కూడా వారు చేయలేరు.

గత ఒకటిన్నర, రెండేళ్లలో బిజెపిపై ప్రజల్లో నమ్మకం మరింత బలపడింది. అసెంబ్లీ అయి నా, స్థానిక సంస్థ అయినా, బిజెపి స్ట్రైక్ రేట్



అపూర్వం. ఈ సమయంలో దేశంలోని 6 రాష్ట్రా ల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. వాటిలో 4 ఎన్నికల్లో బిజెపి-ఎన్డీయే విజయం సాధించాయి. పార్లమెంట్, శాసనసభల్లోనే కాకుండా మున్సిపా లిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో కూడా బిజెపి ప్రజలకు మొదటి ఎంపికగా ఉంది. మహారాష్ట్ర స్థానిక సంస్థల్లో బిజెపి నంబర్ వన్ పార్టీగా అవతరించింది. మొత్తం 29 నగరాల్లో 25 పెద్ద నగరాల ప్రజలు బిజెపి-ఎన్డీయేను ఎన్నుకున్నా రు. గెలిచిన మొత్తం కౌన్సిలర్లలో 50 శాతం మంది బిజెపి వాళ్లే. కేరళలో బిజెపికి 100 మం ది కౌన్సిలర్లు ఉన్నారు. తిరువనంతపురం ప్రజ లు 45 ఏళ్ల తర్వాత మేయర్ ఎన్నికల్లో వామప క్షాల నుంచి అధికారాన్ని బిజెపికి అప్పగించారు. ప్రస్తుతం దేశం ముందున్న అతి పెద్ద సవాలు చొరబాటుదారులే. ప్రపంచంలోని దేశాలు తమ దేశంలో చొరబాటుదారులపై దర్యాప్తు చేసి వారి ని పట్టుకుని బహిష్కరిస్తున్నాయి. భారతదేశం కూడా చొరబాటుదారులు పేదలు, యువత హక్కులను దోచుకోవడానికి అనుమతించదు. చొరబాటుదారులు దేశ భద్రతకు పెద్ద ముప్పు, వారిని గుర్తించి వారి దేశానికి తిరిగి పంపడం చాలా ముఖ్యం. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం చొరబాటుదారులను కాపాడుతున్న రాజకీయ పార్టీలను ప్రజల ముందు బహిర్గతం చేయాలి. మరో ప్రధాన సవాలు అర్బన్ నక్సల్స్. అర్బన్ నక్సల్స్ పరిధి అంతర్జాతీయంగా మారు తోంది. వాటిని కూడా తొలగించాలి.

బంధుప్రీతి దేశానికి పెద్ద శాపం. కాంగ్రెస్‌లో ఒకరి తర్వాత మరొకరు వారి కుటుంబ సభ్యులు మాత్రమే అధ్యక్షులు అవుతారు. వారికి పార్టీ కార్యకర్తలతో సంబంధం లేదు. ఇది ప్రజాస్వా మ్యానికి ప్రమాదకరం. బంధుప్రీతి రాజకీయాలు దేశ యువత రాజకీయాల్లోకి రావడానికి దారు లు మూస్తాయి. అందుకే లక్ష మంది యువత రాజకీయాల్లోకి రావాలని కోరుకుంటున్నాను. ఈ రోజు మనందరికీ చాలా ప్రత్యేకమైన క్షణం. మన జాతీయ అధ్యక్షుడు మనందరికీ మార్గనిర్దేశం చేయబోతున్నారు, ఆయన ప్రతి మాట మనకు ముందుకు వెళ్లే మార్గం. వారి మార్గ దర్శకత్వం మన మూలధనం." అని అన్నారు.



# వికసిత భారత్ నిర్మాణమే మా అంతిమ లక్ష్యం- నితిన్ నబీన్



సుసంపన్నమైన, స్వయం సమృద్ధ భారతాన్ని నిర్మించడమే తమ లక్ష్యమని బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడు శ్రీనితిన్ నబీన్ స్పష్టం చేశారు. జనవరి 20న ఢిల్లీలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జరిగిన అభినందన సభలో ఆయన ప్రసంగించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆశయాలకు అనుగుణంగా 2047 నాటికి దేశాన్ని 'వికసిత భారత్'గా తీర్చిదిద్దడమే బీజేపీ ప్రధాన ధ్యేయమని ఆయన ఉద్ఘాటించారు. అభివృద్ధి, వారసత్వం రెండూ కలగలిసిన ప్రగతి అవసరమని, ప్రధాని మోదీ సుపరిపాలన నమూనాను అన్ని రాష్ట్రాలు అనుసరిస్తేనే అభివృద్ధి ఫలాలు అట్టడుగు వర్గాలకు అందుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. సభలో తనకు లభించిన ఆత్మీయ స్వాగతం పట్ల నబీన్ భావోద్వేగానికి లోనయ్యారు. ముఖ్యంగా ప్రధాని మోదీ స్వయంగా తనకు పూలమాల వేసి స్వాగతించడం తన జీవితంలో మర్చిపోలేని మధుర జ్ఞాపకమని, ఆ క్షణం తనకు ఎంతో బలాన్ని, స్ఫూర్తిని ఇచ్చిందని తెలిపారు. వేదికపై జేపీ నడ్డా, రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, నితిన్ గడ్కరీ వంటి దిగ్గజ నేతలు ఉండటం తనకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు. పార్టీకి మూలస్తంభాలైన ఈ నాయకులు అందించిన ఘనమైన వారసత్వాన్ని మరింత ముందుకు తీసుకెళ్లి, దేశానికి ఉజ్వల భవిష్యత్తును అందించడమే తన బాధ్యత అని స్పష్టం చేశారు. వికసిత భారత్ సాధనలో కార్యకర్తలంతా అంకితభావంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

**గుజరాత్ పాఠం**

ప్రజా జీవితంలో నా ప్రయాణం ఈ పార్టీ నేర్పిన విలువల ఆధారంగానే రూపుదిద్దుకుంది. నేను బీజేవైఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్నప్పుడు, గుజరాత్‌లో 'సద్భావనా మిషన్' సమయంలో మోదీతో కలిసి సన్నిహితంగా పనిచేసిన రోజులు నాకు స్పష్టంగా గుర్తున్నాయి. అక్కడ ఆయన ప్రతి ఒక్కరి మాటను ఎంత ఏకాగ్రతతో వింటారో నేను గమనించాను. అనంతరం గ్రీన్ రూమ్‌లో ఆయన నాతో ఒక లోతైన నిజాన్ని పంచుకున్నారు: ప్రజలు తనతో వ్యక్తిగతంగా అనుసంధానం కావట్లేదని, వారు 'గుజరాత్ భావోద్వేగం', అభివృద్ధిపై ఉన్న ఆశతో మమేకమవుతున్నారని ఆయన చెప్పారు. ఒక నాయకుడు తన వ్యక్తిత్వాన్ని ప్రజల భావోద్వేగాలతో విలీనం చేసినప్పుడే గొప్ప నాయకుడిగా ఎదుగుతారని ఆ రోజు నాకు అర్థమైంది.

2006లో నేను మొదటిసారి ఎమ్మెల్యే అయినప్పటి నుంచి నాకు ముందు అధ్యక్ష బాధ్యతలు నిర్వహించిన నాయకుల నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నాను:

రాజ్‌నాథ్ సింగ్ పార్టీ పనిని ప్రతి ఒక్క కార్యకర్తకు ఎలాచేరువ చేయాలో నేర్పించారు.

నితిన్ గడ్కరీ సంస్థలోని ప్రతి విభాగం, మోర్చాను ఎలా బలోపేతం చేయాలో చూపించారు.

అమిత్ షా బూత్ స్థాయి కార్యకర్తపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, మన కార్యాలయాలను శక్తినిచ్చే 'పుణ్యక్షేత్రాలు'గా మార్చి సంస్థాగత బలానికి



కొత్త నిర్వచనం ఇచ్చారు.

జె.పి. నడ్డా కోవిడ్–19 వంటి అసాధారణ సవాళ్ల సమయంలో మమ్మల్ని నడిపించారు. ప్రతిపక్షాలు కనుమరుగైన వేళ, బిజెపి కార్యకర్తకు 'సేవే పరమావధి' (సేవా హీ సంఘటన్ ) అని నిరూపించారు.

నేను పాటలీపుత్ర పుత్రుడిగా ఇక్కడ నిలబడ్డాను. గౌతమ బుద్ధుడు, గురు గోవింద్ సింగ్, జననాయక్ కర్పూరీ ఠాకూర్ ఆశీస్సులు ఉన్న నేల అది. ఈ రోజు నేను ఈ స్థాయిలో ఉన్నానంటే దానికి కారణం నా తల్లిదండ్రులు నేర్పిన విలువలు, ఈ గొప్ప సిద్ధాంతం అందించిన మార్గదర్శకత్వమే. నన్ను ప్రజాప్రతినిధిగా ఎన్నుకున్న నా నియోజకవర్గ ప్రజలకు చెబుతున్నాను: మీ దీవెనలు, పార్టీ అందించిన శిక్షణే నన్ను ఈ మహత్తర బాధ్యత వరకు తీసుకువచ్చాయి.

నా దృష్టిలో ఇది అధికార పీఠం కాదు; ఇది ఒక జాతీయవాద ఉద్యమం నాకు అప్పగించిన 'బాధ్యత'. శ్యామా ప్రసాద్ ముఖర్జీ అచంచల జాతీయవాదం, పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ అంత్యోదయ, అటల్జీ సుపరిపాలన (సుశాసన్) మనకు దిక్సూచి. నరేంద్రమోదీ నాయకత్వంలో ఇవి కేవలం నినాదాలు మాత్రమే కాదు. 11 కోట్ల మరుగుదొడ్లు, 42 కోట్ల ఆయుష్మాన్ కార్డులు, 56 కోట్ల జన్‌ధన్ ఖాతాల రూపంలో



సాకారమైన వాస్తవాలు.

## లక్ష్యం కోసం పనిచేద్దాం

తరతరాల కార్యకర్తలు దేనికోసం ప్రాణత్యాగం చేశారో, ఆ వాగ్దానాలను మనం నెరవేర్చాం. 'మందిరం అక్కడే నిర్మిస్తాం' (మందిర్ వహీం బనాయేంగే) అని చెప్పాం, చేసి చూపించాం. 'ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు ఉండవు' అని చాటిచెప్పాం, అధికరణం 370 రద్దు తర్వాత లాల్‌చౌక్ వద్ద త్రివర్ణ పతాకం సగర్వంగా ఎగరడం చూశాం. అయితే, మన పని ఇంకా పూర్తి కాలేదు. వందేమాతరం 150వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్న తరుణంలో ఆ శక్తిని భారతదేశంలోని ప్రతి యువతికి, యువకుడికి, ప్రతి మహిళకు అందించాలి. రాజకీయం అనేది 100 మీటర్ల పరుగు పందెంకాదు; అది ఓర్పు, సేవతో కూడిన 'మారథాన్'. యువతకు నేను పిలుపునిస్తున్నాను: క్రియాశీల భాగస్వామ్యమే ఏ సమస్యకైనా పరిష్కారం.



తమిళనాడు, అస్సాం, బెంగాల్, కేరళ, పుదుచ్చేరిలలో మనకు సవాళ్లు ఎదురవుతున్నాయి. కార్తీక దీపం వంటి మన పవిత్ర సంప్రదాయాలను లేదా మన న్యాయవ్యవస్థ గౌరవాన్ని నీరుగార్చేందుకు ప్రతిపక్ష శక్తులు ప్రయత్నిస్తున్నాయి. ఈ శక్తులను మనం ఓడించాలి. మన సామాజిక నిర్మాణాన్ని సవాలు చేసే జనాభా మార్పుల పట్ల కూడా మనం అప్రమత్తంగా ఉండాలి. మన మంత్రం ఎప్పటికీ ఒకటే. దేశమే సర్వోన్నతం, ఆ తరువాత పార్టీ, చివరిది స్వప్రయోజనం. ఎటువంటి ప్రచారం ఆశించకుండా 'తేరా వైభవ్ అమర్ రహే మా' అని పాడుతూ శ్రమించే కార్యకర్తల వల్లే మనం ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా ఉన్నాం. ప్రధాని మోది నాయకత్వంలో త్యాగం, నిష్ఠతో మన విధులను నిర్వర్తిద్దాం. 2047 నాటికి సుసంపన్నమైన, శక్తిమంతమైన, ఆత్మనిర్భర 'వికసిత భారత్'ను సాధిద్దాం." అని అన్నారు.



## బిజెపి విజయ ప్రయాణం తదుపరి దశకు నాంది : నడ్డా

నితిన్ నబీన్ బిజెపి జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన క్షణం సంస్థాగత మార్పు మాత్రమే కాదని, బిజెపి సైద్ధాంతిక వారసత్వం, నిరంతర విజయ ప్రయాణం తదుపరి దశకు నాంది అని కేంద్రమంత్రి శ్రీజగత్ ప్రకాష్ నడ్డా అభివర్ణించారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో, నితిన్ నబీన్ అధ్యక్షతన బిజెపి అభివృద్ధి, సుపరిపాలన, దేశ నిర్మాణ ప్రయాణం మరింత ఊపందుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు.
"ప్రపంచంలో అతిపెద్ద పార్టీ అయిన బిజెపి జాతీయ అధ్యక్షుడిగా యువ, శక్తివంతమైన, ప్రతిభావంతుడైన నితిన్ నబీన్ బాధ్యతలు స్వీకరించిన ఈ రోజు చారిత్రాత్మకం. నితిన్ నబీన్ అట్టడుగు స్థాయి కార్యకర్త. సైద్ధాంతిక పునాదిపై పరిణతి చెందిన వ్యక్తి, చాలా చిన్న వయస్సులోనే ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. బీహార్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. యువ మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శిగా దేశవ్యాప్తంగా పర్యటించి, దేశాన్ని లోతుగా అర్థం చేసుకున్నారు. సిక్కిం, ఛత్తీస్‌గఢ్ ఇంచార్జ్‌గా అక్కడ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో కీలక సహకారం అందించారు.
2014 నుండి నరేంద్ర మోదీ నాయకత్వంలో, బిజెపి విజయ రథం ఆగకుండా ముందుకు సాగుతోంది. దీనికి ప్రధాన కారణం నరేంద్ర మోదీ నాయకత్వంలో మాత్రమే దేశం పురోగమిస్తుందని దేశ ఓటర్లు, గ్రామీణులు, పేదలు, అణగారిన వర్గాలు, బాధితులు, దళితులు అర్థం చేసుకోవడం. 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాలు ప్రజల మనోభావాలకు అద్దం పట్టాయి. రాబోయే ప్రతి ఎన్నికల్లో నరేంద్ర మోదీకి తమ పూర్తి ఆశీస్సులు ఇవ్వాలని, దేశవ్యాప్తంగా పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేయాలని దేశ ప్రజలు తీర్మానించారని స్పష్టమైంది. 2024 లోక్‌సభ ఎన్నికల తరువాత, హరియాణా ఎన్నికల సమయంలో ప్రతిపక్షాల అతివిశ్వాసం ప్రదర్శించారు, ఫలితాలకు ముందే కాంగ్రెస్ స్వీట్లు పంపిణీ చేయడానికి సన్నాహాలు ప్రారంభించింది. దేశ ఓటర్లు, ముఖ్యంగా హరియాణా ఓటర్లు అతివిశ్వాసం వల్ల కలిగే అనర్థాలను వడ్డీతో సహా తిరిగి చెల్లించాలని నిర్ణయించుకున్నారు. దీనిని నిర్ణయాత్మకంగా ప్రదర్శించారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో మహారాష్ట్రలో రికార్డు విజయం సాధించి దేశవ్యాప్తంగా విజయోత్సవాలు జరిగాయి. 27 సంవత్సరాల తర్వాత ఢిల్లీలో బిజెపి ప్రభుత్వం ఏర్పడింది. బీహార్ లో అత్యధిక స్ట్రైక్ రేటుతో విజయం సాధించింది. ఇటీవల, మహారాష్ట్ర మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి–ఎన్డీఏ 29 స్థానాల్లో 25 గెలుచుకున్నాయి. బీఎంసీ ఎన్నికల్లో బిజెపి అతిపెద్ద పార్టీగా అవతరించింది. గోవా పంచాయతీ ఎన్నికల్లో కూడా బిజెపి విజయం సాధించింది. కేరళ తిరువనంతపురంలో స్వాతంత్ర్యం తర్వాత తొలిసారి లోక్‌సభ స్థానంలో బిజెపి విజయం సాధించింది.
నరేంద్ర మోదీ నాయకత్వంలో 2014 తర్వాత ప్రారంభమైన విజయ యాత్ర దేశ ఓటర్ల ఆశీస్సులతో ముందుకు సాగుతోంది. ఇప్పుడు నితిన్ నబీన్ నాయకత్వంలో మరింత పురోగమిస్తుంది. 20 రాష్ట్రాల్లో ఎన్డీయే ప్రభుత్వాలు ఉన్నాయి. బిజెపికి 13 రాష్ట్రాల్లో సొంత ప్రభుత్వాలు ఉ







న్నాయి. గుజరాత్ లో బిజెపి వరుసగా ఆరుసార్లు అధికారంలో ఉంది. హరియాణా, గోవాలో పార్టీ వరుసగా రెండో, మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. బీహార్, ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర, త్రిపుర, ఉత్తరాఖండ్, మణిపూర్, అసోం రాష్ట్రాల్లో బిజెపి రెండోసారి అధికారంలోకి వచ్చింది. నరేంద్ర మోదీ నాయకత్వంలో, నితిన్ నబీన్ అధ్యక్షతన పశ్చిమ బెంగాల్‌లో కూడా బిజెపి విజయం సాధిస్తుంది. పుదుచ్చేరి, తమిళనాడులో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. అసోంలో మరోసారి అధికారంలోకి వస్తుంది, కేరళలో మెరుగైన ఫలితాలను సాధిస్తుంది. ఈ నమ్మకం, విశ్వాసంతో పార్టీ ముందుకు సాగుతూనే ఉంటుంది.

నా పదవీ కాలంలో సహకరించిన ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి, పార్లమెంటరీబోర్డు సభ్యులందరికీ, కోట్లాది కార్యకర్తలకు, రాష్ట్ర అధ్యక్షులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. దేశ ప్రధాన సేవకుడిగా బిజీగా ఉన్నప్పటికీ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పార్టీకి సంబంధించిన చిన్న చిన్న విషయాలపై దృష్టిసారించి, పార్టీని ముందుకు తీసుకెళ్లడానికి పూర్తి సహకారం అందించారు. గత కొన్నేళ్లుగా పార్టీ అప్పగించిన బాధ్యతలను అందరి మద్దతు, సహకారంతో సామర్థ్యం మేరకు నిర్వర్తించేందుకు అన్ని ప్రయత్నాలు చేశా. ఈ సమయంలో ఏవైనా మాటలు ఎవరికైనా బాధ కలిగిస్తే, వారికి హృదయపూర్వక క్షమాపణలు చెప్తున్నాను. పార్టీ కోసం రాత్రింబవళ్లు అవిశ్రాంతంగా కృషిచేసిన కోట్లాది కార్యకర్తలకు కృతజ్ఞతలు. వారి సమిష్టి కృషి వల్లనే పార్టీ విజయవంతంగా ముందుకు సాగింది. ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీని ముందుకు తీసుకెళ్లడంలో నితిన్ నబీన్ ఏ అవకాశాన్ని వదిలిపెట్టరు. కార్యకర్తలందరూ నబీన్‌కు మద్దతుగా ఉంటే బిజెపిని కొత్త శిఖరాలకు తీసుకెళ్తారు, ఇప్పటి వరకు గెలవని రాష్ట్రాల్లో కూడా బిజెపి గెలుస్తుంది."



# ఏకాత్మ మానవతా దర్శనంతోనే సమస్యల పరిష్కారం

## ప్రారంభ సమావేశంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి



ఈ రోజు మనం సమావేశమైన ఈ వేదిక, ఈ సమయం, ఈ సందర్భం... ఇవన్నీ ఒక అద్భుతమైన చారిత్రక త్రివేణి సంగమాన్ని తలపిస్తున్నాయి. 1965లో ఇదే పవిత్రమైన నేలమీద భారతీయ జనసంఘ్ సమావేశం జరిగింది. ఆనాడు పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గారు జాతికి దిశానిర్దేశం చేసిన ఈ ప్రాంతం మనందరికీ ఒక పుణ్యక్షేత్రంతో సమాన మని కేంద్ర మంత్రి శ్రీ కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఏకాత్మ మానవతా దర్శన 60 ఏళ్ల ప్రస్థాన స్మరణోత్సవ కార్యక్రమంలో కిషన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన ఇలా మాట్లాడారు. 60 ఏళ్ల క్రితం ఏకాత్మతా మానవతావాద సిద్ధాంతం ఆవిష్కృతమైన ఇదే స్థలంలో మనమందరం కలుసుకోవడం మన పూర్వజన్మ సుకృతంగా నేను భావిస్తున్నాను.

ఈ రోజు మరొక విశిష్టత ఏమిటంటే, ఇది భారతమాత ముద్దుబిడ్డ, ఆజాద్ హింద్ ఫౌజ్ అధినేత, మనందరి స్ఫూర్తి ప్రదాత నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారి జయంతి. దేశం కోసం సర్వస్వం త్యాగంచేసిన ఆ మహనీయుని జయం




తిని భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం "పరాక్రమ్ దివస్" (దేశభక్తుల దినోత్సవం)గా ప్రకటించింది. భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ఆయన చూపిన తెగువ, పోరాట పటిమ నేటి యువతకు ఆదర్శం. ఆయన కలలు కన్న బలమైన భారతదేశాన్ని నిర్మించే దిశగా మనం అడుగులు వేస్తున్నాం.

**భారతీయ చింతన ఆవశ్యకత:**

స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో మన దేశ పాలకులు పాశ్చాత్య సిద్ధాంతాల మోజులో పడ్డారు. గాంధీజీ, లాలా లజపతిరాయ్, అరవిందో, బాలగంగాధర్ తిలక్ వంటి గొప్ప మేధావులు, దేశభక్తులు అందించిన భారతీయ ఆలోచనా విధానాన్ని పక్కనపెట్టారు. మన మట్టి వాసన తెలియని, మన సంస్కృతికి ఏమాత్రం సంబంధం లేని సోషలిజం, కమ్యూనిజం, వ్యక్తివాదం వంటి విదేశీ సిద్ధాంతాలను మనపై బలవంతంగా రుద్దే ప్రయత్నం చేశారు.

ప్రపంచ చరిత్రను గమనిస్తే, ఒకవైపు పెట్టుబడిదారీ విధానం, మరొకవైపు కమ్యూనిజం తమ ఆధిపత్యం కోసం పోటీ పడ్డాయి.

**క్యాపిటలిజం :** ఇందులో వ్యక్తి స్వేచ్ఛ అపరిమితంగా ఉంటుంది, కానీ సామాజిక బాధ్యత లోపిస్తుంది. ఇది ధనవంతుడిని మరింత ధనవంతుడిని చేస్తూ, పేదవాడిని విస్మరిస్తుంది.

**కమ్యూనిజం:** ఇందులో వ్యక్తి స్వేచ్ఛకు తావులే



దు. చైనా వంటి దేశాల్లో మనం చూస్తున్నట్లుగా, మనిషి కేవలం ఒక యంత్రంలా బతకాల్సిందే తప్ప, అతనికి ఆత్మగౌరవం, హక్కులు ఉండవు. ఈ రెండు సిద్ధాంతాలూ మనిషిని సమగ్రంగా చూడలేకపోయాయి. కేవలం ఆర్థిక కోణంలోనే మనిషిని కొలవలేమని, మనిషికి మనస్సు, బుద్ధి, చిత్తం, ఆత్మ ఉంటాయని పాశ్చాత్య వాదాలు గుర్తించలేదు. నేడు ప్రపంచంలో క్యాపిటలిజం అనుసరిస్తున్న దేశాలు ఆర్థిక మాంద్యంతో కొట్టుమిట్టాడుతున్నాయి. కమ్యూనిజం పుట్టిన దేశాల్లోనే ఆ సిద్ధాంతం కనుమరుగైపోతోంది. ఈ సంక్షోభ సమయంలో ప్రపంచానికి కావాల్సిన ఏకైక పరిష్కారం – 'ఏకాత్మతా మానవతావాదం'.

### ఏకాత్మతా - సమగ్ర పరిష్కారం

1965లో విజయవాడలో జరిగిన జనసంఘ్ జాతీయ మహాసభల్లో పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఈ అద్భుతమైన సిద్ధాంతాన్ని ప్రపంచానికి అందించారు. ఇది కేవలం రాజకీయ నినాదం కాదు; ఇది భారతీయ సంస్కృతి, సంప్రదాయాల సారాంశం.

మనిషిని కేంద్రంగా చేసుకుని, సమాజం, ప్రకృతి, పరమాత్మతో అనుసంధానించే సిద్ధాంతం ఇది.

దీనిలో 'ధర్మరాజ్యం' అంటే చట్టబద్ధమైన పాలన. వ్యక్తి స్వేచ్ఛ ఉండాలి, కానీ అది సమాజ హితానికి లోబడి ఉండాలి. ఆర్థికాభివృద్ధి ఉండాలి, కానీ అది వికేంద్రీకరణ ద్వారా అందరికీ అందాలి. దోపిడీ రహిత సమాజం, మానవీయ విలువలే



దీని పునాది. ఈ సిద్ధాంతం ఆవిర్భవించి 60 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, దీనిని ఆచరణలో పెడుతున్న తీరును మనం సమీక్షించుకోవాలి.

### అంత్యోదయ - నినాదం కాదు, ఆచరణ:

గత 12 ఏళ్లుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి పాలనలో దీన్‌దయాళ్ గారి సిద్ధాంతం అక్షరాలా అమలవుతోంది. దీన్‌దయాళ్ చెప్పిన "అంత్యోదయ" (సమాజంలోని చిట్టచివరి వ్యక్తికి కూడా అభివృద్ధి ఫలాలు అందడం) అనే భావనను మోదీ గారు పరిపాలనా విధానంగా మార్చారు. ఇది కేవలం కాగితాలకే పరిమితం కాలేదు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రపంచం మొత్తం తల్లడిల్లుతుంటే, మన దేశంలో ఏ ఒక్క పేదవాడు ఆకలితో అలమటించకూడదని ప్రధాని మోదీ గారు సంకల్పించారు. 'ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన' ద్వారా 81 కోట్ల మందికి ఉచితంగా ఆహార ధాన్యాలు అందిస్తున్నారు. ఇది అంత్యోదయకు నిలువెత్తు నిదర్శనం.

### ఆత్మగౌరవం (స్వచ్ఛ భారత్ ఇళ్లు)

పేదవారికి, ముఖ్యంగా మహిళలకు ఆత్మగౌరవాన్ని ఇవ్వడమే నిజమైన మానవతావాదం. స్వచ్ఛ భారత్ ద్వారా కోట్ల మరుగుదొడ్ల నిర్మాణం, ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా 4 కోట్ల మంది పేదలకు పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వడం వారి జీవితాల్లో వెలుగులు నింపింది.

### ఆర్థిక స్వావలంబన

గతంలో బ్యాంకు గడప తొక్కాలంటే భయపడే పేదవారి కోసం 56 కోట్ల 'జన్ ధన్' ఖాతాలు తెరిపించి, వారిని దేశ ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములను చేశారు. చిన్న వ్యాపారులకు, వీధి వ్యాపారులకు ఎటువంటి పూచీకత్తు లేకుండా 'స్వనిధి' ద్వారా రుణాలు అందించి వారికి అండగా నిలిచారు.

**ఆరోగ్య భద్రత:** డబ్బు లేక వైద్యం చేయించుకోలేని పరిస్థితిని మారుస్తూ, 'ఆయుష్మాన్ భారత్'



# వాజ్‌పేయి స్ఫూర్తితో మోడీ పాలన - మాధవ్



సిద్ధాంతం ఆచరణలో సాధ్యమైనప్పుడే సార్థకత లభిస్తుందని భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పివిఎన్ మాధవ్ పేర్కొన్నారు. ఏకాత్మ మానవతా దర్శన 60 ఏళ్ల ప్రస్థాన స్మరణోత్సవ కార్యక్రమంలో ఆయన ప్రారంభోపన్యాసం చేశారు.

వేదికను అలంకరించిన గౌరవనీయ పెద్దలకు, సిద్ధాంతకర్తలకు, దేశం నలుమూలల నుండి విచ్చేసిన కార్యకర్తలకు నమస్కారాలు తెలియచేస్తూ మాట్లాడారు. ఈరోజు మనం ఒక పవిత్రమైన, చారిత్రక సందర్భంలో ఇక్కడ సమావేశమయ్యాం. ఈసభను ప్రారంభించే ముందు, మన మార్గదర్శకుడు, స్వర్గీయ అటల్ బిహారీ వాజ్‌పేయి రాసిన ఒక కవితలోని సారాంశాన్ని గుర్తు చేసుకోవడం సముచితంగా ఉంటుంది. "కేవలం సిద్ధాంతాలు వల్లించడంద్వారా ఈ భూమి సుందరంగా మారిపోదు, ఆ సిద్ధాంతాలను ఆచరణలో పెట్టినప్పుడే వాటికి నిజమైనఫలితం దక్కుతుంది. సమాజం మారు తుంది" అని వాజ్‌పేయి గారు చెప్పారు. ఈ రోజు మనం ఆవిష్కరించుకున్న ఆయన విగ్రహం కేవలం రాతి నిర్మాణం కాదు, అది మనకు నిరంతరం కర్తవ్య బోధచేసే ఒక స్ఫూర్తి కేంద్రం. ఆ విగ్రహాన్ని చూస్తున్నప్పుడు కలిగే గొప్ప అనుభూతి, ఆత్మీయత మనందరినీ




దేశసేవలో పునరంకితం అయ్యేలా చేస్తోంది.

### ఏకాత్మత ఆవిర్భావ నేపథ్యం

అసలు ఈ 'ఏకాత్మతా మానవతావాదం' అనే సిద్ధాంతం ఎందుకు పుట్టింది? దీని వెనుక ఒక బలమైన చారిత్రక నేపథ్యం ఉంది. 1948లో మహాత్మా గాంధీ హత్యతర్వాత, దురదృష్టవశాత్తు 'రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్'పై అన్యాయంగా నిషేధం విధించారు. ఆ క్లిష్ట సమయంలో నాటి హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు సంఘ్ పెద్దలను ఒక ప్రశ్న అడిగారు. "మీ సిద్ధాంతం ఏమిటి? మీరు దేనిని ప్రాతిపదికగా తీసుకుని పని చేస్తున్నారు?" అని ప్రశ్నించారు. ఆ ప్రశ్నకు ఒక సమగ్రమైన, భారతీయమైన సమాధానమే 'ఏకాత్మతా మానవతా దర్శనం'.

పాశ్చాత్య దేశాల నుండి దిగుమతి చేసుకున్న పెట్టుబడిదారీ విధానం గానీ, కమ్యూనిజం గానీ భారతదేశ ఆత్మకు సరిపోవని పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రహించారు. 1965 నాటికి ఆయన తన ఆలోచనలకు ఒక పూర్తి రూపాన్ని ఇచ్చారు. సరిగ్గా 60 ఏళ్ల క్రితం, ఇదే విజయవాడ వేదికగా, అప్పటి జనసంఘ్ జాతీయ అధ్యక్షులు బచ్‌రాజ్ వ్యాస్ గారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ సిద్ధాంతాన్ని ఒక తీర్మానంగా ప్రవేశపెట్టారు. జనవరి 25, 26 తేదీల్లో కార్యకర్తలతో సుదీర్ఘ చర్చలు జరిగాయి. ఆ తర్వాత ఏప్రిల్ నెలలో నాలుగు రోజుల పాటు దీనిపై మేధోమథనం జరిగింది. చివరగా, డిసెంబరులో జరిగిన అఖిల భారత ప్రతినిధుల సభలో దీనిని భారతీయ జనసంఘ్ అధికారిక సిద్ధాంతంగా ఆమోదించింది.

### దీన్‌దయాళ్ త్యాగం - సిద్ధాంత వ్యాప్తి

1965లో విజయవాడలో ఈ సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన తర్వాత, 1967లో కేరళలోని కాలికట్‌లో జరిగిన సమావేశంలో దీన్‌దయాళ్ ఉపా



ధ్యాయ జనసంఘ్ జాతీయ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించారు. కానీ, విధి వక్రించింది. అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన కేవలం 43 రోజులకే, 1968 ఫిబ్రవరి 11న ఆయన అత్యంత అనుమానాస్పదరీతిలో రైలు ప్రయాణంలో హత్యకు గురయ్యారు. ఆయన మన మధ్య భౌతికంగా ఉన్నది చాలాతక్కువ కాలమే అయినా, ఆ రెండు న్నరేళ్లలో ఆయన అందించిన ఏకాత్మతా మానవతా దర్శనం దేశవ్యాప్తంగానే కాక, ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

ఆయన మరణానంతరం, అనేక జాతీయవాద సంస్థలు ఈసిద్ధాంతాన్ని భుజాన వేసుకున్నాయి. అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వం గానీ, నేటి నరేంద్ర మోదీ ప్రభుత్వం గానీ... ఈ ప్రభుత్వాలు తీసుకుంటున్న ప్రతినిర్ణయం వెనుక దీన్‌దయాళ్ గారి ఆలోచనా విధానం ఉంది. 60 ఏళ్లక్రితం జరిగిన ఆ మహత్తర ఘట్టంలో మనం లేకపోయినా, ఈరోజు ఆ సిద్ధాంతం వటవృక్షమై దేశాన్ని పాలిస్తున్న తరుణంలో మనం ఈ కార్యక్రమంలో పాల్గొనడం మన పూర్వజన్మ సుకృతం.

## విజయవాడ - శ్రీకృష్ణదేవరాయల అనుబంధం

ఈ ప్రాంగణానికి మనం "శ్రీకృష్ణదేవరాయలు నగర్" అని పేరు పెట్టుకోవడం వెనుక ఒక బలమైన చారిత్రక కారణం ఉంది. విజయనగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలకు విజయవాడతో విడదీయరాని అనుబంధం ఉంది. గజపతులను ఓడించి తిరిగి వెళ్తూ, ఆయన విజయవాడలో దాదాపు ఒక సంవత్సరం పాటు విడిది చేశారు. ఇక్కడికి దగ్గరలోని శ్రీకాకుళం (కృష్ణా జిల్లా) లోని ఆంధ్ర మహావిష్ణువు ఆలయాన్ని సందర్శించినప్పుడు, ఆ స్వామి వారి ఆదేశం మేరకే రాయలవారు తన అద్భుత కావ్యమైన "ఆముక్త మాల్యద"ను రచించారు.




మరొక అద్భుతమైన యాదృచ్ఛికం ఏమిటంటే... శ్రీకృష్ణదేవరాయలు విజయనగర సామ్రాజ్య చక్రవర్తిగా పట్టాభిషిక్తుడైంది 1510 సంవత్సరం, జనవరి 23వ తేదీన. నేడు మనం అదే జనవరి 23వ తేదీన ఇక్కడ సమావేశమయ్యాం. అందుకే ఈ వేదికకు ఆ మహానుభావుని పేరు పెట్టడం సముచితంగా భావించాం.

## మహనీయుల స్మరణ - పరాక్రమ్ దివస్

ఈ రోజుకు ఉన్న మరో ప్రత్యేకత ఏమిటంటే... ఇది మన దేశ స్వాతంత్ర్య పోరాట యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి. అందుకే ఈ రోజును 'పరాక్రమ్ దివస్'గా జరుపుకుంటున్నాం. అలాగే, తిథిప్రకారం, జన్మ నక్షత్రం రీత్యా చూస్తే స్వామి వివేకానంద జయంతి కూడా ఈ రోజే కావడం విశేషం. రేపు పంజాబ్ కేసరి లాలా లజపతిరాయ్ గారి జయంతి. ఇంతమంది మహనీయుల జయంతులు ఒకే సమయంలో రావడం, వారి విగ్రహాలను ఇక్కడ ఏర్పాటు చేసి స్మరించుకోవడం మనకు కొత్త శక్తిని ఇస్తోంది.

## అప్పుడు కలలు - ఇప్పుడు నిజాలు

ఈనాడు మనం 1965 నాటి జనసంఘ్ తీర్మానాలను ఒకసారి పరిశీలిస్తే ఆశ్చర్యం కలుగుతుంది. నాడు ఏవైతే అసాధ్యమని అనుకున్నామో, నేడుఅవి మోదీపాలనలో సాధ్యమయ్యాయి.

శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదానం వృథా పోలేదు. నాడు విజయవాడ సమావేశాల్లో కశ్మీర్ భారత్‌లోఅంతర్భాగమని తీర్మానం చేశాం. నేడు ఆర్టికల్ 370ని రద్దు చేసి సంపూర్ణంగా విలీనం చేశాం. ఆనాడు నెహ్రూ ....19లో



# భావదాస్యం వీడితేనే 'వికసిత్ భారత్' సాధ్యం - బిఎల్ సంతోష్



భారతదేశ సమగ్ర స్వరూపానికి, ఏకాత్మ మానవ దర్శనం ఒక మూల సిద్ధాంతంగా భాజపా జాతీయ సంఘటనా ప్రధాన కార్య దర్శి శ్రీ బిఎల్ సంతోష్ పేర్కొన్నారు. ఏకాత్మ మానవతా దర్శన 60 ఏళ్ల ప్రస్థాన స్మరణో త్సవ కార్యక్రమంలో బిఎల్ సంతోష్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.ఆయన ఇలా మాట్లాడారు. ఈ రోజు మనం చర్చించుకుంటున్న అంశం కేవలం ఒకరాజకీయ సిద్ధాంతం కాదు. ఇది యుగయుగాలుగా ప్రవహిస్తున్న భారతీయ జీవన స్రవంతికి పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఇచ్చిన ఒక ఆధునికరూపం. దాన్నే మనం 'ఏకా త్మతా మానవతా దర్శనం' అని పిలుచుకుంటున్నాం. భారతదేశ సమగ్ర స్వరూపానికి, మన ఆత్మకు ఇది ఒక మూల సిద్ధాంతం. మనం "వికసిత్ భారత్" గురించి మాట్లాడుకుం టున్నాం. అయితే, అది కేవలం భవనాలు, రోడ్లతో సాధ్యంకాదు. అది మన ఆలోచన ల్లో రావాలి. ఈ వేదిక సాక్షిగా నేను మీఅం దరికీ ఒక పిలుపునిస్తున్నాను. మనం ముం దుగా 'భావ దాస్యం' నుండి బయటకురావా లి. స్వాతంత్ర్యంవచ్చి ఇన్ని సంవత్సరాలైనా, మనం ఇంకా పాశ్చాత్య భావజాలంవైపు చూడటం విచారకరం. పాశ్చాత్యదేశాలు గొప్పవి, వారి సిద్ధాంతాలే సరైనవి అనేభ్రమ లో బతకడం మానేయాలి. ఏ సిద్ధాంతాన్నై నాగుడ్డిగా అను సరించవద్దు. మన మూలాలు చాలా బలమైనవి.

అనుకరణ మన పురోగతికి అడ్డంకి. ఉదాహరణకు, మన ఆహారపు అల వాట్లు చూడండి. మన వాతావరణానికి, మన ఆరోగ్యానికి సరిపోయే అద్భు తమైన సంప్రదాయ ఆహారాన్ని వదిలేసి, విదేశీ ఆహారపు అలవాట్లను అను సరిస్తున్నాం. ఇది మారాలి. విదేశీ సంస్కృతులు కేవలం భౌతిక సుఖాలను చూపిస్తే, భారతీయత మనకు త్యాగాన్ని, సర్దుకుపోయే తత్వాన్ని నేర్పింది. ఈ సర్దుబాటు తత్వమే మన కుటుంబ వ్యవస్థను, సమాజ వ్యవస్థను బలం గా ఉంచింది.

సమాజాన్ని అంతటినీ ఒక తాటిపై పట్టి ఉంచేది చట్టాలు కాదు, కేవలం 'ధర్మం'. ఇక్కడ ధర్మం అంటే మతం కాదు; అది బాధ్యత, కర్తవ్యం. చరిత్ర ను గమనిస్తే, గొప్ప గొప్ప విదేశీ సామ్రాజ్యాలు, సంస్కృతులు కాలగర్భంలో కలిసిపోయాయి. ఎందుకంటే అవి ధర్మాన్ని విస్మరించాయి. కానీ భారతీయ సంస్కృతి వేల ఏళ్లుగా నిలిచిఉంది, కారణం మన జీవన విధానంలో ధర్మం అంతర్లీనంగా ఉండటమే. ధర్మాన్ని అనుసరించలేని ఏ సంస్కృతికి మనుగడ ఉండదు. ప్రతి ఒక్కరూ వారి వారి స్వధర్మానికి కట్టుబడి పనిచేసినప్పుడే ప్రజాక్షేమం సాధ్యమవుతుంది.

నేటి మన ప్రభుత్వం మహాత్మాగాంధీ కలలు కన్న 'సర్వోదయ', దీన్‌దయా ళ్ ప్రవచించిన 'అంత్యోదయ'.. ఈ రెండింటి సమ్మేళనంతో ముందుకు సాగుతోంది. సమాజంలోని అట్టడుగు వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రధాని మోదీ గారి పాలన సాగుతోంది. భారతీయత అనేది కేవలం ఒక వ్యక్తికి కాదు, సమాజం అంతటికీ మేలు చేస్తుంది.

చివరగా, భారతీయ తత్వంలో వ్యక్తి, సమాజం, ప్రకృతి, పరమాత్మ.. ఈ నాలుగు అంశాలు ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి. ఈ సమగ్రమైన దృష్టికోణమే ప్రపంచానికి శాంతిని ఇస్తుంది. కాబట్టి, పాశ్చాత్య మోజును వీడి, మన భారతీయతను గర్వంగా ఆచరిద్దాం. అప్పుడే మనం కలలు కన్న విశ్వగురువు స్థానాన్ని భారత్ అధిరోహిస్తుంది. ♣♣♣



# సిద్ధాంతమే దేశానికి శ్రీరామరక్ష - రామ్ మాధవ్



"భారతదేశం నేడు ఒక నిర్ణయాత్మక శక్తిగా ఎదిగి, ప్రపంచానికి ఒక నూతన దిశను నిర్దేశించే స్థాయికి చేరుకుంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు యుద్ధాలు, ఆర్థిక అనిశ్చితితో కూడిన తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. ఇటువంటి సమయంలో, సిద్ధాంతం లేకుండా కేవలం అధికారం కోసమే పుట్టుకొచ్చే రాజకీయ పార్టీల వల్ల దేశానికి, ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదం పొంచి ఉంది. మన 'వికసిత భారత్' లక్ష్యం నెరవేరాలంటే, పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గారు అందించిన 'ఏకాత్మతా మానవతావాదం' మనకు మార్గదర్శకం కావాలి. భారత్ ఒక సనాతన, ప్రాచీన దేశం. మన విదేశాంగ విధానం ఎలా ఉండాలనే దానిపై దీన్‌దయాళ్ గారు దశాబ్దాల క్రితమే స్పష్టమైన వైఖరిని తెలియజేశారు. ఇరుగుపొరుగు దేశాలతో మనం ఎప్పుడూ స్నేహపూర్వకంగా, కలిసిమెలిసి ఉండాలని కోరుకుంటాం. అయితే, చైనా విషయంలో మాత్రం మనం అత్యంత అప్రమత్తంగా ఉండాలి. చైనా మనస్తత్వాన్ని దీన్‌దయాళ్ ఆనాడే పసిగట్టారు. చైనాతో స్నేహం చేస్తూనే, రక్షణ రంగంలో మనంవారికి ధీటుగా ఎదిగినప్పుడే నిజమైన శాంతి సాధ్యమవుతుందని ఆయన హెచ్చరించారు. శక్తిహీనుల మాటను ప్రపంచంవినదు. అందుకే, సైనిక పరంగా, వ్యూహాత్మకంగా భారత్ బలంగా ఉండటమే చైనావంటి దేశాలకు సరైన సమాధానం. నేడు మన దేశ విదేశాంగ విధానం ఆ మహనీయుని ముందుచూపు ఆధారంగానే ముందుకుసాగుతోంది."

# ఏకాత్మ దర్శనంతో ఆత్మనిర్భర భారత్ - మురళీధర్ రావు




భారతీయ జనతాపార్టీ సిద్ధాంతపరమైన పునాదులు, దేశాభివృద్ధిలో దాని పాత్రపై బీజేపీ జాతీయ నాయకుడు శ్రీమురళీధర్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. 1965 నుండి జనసంఘ్, బీజేపీ నిరంతరం 'ఏకాత్మ మానవ దర్శనం' అనే సిద్ధాంతంపై ఆధారపడి పనిచేస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు. ఈ సిద్ధాంతం కేవలం రాజకీయ అధికారంకోసం కాకుండా, మానవాళి సమగ్ర వికాసం , సామాజిక సమతుల్యత కోసం ఉద్దేశించబడిందని ఆయన వివరించారు. దేశం స్వయం సమృద్ధి సాధించడమే లక్ష్యంగా సాగాలని, అందుకోసం 'ఆత్మనిర్భరత' అత్యంత కీలకమని మురళీధర్ రావు పేర్కొన్నారు. 1951లో జనసంఘ్ స్థాపన నాటి నుండి నేటి బీజేపీ వరకు, దేశ భద్రత, సమగ్ర అభివృద్ధి కోసం పార్టీ అంకితభావంతో పనిచేస్తోందని గుర్తుచేశారు. ఒకప్పుడు భారతదేశం తన రక్షణ అవసరాల కోసం ఇతర దేశాలపై పూర్తిగా ఆధారపడేదని, అయితే 2014 తర్వాత ప్రధాని మోదీ నాయకత్వంలో రక్షణ రంగంలో స్వదేశీ ఉత్పత్తి గణనీయంగా పెరిగిందని ఆయన కొనియాడారు. గత చరిత్రను గుర్తుచేస్తూ, 1965 యుద్ధ సమయంలో దేశం ఎదుర్కొన్న ఆహార ధాన్యాల కొరతను ఆయన ప్రస్తావించారు. ఆనాడు ఉన్న క్లిష్ట పరిస్థితుల నుండి నేడు భారతదేశం ఆహార ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించి, ఇతర దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి చేరడం ఆత్మనిర్భరతకు నిదర్శనమని చెప్పారు. కేవలం ఆర్థికాభివృద్ధి మాత్రమే కాకుండా, ప్రజలకు అవసరమైన నైపుణ్యాల అభివృది, సామాజిక భద్రత, అధునాతన ఆరోగ్య విధానాలు

అందించడం ద్వారానే దేశం సుస్థిరంగా ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు. చివరగా, భారతదేశంలోని తెలివైన యువత , పెరుగుతున్న నైపుణ్యాల వల్ల, భవిష్యత్తులో ప్రపంచ దేశాల వరుసలో భారతదేశం నెంబర్ వన్ స్థానాన్ని కైవసం చేసుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

♣♣♣


**1965 నాటి ప్రధాన ద్వారం**

**అదే రూపులో తయారుచేసిన 2026 నాటి ద్వారం**















## మాధవ్

మరణించినప్పుడు, సిద్ధాంతపరమైన వైరుధ్యాలు ఉన్నప్పటికీ, జనసంఘ్ సమావేశంలో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఇది భారతీయ రాజకీయ సంస్కారానికి నిదర్శనం. అన్ని భారతీయ భాషలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని నాడు తీర్మానం చేశాం. నేడు నూతన విద్యా విధానంలో మాతృభాషకు పెద్దపీట వేస్తున్నాం. జనసంఘ్ ఏనాడూ ముస్లింలకు వ్యతిరేకం కాదు. కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం చేసే 'సంతుష్టీకరణ' ను మాత్రమే వ్యతిరేకించింది. అందరినీ సమానంగా చూసే 'సర్వస్పర్శి' విధానాన్ని కోరుకుంది. భారత్ రక్షణ రంగంలో స్వయం సమృద్ధి సాధించాలని, అణుశక్తిని కలిగి ఉండాలని నాడు తీర్మానించేస్తే, తదనంతర కాలంలో వాజ్‌పేయి పోఖ్రాన్ అణు పరీక్షల ద్వారా దానిని నిజం చేశారు. ఈ రెండు రోజుల సమావేశాల్లో ఆర్థిక, రాజకీయ, రక్షణ, సనాతన ధర్మం వంటి అంశాలపై లోతైన చర్చలు జరుగుతాయి. నాడు దీన్‌దయాళ్ చెప్పినట్లు, ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక క్లిష్టసమస్యలకు పరిష్కారం కేవలం 'ఏకాత్మతా మానవతావాదం'లోనే ఉంది. ఈ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనలో 1965 నాటి అపురూపమైన ఘట్టాలను, నాటి తీర్మానాల ప్రతులను ఉంచాం. మీరందరూ వాటిని తిలకించి, ఆ స్ఫూర్తిని గుండెల్లో నింపుకుని వెళ్లాలని కోరుకుంటున్నాను. మరొక్కసారి మీ అందరికీ హృదయపూర్వక స్వాగతం పలుకుతూ సెలవు తీసుకుంటున్నాను.

భారత్ మాతా కి జై!

♣♣♣

## ఎమ్మెల్సీ సోమువీర్రాజు ప్రసంగం



ఇది మంచి ఘట్టం. 72 నుంచి రాజకీయాల్లో ఉన్నా. 1980 నుంచి భాజపాలో చేరాను. దీన్ దయాళ్ జీ మానవ దర్శనాన్ని వింటూ విన్నా. 1980 లో సుందర్‌సింగ్ భండారి ఏకాత్మ మానవతా దర్శన్‌పై 45 నిమిషాలు అనర్గళంగా ప్రసంగించినపుడు విన్నా. కాని ఈ రెండురోజుల్లో ఆయన ఆలోచన తీరుగురించి మనకు వివరించారు. భారతీయ సంస్కృతి, ధర్మం ఆధారంగా దీన్ దయాళ్ జీ ఏకత్మతా మానవతా వాదాన్ని రూపొందించారు. భారతీయ జీవన విధానం, ధర్మం, సంస్కృతి, కుటుంబం, సంబంధాలు, గ్రామీణ వికాసం, ఆర్థిక విధానం గురించి భారతీయ జనతా పార్టీ తప్ప మరే పార్టీ ఆలోచించలేదు. దీన్‌దయాళ్ ఆలోచనతోనే భాజపా ఉద్భవించింది. దీన్ దయాళ్ ఆలోచనా విధానాన్ని వాజ్‌పేయి, మోడీ స్వీకరించి ఆచరిస్తున్నారు. ఈ ఆలోచనలు తీసుకుని అభివృద్ధిచేస్తూ అధికారంలోకి వస్తున్నాం. రాబోయే రోజుల్లో పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ, తెలంగాణాల్లో అధికారంలోకి వస్తాం. గ్రామస్థాయి నుంచి అభివృద్ధి కోసం ప్రధాని మోడీ పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నారు.

## కిషన్‌రెడ్డి

పాయం కల్పించారు.

సామాజిక న్యాయం – సమ్మిళిత అభివృద్ధి: ఏకాత్మతా మానవతావాదం అంటే అందరినీ కలుపుకుపోవడం. నేడు కేంద్ర మంత్రివర్గంలో 60 మందికి పైగా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు చెందిన మంత్రులు ఉన్నారు. ఇది సామాజిక న్యాయానికి నిదర్శనం. ఆదివాసీ గూడెంలలో, మారుమూల ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు కల్పించడానికి రూ. 24,000 కోట్లతో పీఎం జన్–మన్ పథకాన్ని అమలుచేస్తున్నాం. మహిళా సాధికారత: స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలను లక్షాధికారులుగా ("లఖ్‌పతి దీదీ") తీర్చిదిద్దే కార్యక్రమం జోరుగా సాగుతోంది. పొదుపు సంఘాల రుణపరిమితిని 20 లక్షలకు పెంచారు. ఆడబిడ్డల విద్య, ఆరోగ్యం కోసం 'భేటీ బచావో – భేటీ పఢావో' వంటి కార్యక్రమాలు చేపట్టారు. దివ్యాంగుల సంక్షేమం: దివ్యాంగులను ఆదుకోవడం మన బాధ్యత. వారి కోసం దేశవ్యాప్తంగా 20 వేల శిబిరాలు నిర్వహించి, 35 లక్షల మందికి సహాయక పరికరాలు అందజేశాం. వెనుకబడిన వర్గాలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పిస్తూ ఓబీసీ కమిషన్‌కు చట్టబద్ధత కల్పించింది మోదీ ప్రభుత్వమే. అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్లు కల్పించడం కూడా అంత్యోదయలో భాగమే. విజయవాడ గడ్డ నాకు వ్యక్తిగతంగా ఎంతో స్ఫూర్తినిచ్చింది. 1980లో భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించిన తర్వాత, ఇదే విజయవాడలో జరిగిన జాతీయ కౌన్సిల్ సమావేశంలో నేను ఒక సామాన్య కార్యకర్తగా పాల్గొన్నాను. మూడు రోజుల పాటు ఇక్కడే ఉండి, పార్టీ జెండాలు మోసి, సేవ చేశాను. ఆనాడు మేము వేసిన పునాదులే నేడు దేశవ్యాప్తంగా వటవృక్షమై విస్తరించాయి. ఆనాడు మేము నమ్మిన సిద్ధాంతమే నేడు దేశాన్ని విశ్వగురువుగా మారుస్తోంది.

దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గారు కోరుకున్న దోపిడీ రహిత, అవినీతి రహిత, సమ సమాజ నిర్మాణం వైపు మనం వడివడిగా అడుగులు వేస్తున్నాం. అభివృద్ధి అనేది కొద్దిమందికి పరిమితం కాకూడదు, అది చిట్టచివరి గ్రామానికి, చిట్టచివరి మనిషికి చేరాలి. అదే నిజమైన భారతీయత. ఈ 60 ఏళ్ల ప్రస్థానంలో ఏకాత్మతా మానవతావాదం గెలిచింది, పాశ్చాత్య వాదాలు ఓడిపోయాయి అని చెప్పడానికి గర్వపడుతున్నాను. దీన్‌దయాళ్‌స్ఫూర్తితో, నేతాజీ పరాక్రమంతో, మోదీ నాయకత్వంలో నవభారత నిర్మాణానికి పునరంకితం అవుదాం. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ, మానవ విలువల ఆధారంగా ప్రపంచానికి మార్గదర్శనం చేద్దాం.

# ఏకాత్మ మానవ దర్శనమే భారతీయ జీవన విధానం

## కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్



భారతీయ సమాజం వేల ఏళ్లుగా అనుసరిస్తున్న జీవన విధానానికి, ఆధునిక కాలానికి అనుగుణంగా పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ అందించిన అద్భుత భాష్యమే 'ఏకాత్మ మానవ దర్శనం'. ఇది కేవలం ఒక పుస్తకమో, రాజకీయ పత్రమో కాదు.. తరాలుగా మన రక్తంలో ప్రవహిస్తున్న సంస్కృతి అని కేంద్ర న్యాయ, సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీఅర్జున్ రామ్ మేఘవాల్ ఉద్ఘాటించారు. విజయవాడ వేదికగా జరిగిన 'ఏకాత్మ మానవ దర్శన' 60 ఏళ్ల ప్రస్థాన స్మరణోత్సవ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, ఈ సిద్ధాంత ప్రాముఖ్యతను, చారిత్రక నేపథ్యాన్ని సవివరంగా వివరించారు.

భారతీయ జనసంఘ్ ప్రస్థానంలో విజయవాడ నగరానికి ఉన్న విశిష్టతను మంత్రి గుర్తుచేస్తూ, చరిత్ర పుటలను తిరగేసారు."1964లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శిక్షా వర్గలో దీనదయాళ్ తొలిసారిగా తనమనసులోని 'ఏకాత్మ మానవ దర్శనం' అనే ఆలోచనను ఒక చర్చనీయాంశంగా ప్రతిపాదించారు. ఆతర్వాత 1965లో ముంబైలోని రుయా కాలేజీలో నాలుగు రోజుల పాటు దీనిపై మేధోమథనం జరిగింది. అయితే, ఒక రాజకీయ పార్టీగా భారతీయ జనసంఘ్ దీనిని తన మౌలిక సిద్ధాంతంగా స్వీకరించింది మాత్రం విజయవాడలోనే," అని ఆయన స్పష్టం చేశారు. 1966 జనవరి 23, 24, 25 తేదీల్లో విజయవాడలోని మున్సిపల్ గ్రౌండ్‌లో జరిగిన భారతీయ జనసంఘ్ 12వ జాతీయ మహాసభల్లో, నాటి అధ్యక్షుడు బచ్‌రాజ్ వ్యాస్ అధ్యక్షతన ఈ సిద్ధాంతానికి అధికారిక ముద్ర పడిందని మంత్రి గుర్తుచేశారు. అంతటితో ఆగకుండా, జనవరి 25, 26 తేదీల్లో దీనదయాళ్ గారు స్వయంగా 350 మంది ఎంపిక చేసిన ప్రతినిధులకు ఇదే గడ్డపై ప్రత్యేక తరగతులు నిర్వహించారని, ఆ చారిత్రక ఘట్టానికి విజయవాడ సాక్షిగా నిలిచిందని పేర్కొన్నారు.

**ఏకాత్మ మానవతా దర్శన 60 ఏళ్ల ప్రస్థానం**





### సైన్స్ వేరు - లైఫ్ స్టైల్ వేరు

ప్రధాని నరేంద్రమోదీ తరచుగా ప్రస్తా వించే 'బానిసమనస్తత్వం' గురించి మంత్రి మేఘ వాల్ విపులంగా మాట్లాడారు. పాశ్చాత్య దేశాల నుండి మనం సైన్స్ తీసుకోవడంలో తప్పులేదని, కానీ వారి జీవనశైలిని గుడ్డిగా అనుకరించడం సరికాదని హితవు పలికారు. "మనం ఫోన్ ఎత్తగానే అర్థం పర్థం లేకుండా 'హలో' అంటాం. జనవరి 1 రాగానే ప్రకృతిలో ఏ మార్పూ లేకపోయినా కొత్త సంవత్సరవేడుకలు జరుపుకుంటాం. మన పండుగలైన సంక్రాంతి, ఉగాది ప్రకృతితో ముడిపడి ఉంటాయి. కానీ, మనం మాత్రం ప్రపంచం వదిలేస్తున్న చెత్తను నెత్తికెత్తుకుంటున్నాం. పాశ్చాత్య అనుకరణ నుంచి బయటపడి, మనదైన జీవన విధానాన్ని గౌరవించుకోవడమే నిజమైన స్వాతంత్ర్యం" అని మంత్రి వ్యాఖ్యానించారు.

### ధర్మమే రక్ష.. పోలీస్ స్టేషన్లు లేని సమాజం

భారతీయ సమాజ గొప్పతనాన్ని వివరిస్తూ, మన దేశం రాజులు, రాజ్యాలు లేనప్పుడు కూడా మన గలిగిందని మంత్రి తెలిపారు. పాశ్చాత్య దేశాల్లో ట్రాఫిక్ కానిస్టేబుల్ లేకపోతే వ్యవస్థ స్తంభిస్తుంది. కానీభారత్‌లో 'ధర్మం'అనే అంతర్లీన సూత్రం ప్రజలను నడిపించేదని చెప్పారు.

"నరాజ్యం నైవ రాజాసీత్, న దండ్యో న చ దాండికః" (రాజ్యం లేదు, రాజు లేడు, శిక్షించేవాడు లేడు, శిక్ష లేదు) అనే పురాతన శ్లోకాన్ని ఉటంకిస్తూ, ఒకప్పుడు ధర్మమే ప్రజలను రక్షించేదని వివరించారు. దీనికి ఉదాహరణగా గుజరాత్‌లోని ఒక గ్రామాన్ని ప్రస్తావించారు. "ఆ గ్రామంలో గత 137 ఏళ్లుగా ఒక్క పోలీస్ కేసు కూడా నమోదు కాలేదు. అంటే అక్కడ పోలీస్ స్టేషన్, కోర్టులతో పనిలేదు. అది సంఘర్షణ లేని సమాజం. ప్రపంచాన్ని గురుత్వాకర్షణ శక్తి ఎలా పట్టి ఉంచిందో, భారతీయ సమాజాన్ని ధర్మం

అలా కాపాడుతోంది," అని విశ్లేషించారు.

## సుస్థిర అభివృద్ధికి ఏకైక మార్గం

ప్రస్తుత ప్రపంచం ఎదుర్కొంటున్న పర్యావరణ, సామాజిక సమస్యలకు 'ఏకాత్మ మానవ దర్శనం' ఏకైక పరిష్కారమని మంత్రి అభిప్రాయపడ్డారు. దీనదయాళ్ ప్రతిపాదించిన నాలుగు స్తంభాలైన వ్యక్తి, సమష్టి (సమాజం), సృష్టి (ప్రకృతి), పరమేష్టి (పరమాత్మ) మధ్య సమన్వయం ఉంటేనే ప్రపంచం సుస్థిరంగా ఉంటుందన్నారు. మహాత్మా గాంధీ గంగా నదిలో ముఖం కడుక్కునేటప్పుడు, నీటిని పొదుపుగా వాడిన వైనాన్ని గుర్తు చేస్తూ.. "ప్రకృతిలో మనిషి అవసరానికి సరిపడా వనరులు ఉన్నాయి, కానీ మనిషి దురాశకు సరిపడా లేవు," అని చెప్పారు. నేడు అమెరికా వంటి దేశాలు శక్తి ఉంది కదా అని బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నాయని, కానీ భారతీయ సంస్కృతిలో అధికారం ఎప్పుడూ బాధ్యతతో కూడి ఉంటుందని స్పష్టం చేశారు.

'సర్వేజనా సుఖినోభవంతు' అనేది నినాదం కాదు. విధానం భారతీయులు గుడికి వెళ్లినప్పుడు పూజారి చెప్పే మంత్రం కేవలం ఆ భక్తుడికోసం కాదని, "ద్విపదాలకు (మనుషులకు), చతుష్పాదాలకు (జంతువులకు) మేలు జరగాలి" అని కోరుకుంటారని మంత్రి గుర్తుచేశారు. డబ్బు ఇచ్చేది భక్తుడైనా, కోరుకునేది మాత్రం ప్రపంచ హితం అని, ఇదే మన సంస్కృతి గొప్పదనమని కొనియాడారు. శిబి చక్రవర్తి వంటి రాజులు తమకు రాజ్యం, భోగభాగ్యాలు వద్దని, కష్టాల్లో ఉన్న ప్రాణుల దుఃఖాన్ని పోగొట్టే శక్తిని ఇవ్వమని కోరుకున్నారని, అదేమన ఆదర్శమని పేర్కొన్నారు.



## తరలివచ్చిన నాటి తరం..

కార్యక్రమానికి ఒక ప్రత్యేక ఆకర్షణగా 1966 నాటి జనసంఘ్ మహాసభలకు సాక్షులుగా నిలిచిన సీనియర్ కార్యకర్తలు, నాటి నాయకుల కుటుంబ సభ్యులు హాజరయ్యారు. జనసంఘ్ మాజీ ఉపాధ్యక్షులు యజ్ఞనారాయణ శర్మ గారి సతీమణి హైమావతి, వారి కుమారుడు రంగరాజు, మనుమడు యజ్ఞదత్ శర్మలను మంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. అలాగే ముదిగొండ శివప్రసాద్, సోమారిగి విశేషగిరి, విశ్వేశ్వర శర్మ, అండె వీరభద్రయ్య, సత్యారావు వంటి సీనియర్లను గౌరవించుకోవడం బిజెపి సంస్కృతికి నిదర్శనమన్నారు. భారతదేశంలో అతిపెద్ద రాజకీయ పార్టీ అయిన బిజెపి, ప్రధానమంత్రి నుండి సామాన్య కార్యకర్త వరకు అందరూ ఈ 'ఏకాత్మ మానవ దర్శన' సిద్ధాంతానికి కట్టుబడి పనిచేస్తున్నారని, రాబోయే తరాలకు ఈ జీవన విధానాన్ని అందించడమే లక్ష్యమని మంత్రి మేఘవాల్ తన ప్రసంగాన్ని ముగించారు.

కార్యక్రమంలో ఏపీ మంత్రి, బిజెపి సీనియర్ నేత సత్యకుమార్ యాదవ్, ప్రధాని మాజీ శాస్త్రీయ సలహాదారు, డి.ఆర్.డి.ఓ చైర్మన్ డాక్టర్ సతీష్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు సాయి కుమార్, హరిణి ఆలపించిన 'వందేమాతరం గీతం' సభికులను మంత్రముగ్ధులను చేశాయి.



# ప్రపంచ శాంతికి భారతీయ దర్శనమే శరణ్యం

## భాజపా జాతీయ సహ సంఘటనా ప్రధాన కార్యదర్శి శివప్రకాష్



ప్రపంచం నేడు ఎదుర్కొంటున్న అనేక సంఘర్షణలకు, పర్యావరణ సంక్షోభాలకు పండిట్ దీన దయాళ్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన 'ఏకాత్మ మానవ దర్శనం' ఏకైక పరిష్కారమని భాజపా జాతీయ సహ సంఘటనా ప్రధాన కార్యదర్శి శ్రీశివప్రకాష్ ఉద్ఘాటించారు. సరిగ్గా 60 ఏళ్ల క్రితం విజయవాడ మున్సిపల్ గ్రౌండ్స్‌లో జరిగిన జనసంఘ్ చారిత్రక మహాసభలను గుర్తు చేస్తూ, నాటి సిద్ధాంత వైభవాన్ని నేటి తరానికి అందించాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.

విజయవాడలో ఆంధ్రప్రదేశ్ భాజపా ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఏకాత్మ మానవ దర్శన' 60 ఏళ్ల స్మరణోత్సవ ముగింపు సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

**చరిత్రను సజీవం చేసిన విజయవాడ వేదిక**

ప్రసంగం ప్రారంభంలో శివప్రకాష్ ఏపీ భాజపా బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. 60 ఏళ్ల క్రితం 1965లో విజయవాడలో జరిగిన సభకు ఎలాంటి ప్రవేశ ద్వారం ఉండేదో, ఎలాంటి భోజన మెనూ ఉండేదో, కార్యకర్తలు కూర్చునే పద్ధతి ఎలా ఉండేదో.. వాటన్నింటినీ నేడు పునః సృష్టించి పాత జ్ఞాపకాలను, ఆ చారిత్రక అను




భూతిని సజీవం చేశారని కొనియాడారు. "ఇది కేవలం ఒక సెమినార్ కాదు, మన సిద్ధాంత వికాస యాత్రను పునశ్చరణ చేసుకునే పవిత్ర యజ్ఞం" అని ఆయన పేర్కొన్నారు.

**భారత్ ఎదగడం ప్రపంచానికి అవసరం**

స్వామి వివేకానంద బోధనలను ఉటంకిస్తూ.. ప్రతి దేశానికి ఒక లక్ష్యం ఉంటుందని, భారత్ లక్ష్యం ప్రపంచానికి శాంతి, ప్రేమ, సమన్వయం అందించడమని శివప్రకాష్ చెప్పారు. "వసుధైవ కుటుంబకమ్" అనే భావన కేవలం భారత్‌లో మాత్రమే ఉందని, మనం నదులను తల్లులుగా, చెట్లను దేవతలుగా, అంతరిక్షంలోని చంద్రుడిని మామగా భావిస్తామని గుర్తుచేశారు. ఈ చరాచర జగత్తులోని ప్రతి జీవి క్షేమాన్ని కోరుకునే 'సర్వే భవంతు సుఖినః' అనే తత్వం భారత్‌ది అని, అందుకే ప్రపంచ మనుగడ కోసం భారత్ శక్తివంతమైన దేశంగా ఎదగడం అత్యవసరమని వివరించారు.

కరోనా సంక్షోభ సమయంలో ప్రపంచ దేశాలు కుప్పకూలిపోయినప్పుడు, భారత్ 99 దేశాలకు 30 కోట్లకు పైగా వ్యాక్సిన్లను అందించి 'ప్రాణం ఉండాలి, ప్రపంచం ఉండాలి' అనే తన బాధ్యతను నెరవేర్చిందని ఆయన గుర్తుచేశారు.

**దేశం ముందున్న సవాళ్లు**

ప్రస్తుత కాలంలో భారత్ ఎదుర్కొంటున్న సవాళ్లపై శ్రీశివప్రకాష్ గంభీరమైన హెచ్చరికలు చేశారు. భారత్ ఎదుగుదలను అడ్డుకోవడానికి కొన్ని విదేశీ శక్తులు, ఎన్జీవోలు కలిసి 'ఫిఫ్త్



జనరేషన్ వార్' లేదా అరాచకత్వాన్ని సృష్టిస్తున్నా యని ఆరోపించారు.

"డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చెప్పినట్లు రాజ్యాంగ బద్ధమైన మార్గాలను వదిలి రోడ్డుపైకి వచ్చి హింస ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని చూడటం అరాచకత్వం. నేడు దేశంలో అబద్ధపు కథనాలను సృష్టించి వైచారిక గందరగోళాన్ని సృష్టిస్తున్నారు."

**ప్రస్తుత సవాళ్లను ఆయన ఈ క్రింది విధంగా విశ్లేషించారు:**

**అరాచకత్వం :**

ఈవీఎంలపై అనుమానాలు, రాజ్యాంగం మారి పోతుందనే అబద్ధపు ప్రచారాలు, రిజర్వేషన్ల తొలగింపు వంటి భ్రమలను సృష్టించడం.


**అర్బన్ నక్సలిజం :**

తుపాకులు పట్టుకున్న నక్సలైట్ల కంటే, వారికి బౌద్ధిక మద్దతునిచ్చే 'అర్బన్ నక్సల్స్' ప్రమాదకర మని, వీరు సమాజంలో ఉత్తర-దక్షిణ విభేదాల ను, కులాల మధ్య చిచ్చును పెడుతున్నారని విమర్శించారు.

**జెన్ జెడ్ :**

శ్రీలంక, బంగ్లాదేశ్ తరహాలో భారత్‌లో కూడా ఎన్నికైన ప్రభుత్వాలను కూలదోయాలనే కుట్రలు జరుగుతున్నాయని, దీనికి యువతను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని హెచ్చరించారు.





రాడికలిజం: లవ్ జిహాద్, జిమ్ జిహాద్ వంటి రూపాల్లో మతపరమైన ఛాందసవాదాన్ని ప్రేరే పించడం దేశ భద్రతకు సవాలుగా మారిందన్నారు.

**వలసవాద మనస్తత్వం నుండి విముక్తి**

బ్రిటిషర్లు మన మెదళ్లలో నాటిన వలసవాద మనస్తత్వం కారణంగా మన భాష, మన సంప్ర దాయాలు, మన మహాపురుషుల పట్ల మనకు చులకన భావం ఏర్పడిందని శివప్రకాష్ ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ప్రధాని మోదీ 'పంచ ప్రాణ' సంకల్పంలో బానిసత్వపు గుర్తులను తుడి చివేయాలని పిలుపునిచ్చారని గుర్తుచేశారు. మన దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుగుతుంటే జీర్ణించుకోలేని శక్తులు 'టారిఫ్ టెర్రరిజం' పేరుతో మన రైతుల ను, పాడి పరిశ్రమను దెబ్బతీయాలని చూస్తున్నాయని, దీనిని స్వదేశీ ఆత్మనిర్భరతతో ఎదుర్కోవాలన్నారు.

**నాటికి అభివృద్ధి**

భారతదేశం కేవలం ఆర్థికంగానే కాకుండా సాం స్కృతిక విలువల ఆధారంగా నిలబడే 'వికసిత్ భారత్'గా 2047 నాటికి రూపుదిద్దు కుంటుంద ని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గత 11 ఏళ్ల లో డిబిటి ద్వారా 4.31 లక్షల కోట్ల రూపాయ ల ప్రజాధనాన్ని ఆదా చేసి అవినీతి రహిత పాల నను మోదీ ప్రభుత్వం అందిస్తోందని వివరించారు.

ప్రసంగం ముగింపులో అటల్ బిహారీ వాజ్‌పేయి గారి కవితను ఉటంకిస్తూ.. అడ్డంకులు ఎన్ని వచ్చినా, తలపైన మంటలు కురిసినా, కలిసిక ట్టుగా అడుగులో అడుగు వేస్తూ ముందుకు సాగాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.



# సమగ్ర వికాసం - పురందేశ్వరి



ఆర్థికాభివృద్ధి – వికేంద్రీకరణ సదస్సుకు అధ్యక్షత వహించిన ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి తన ప్రసంగంలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ సిద్ధాంతాలను ప్రస్తుత కాలమాన పరిస్థితులకు అన్వయిస్తూ విశ్లేషించారు. పాశ్చాత్య దేశాల ఆర్థిక కొలమానాలు కేవలం సంపద సృష్టి చుట్టూ తిరుగుతాయని, కానీ భారతీయ దృక్పథం మనిషి సమగ్ర వికాసాన్ని కాంక్షిస్తుందని ఆమె పేర్కొన్నారు. "పెట్టుబడులు ముఖ్యం.. కానీ అవి మనిషి కంటే దేశానికే ఎక్కువ ఉపయోగం అనేలా పాశ్చాత్యులు ఆలోచిస్తారు. కానీ ఉపాధ్యాయ మాత్రం ఆర్థిక కోణంలో కాకుండా మనిషి అస్తిత్వాన్ని గుర్తించారు. ఎప్పుడైతే మనిషి శరీరానికి భద్రత, మనస్సుకు శాంతి, బుద్ధికి విజ్ఞానం, ఆత్మకు ధర్మం లభిస్తాయో.. అప్పుడే ఒక స్థిరమైన, శాంతియుతమైన ఆర్థిక వ్యవస్థ ఏర్పడుతుంది," అని పురందే శ్వరి వివరించారు. మన దేశానికి వేల ఏళ్ల ఘనమైన చరిత్ర, సంస్కృతి ఉన్నాయని, మన నాగరికతకు అద్దం పట్టేలా మన ఆర్థిక విధానాలు ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఇతర దేశాలకు సరిపోయే చొక్కా మనకు సరిపోదన్నట్లుగానే, వారి ఆర్థిక విధానాలు మనకు పనికిరావన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, నిర్ణయాధికారాలను వికేంద్రీకరించడం ద్వారానే నిజమైన 'వికసిత్ భారత్' సాధ్యమవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "విబీ జీ రామ్‌జీ" పథకం ఉపాధ్యాయ ఆలోచనా విధానానికి ప్రతిరూపాలేనని ఆమె స్పష్టం చేశారు.

# సర్వజీవ వికాసం - సిఎం రమేష్



సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధన సదస్సుకు అధ్యక్షత వహించిన అనకాపల్లి ఎంపి శ్రీ సిఎం రమేష్ ఇలా ప్రసంగించారు. సమయం లభించినప్పుడు నేను నా గురువు వద్ద కు వెళ్లి ఏకాత్మ మానవతావాదం గురించి దాని తత్త్వం గురించి తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నాను. ఇది తెలుసుకోవడం చాలా ముఖ్యం. ప్రకృతిని మనం కాపాడితే అదే మనల్ని కాపాడుతుంది. సంపూర్ణ మాన వ కోణంలో మనిషి ప్రకృతికి అధిపతి కాదు. ప్రకృతిలో ఒక భాగం మాత్రమే. అందుకే ప్రధాని మోడీ స్వచ్ఛభారత్, జలజీవన్ మిషన్, ఆయు ష్మాన్ భారత్, డిజిటల్ ఇంజడియా, మేడిన్ ఇండియా, నవీకరణ, శక్తి మిషన్, మిషన్ లైఫ్ వంటివి సంపూర్ణ మానవాళికి ప్రత్యక్ష ఉదాహరణలు. మిషన్‌లైఫ్ మనకు ఒకముఖ్యమైన సందేశం ఇస్తుంది. పర్యావరణ పరిరక్షణ ప్రభుత్వ బాధ్యత మాత్రమేకాదు. ప్రతి పౌరుడి నైతిక బాధ్యత. సంపూర్ణ మానవ కోణంలో మరో ముఖ్యమైన అంశం అంత్యోదయ. అంటే చివరి వరుసలోని వ్యక్తికి కూడా అభివృద్ధి అందాలి. అందరినీ అభివృద్ధిలో భాగస్వాములు చేయాలి. అభివృద్ధి అంటే భవనాలు, గణాంకాలుకాదు. విలువలులేని అభివీద్ధి విధ్వంసానికి దారితీస్తుంది. కరుణలేని పురోగతి అసమానతలకు దారితీస్తుంది. అందుకే సంపూర్ణ మానవవాదం మనకు నైతికవిశేషం వంటిది. వ్యక్తిస్వేచ్ఛ, సమాజ బాధ్యత, ఆర్థికవృద్ధి, పర్యా వరణ పరిరక్షణ, ఆధునిక, సాంకేతిక భారతీయ విలువలు ఈమూడింట మధ్య సమతులకు వీలౌతుంది. మన లక్ష్యం అభివృద్ధిచెందిన దేశంకాదు. విలువలతో కూడిన వికసిత్ భారత్ నిర్మాణం.

# భారత రాజకీయాలకు దిక్సూచి - శ్రీనివాసవర్మ



నేడు విజయవాడ నగరంలో జరుగుతున్న 'ఏకాత్మ మానవ దర్శన' 60 వసంతాల పునఃసంస్మరణ సదస్సులో పాల్గొనడం నాకు అత్యంత సంతోషాన్ని, గర్వాన్ని కలిగిస్తోందని కేంద్రమంత్రి శ్రీ భూపతిరాజు శ్రీనివాసవర్మ పేర్కొన్నారు. ఇది భారతీయ రాజకీయాలకు ఒక దిక్సూచిని అందించిన చారిత్రక ఘట్టాన్ని గుర్తుచేసుకునే సందర్భంగా చెప్పారు. 1965లో ఇదే పవిత్ర వేదికపై, మహనీయులు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ 'ఏకాత్మ మానవవాదం', 'అంత్యోదయ' అనే మహోన్నత సిద్ధాంతాలను జాతికి అంకితం చేశారు. ఆనాడు వారు వెలిగించిన ఆ జ్ఞానజ్యోతి నేటికీ మనందరికీ మార్గదర్శనం చేస్తూనే ఉందన్నారు. పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ అందించిన 'ఏకాత్మ మానవ దర్శనం' అత్యంత శాస్త్రీయతతో కూడిన రాజకీయ తత్వం. స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో మన దేశం ఎటువైపు వెళ్ళాలి అనే సందిగ్ధంలో ఉన్నప్పుడు, మన భారతీయ ఆత్మను ప్రతిబింబించే అద్భుతమైన మార్గాన్ని ఆయన చూపించారు. దేశాభివృద్ధికి విదేశీ నమూనాలను గుడ్డిగా అనుకరించడం సరికాదని, మన మట్టి వాసన ఉన్న, మన భారతీయ మూలాలు ఉన్న నమూనాలను మాత్రమే స్వీకరించాలని ఆయన బలంగా వాదించారు. అభివృద్ధి అనే చక్రంలో సామాన్య మానవుడే కేంద్ర బిందువుగా ఉండాలి తప్ప, సంపద కాదని ఈ సిద్ధాంతం ఘోషించింది. ప్రపంచం రెండు ధృవాలుగా విడిపోయిన కాలమది. ఒకవైపు మనిషిలోని అత్యాశను పెంచే పాశ్చాత్య 'పెట్టుబడిదారీ విధానం', మరోవైపు వ్యక్తి స్వేచ్ఛను హరించి, మనిషిని యంత్రంలో ఒక భాగంగా చూసే 'మార్క్సిస్టు సోషలిజం'. ఈ రెండూ భారతీయ తత్వానికి సరిపడవని

# భవిష్యత్ భారతావనికి దిక్సూచి సత్యకుమార్



ఈ రోజు మనం జరుపుకుంటున్న ఈ 'ఏకాత్మ మానవ దర్శన' సదస్సు భవిష్యత్ భారతావనికి ఒక దిక్సూచిగా మంత్రి శ్రీ సత్యకుమార్ పేర్కొన్నారు. ఈ చర్చల ద్వారా దేశ సమగ్ర అభివృద్ధికి ఆర్థిక వికేంద్రీకరణ మానవ కేంద్రిత విధానాలు ఎంత కీలకమో మనందరికీ స్పష్టంగా అర్థమవు తోంది. పండిత్ దీన దయాళ్ ఉపాధ్యాయ ప్రవచించిన 'ఏకాత్మ మానవ దర్శన్' సిద్ధాంతాలు కేవలం రాజకీయ రంగానికి మాత్రమే పరిమితమైనవి కావు. అవి మన సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక జీవన విధానానికి కూడా మార్గదర్శకంగా నిలుస్తాయని నేను ప్రగాఢంగా విశ్వసిస్తున్నాను. ఏకాత్మ మానవ దర్శనం అంటే ఏమిటి? దేశీయమైన అభివృద్ధి నమూనాలో ఆధ్యాత్మిక ఉన్నతిని, భౌతిక ప్రగతిని జోడించడమే దీని సారాంశం. వ్యక్తి, సమాజానికి మధ్య సంఘర్షణ కాకుండా, సమన్వయం సాధించే కృషినే ఇది సూచిస్తుంది. దేశం అంటే కేవలం భూభాగం కాదు, అది సామరస్యం, సాంస్కృతిక విలువలు, స్వావలంబనల కలయిక అని దీనద యాళ్‌జీ భావించారు. ప్రతి వ్యక్తికీ, సమాజానికి నడుమ ఒక సమతౌల్యాన్ని ఏర్పరిచి, ప్రతి మనిషి సగౌరవంగా జీవించే అవకాశం కల్పించడమే ఈ సిద్ధాంతం యొక్క పరమోద్దేశం. దురదృష్టవశాత్తు, గతంలో మనం విదేశీ సిద్ధాంతాలను, పాశ్చాత్య నమూనాలను గుడ్డిగా అనుకరించడం చూశాం. కానీ ఈ సిద్ధాంతం అంధానుకరణను నిరాకరిస్తుంది. భారతీయమైన పరిజ్ఞానంతో, మన మట్టికి, మన మనస్తత్వానికి సరిపోయే దేశాభివృద్ధి విధానానికి ఇది పెద్దపీట వేసింది. చరిత్రను గమనిస్తే, ఎప్పుడైతే ఇలాంటి ధార్మిక విలువలను పాటించామో, ఆ కాలానికే 'స్వర్ణయుగం' అని పేరువచ్చింది. మనం దీనినే 'సాం స్కృతిక జాతీయవాదం'గా పిలుచుకుంటున్నాం.

## నాటి సమావేశంలో పాల్గొన్నా



నాటి సమావేశంలో పాల్గొన్న ఆచార్య ముదిగొండ శివప్రసాద్ ప్రసంగం...

ఈ రోజు ఈ సభలో పాల్గొడానికి నాకు వ్యక్తిగతంగా ఒకటి రెండు అర్హతలున్నాయి. అందుకే హైదరాబాదు నుంచి వచ్చాయి. వయోభారం సహకరించకున్నా దీన్ దయాళ్‌జీకి వినమ్ర నమస్సులు సమర్పించుకునేందుకు వచ్చాను. మొదటి అర్హత ఏంటంటే హైదరాబాదు సమీపంలోని ఘట్‌కేసర్ లోని గురుకులానికి వచ్చిన దీన్‌దయాళ్ జీ ఇంగ్లీషులో ఏకాత్మమానవతావాదం బేసిక్స్ చెబుతున్నపుడు ఆయన పాదాల వద్ద కూర్చుని నోట్స్‌రాసుకుని తెలుగులో అందరికీ వినిపించాను. ఇది నా మొదటి అర్హత. రెండోది. అవిభక్త ఆంధ్రప్రదేశ్‌కు నన్ను ఏబీవీపీ అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఈ కారణంచేత ఇక్కడ జనసంఘ్ మహాసభలకు కార్యకర్తగా వచ్చా. 60 ఏళ్ల క్రితం జరిగిన సంఘటనలు నేనుమరచిపోలేదు. ఏకాత్మ మానవతావాదం గురించి రెండు మాటలు చెబుతా. దీన్ దయాళ్ గుంటూరుకు వచ్చినపుడు ఆయన హైమవతమ్మ వారి ఇంట్లో దిగారు. భోజనం కోసం పిలుపుకు వెళ్తే ఆయన చిరిగిపోయిన తన పంచను తానే సూదితో కట్టుకున్నారు. ఆమె కళ్లనీళ్లు పెట్టుకుని దీన్ దయాళ్‌జీకి కొత్త వస్త్రాలను తెప్పించారు. కొత్త వస్త్రాలను ధరింపచేసి భోజనం పెట్టారు. వారి మాట కాదనలేక భోజనం చేసి తర్వాత వాటిని తీసేసి పాత వస్త్రాలు ధరించి కొత్త వస్త్రాలు బ్రాడీపేటలోని పేదలకు ఇచ్చేశారు. ఆయన చేసిన పనికి యజ్ఞనారాయణగారు ప్రశ్నిస్తే దీన్‌దయాళ్ తనకు కనీసం పాతదైనా ఉంది ఆ పేదవాడికి అది కూడా లేదని చెప్పారు. అలాంటి గొప్పవ్యక్తి దీన్ దయాళ్‌జీ. ఆయన ప్రతిపాదించిన ఏకాత్మ మావనవతా వాదం ఒక ఇజం కాదు ఒక నిజం. కాపిటలిజం, కమ్యూనిజంకు ప్రత్యామ్నాయంగా అందరికీ వాటికి మిన్నగా ఏకాత్మమాదనం ఆయన ప్రవచించారు. మన ప్రాణానికి దీన్ దయాళ్ విరాట్ అనే పేరు పెట్టారు. విశ్వచైతన్యాన్ని ప్రాణశక్తిగా పేర్కొన్నారు. “పండిత దీనదయాళు పాడెను మానవగీతం సురగంగా జలపాతం నరజాతికి ఏకాత్మక నమస్కారం” అంటూ ఆయన ముగించారు.

## సతీష్‌రెడ్డి రక్షణ రంగంపై ప్రసంగం



రక్షణ రంగనిపుణుడు, ప్రభుత్వ సలహాదారుడు శ్రీసతీష్‌రెడ్డి రక్షణ రంగంపై మాట్లాడారు. భారతీయ ఏకాత్మతా మానవదర్శనం ప్రవచించిన తర్వాత దేశంలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయని ఈ మార్పుల కారణంగా వికసిత్ భారత్ లక్ష్యం వైపు మనం పరుగులు పెడతామన్నారు. 1750 వ దశకంలో 24 శాతం వృద్ధిరేటు ఉన్న భారత్ స్వాతంత్ర్యం వచ్చేనాటికి దిగజారిపోయిందన్నారు. దేశంలో ఏ వస్తువు లేని దుస్తితికి చేరుకున్నామన్నారు. డిఆర్‌డిఓ ప్రారంభించిన సందర్భంలో రక్షణ రంగంలోని పరికరాలను పరీక్షించడం వరకే పరిమితమయ్యామని, అయితే 2014 తర్వాత భారత్ ప్రభుత్వం తీసుకున్న చొరవ కారణంగా దేశంలో పలురకాల మార్పులు వచ్చాయన్నారు. ప్రధాని నరేంద్రమోడీ తీసుకున్న నిర్ణయాల వల్ల క్షిపణులు యుద్ధ ట్యాంకులు తయారుచేస్తున్నామన్నారు. ఆయుధాలు దిగుమతి చేసుకునే పరిస్థితి నుంచి ఎగుమతి చేసే పరిస్థితికి చేరామన్నారు. మేకిన్ ఇండియా కార్యక్రమం ద్వారా సాంకేతిక అభివృద్ధి సాధించామన్నారు. ప్రైవేట్ సంస్థలు కలసి పనిచేస్తామని ముందుకు వస్తున్నాయన్నారు. రక్షణరంగంలో వస్తున్న మార్పులను ప్రపంచ దేశాలు సైతం మనల్ని పరిశీలిస్తున్నాయన్నారు. శాటిలైట్‌లతో క్షిపణి విధ్వంసక స్థాయికి మనం చేరుకున్నామన్నారు. ఈ విషయం చూసి ప్రపంచం అబ్బురపోయిందన్నారు. ఈ రంగంలో మనదేశం నాలుగోస్థానంలో ఉందన్నారు. బ్రహ్మోస్ క్షిపణిని ఆపరేషన్ సిందూర్‌లో వాడామన్నారు. స్వదేశీ గన్‌లు తయారుచేస్తున్నామన్నారు. ఈ రంగంలో దేశంలో 20 వేల పరిశ్రమలు వచ్చాయన్నారు. 30 శాతం నుంచి 60 శాతానికి పరిశ్రమల సంఖ్య పెరిగిదన్నారు. యువతలో మార్పు వచ్చిందని, గతంలో ఐఐటీ చదివిన విద్యార్థులు 75 శాతం విదేశలకు వెళ్తే నేడు 75 శాతం ఐఐటీ విద్యార్థులు దేశంలోనే ఉంటున్నారన్నారు. 400 విశ్వవిద్యాలయాల్లో ప్రయోగాలు జరుగుతున్నాయన్నారు.



## గ్లోబలైజేషన్ విఫలమైంది.. క్లస్టర్లే మన బలం

తమిళనాడు భాజపా ఉపాధ్యక్షులు, ప్రొఫెసర్ శ్రీకనక సభాపతి మాట్లాడుతూ ప్రపంచ ఆర్థిక పోకడలను ఎండగట్టారు. 1950వ దశకంలో ప్రపంచం ముందు క్యాపిటలిజం, కమ్యూనిజం అనే రెండే మార్గాలు ఉండేవని, కానీ నేడు ఆ రెండు వ్యవస్థలతో పాటు గ్లోబలైజేషన్ కూడా విఫల మైందని దావోస్ వేదికగా ప్రముఖులు అంగీకరిస్తున్నారని గుర్తు చేశారు. ఇటువంటి తరుణంలో భారతీయ సంస్కృతితో ముడిపడిన స్వదేశీ ఆర్థిక విధానమే ప్రపంచానికి దిక్సూచి అని పేర్కొన్నారు. రష్యా మోడల్ నుంచి స్ఫూర్తి పొందిన పాత ప్రణాళికా సంఘం స్థానంలో, మోదీ ప్రభుత్వం 'నీతి అయోగ్'ను తీసుకురావడం వికేంద్రీకరణదిశగా వేసిన గొప్ప ముం దడుగు అని ఆయన అభివర్ణించారు. దేశంలో అసంఘటిత రంగం, స్వయం ఉపాధి రంగాలు ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్నాయన్నారు. దేశవ్యాప్తంగా దాదాపు 3,000 ఇండస్ట్రియల్ క్లస్టర్లు ఉన్నాయని, ఇవి స్థానిక పెట్టుబడులు, స్థానిక నైపుణ్యాలతో నడుస్తూ దేశ ప్రగతికి దోహదపడుతున్నాయని తెలిపారు. గుజరాత్‌లోని సూరత్ వస్త్ర పరిశ్రమ, తమిళనాడులోని శివకాశి బాణసంచా పరిశ్రమలను ఉదాహరిస్తూ, దేశంలో 45 శాతం ఉపాధి ఇటువంటి చిన్న పరిశ్రమల నుంచే లభిస్తోందని గణాంకాలతో సహా వివరించారు.

## సాంకేతికతకే విదేశీ పెట్టుబడులు వాడాలి

సీనియర్ జర్నలిస్ట్ రాకా సుధాకర్ తన ప్రసంగంలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆర్థిక ఆలోచనలను సోదాహరణంగా వివరించారు. "దీన్ దయాళ్ పారిశ్రామికీకరణకు వ్యతిరేకం కాదు, కానీ మనుషుల ఉద్యోగాలను ఊడగొట్టే యాంత్రీకరణకు ఆయన వ్యతిరేకం. విదేశీ పెట్టుబడులు అత్యాధునిక సాంకేతికత అవసరమైన రంగాల్లోకి రావాలి తప్ప, సబ్బులు, బిస్కెట్లు వంటి వినియోగ వస్తువుల తయారీకి రాకూడదన్నది ఆయన నిశ్చిత అబిప్రాయం," అని సుధాకర్ గుర్తు చేశారు. నాటి ప్రణాళికా సంఘం తీరును ఉపాధ్యాయ 'పూలమాల పట్టుకున్న రాకుమారి'తో పోల్చారని, అది చూడటానికి అందంగా ఉన్నా ఆచరణలో ఎవరికీ ఉపయోగపడలేదన్న విమర్శను ఆయన ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పుగోదావరి జిల్లా కడియం నర్సరీల విజయాన్ని రాకా సుధాకర్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. "కడియంలోని 11 గ్రామాల్లో పెద్దగా చదువులేని సాధారణ రైతులు 3,500 ఎకరాల్లో పూల మొక్కల సాగు చేస్తున్నారు. ఎకరాకు రూ.8 లక్షల పెట్టుబడి పెడితే రూ.27 లక్షల ఆదాయం పొందుతున్నారు. ఒకప్పుడు చదువురాని వారు ప్రారంభించిన ఈ నర్సరీల్లో నేడు ఎంబీఏ చదివిన వారు ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. సుమారు 20 వేలమందికి ఇది ఉపాధి కల్పిస్తోంది. స్థానిక వనరులు, స్థానిక మేధస్సు ఆధారంగా అభివృద్ధి ఎలా సాధించవచ్చో చెప్పడానికి కడియం ఒక తిరుగులేని ఉదాహరణ," అని ఆయన వివరించారు. భారతీయ ఆర్థిక వ్యవస్థ కేవలం లావాదేవీల మీద మాత్రమే కాకుండా, సామాజిక సంబంధాలు, విశ్వాసం, సంస్కృతి మీద ఆధారపడి ఉందని సుధాకర్ విశ్లేషించారు. భారతీయులు ఎంత ఆర్థిక మాంద్యంలో



ఉన్నా పండుగలకు ఖర్చు చేస్తారు. దీపావళికి దేశవ్యాప్తంగా రూ.6 లక్షల కోట్ల వ్యాపారం జరిగిందని, తెలుగు రాష్ట్రాల్లో కోటి మంది అయ్యప్ప దీక్షాపరుల ద్వారా భారీ ఆర్థిక కార్యకలాపాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రజల నమ్మకాలు, సంస్కృతిని గౌరవించని ఆర్థిక ప్రణాళికలు విఫలమవుతాయని చెప్పడానికి బీహార్‌లోని ఒక ఉదాహరణను ఆయన చెప్పారు. డబ్బు మనిషిని శాసించకూడదని, అదే సమయంలో డబ్బు లేకపోవడం కూడా మంచిది కాదని వక్తలు అభిప్రాయపడ్డారు. దేశంలోని సగటు వ్యక్తి తెలివితేటలు, వ్యాపార దక్షతను గుర్తించి ప్రోత్సహిస్తేనే నిజమైన అభివృద్ధి సాధ్యమని సదస్సు ఏకగ్రీవంగా తీర్మానించింది. 1965 నాటి జనసంఘ్ స్ఫూర్తితో, వికేంద్రీకరణ, స్వదేశీ విధానాల ద్వారానే భారతదేశం ఆర్థిక అగ్రరాజ్యంగా ఎదుగుతుందని వక్తలు ఆశాభావం వ్యక్తం చేశారు.

## దేశ ప్రగతిపైనే దీన్ దయాళ్ ఆలోచన



దీన్ దయాల్ ఇన్స్టిట్యూట్ జాతీయ ప్రధానకార్యదర్శి శ్రీఅతుల్ జైన్ మాట్లాడుతూ పండిట్ దీన్‌దయాల్ మొదటి సారిగా 1965లో ఏకాత్మ మానవతా దర్శనం గురించి ఇదే మైదానంలో ప్రవచించారన్నారు. తిరిగి 60 సంవత్సరాలు తరువాత పునః స్మరణపై ఇదే మైదానంలో కార్యక్రమం నిర్వహించటం సంతోషకరంగా ఉంది. వికేంద్రికరణ ఉంటేనే దేశ ప్రగతి జరుగుతుందని ఉద్ఘటించిన ఏకైక వ్యక్తి దీన్ దయాళ్. రాబోయే తరాలకి బంగారు భవిష్యత్తు ఉండాలనే ఆలో చనతో నిరంతరం దేశ ప్రగతి కొరకు ఆలోచించేవారు. పేదరిక నిర్మూలత, ఆకలి లేని సమాజం, అందరికి ఆరోగ్యం ఇలాంటి లక్ష్యాలు చేదించాలనే ఉద్దేశంతో దీన్ దయాళ్ పని చేసేవారు. వారి ఆలోచనలకి అనుగుణంగా దేశ ప్రధాని మోదీ పని చేస్తున్నారు. అందుకే వికేంద్రికరణ జరగాలని గ్రామ స్థాయి నుంచి కేంద్ర ప్రభుత్వం పేద, బడుగు బలహీన వర్గాల వారి కొరకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది. గత పది సంవత్సరాలలో మోదీ ప్రభుత్వం పేదరిక నిర్మూలన కోసం అనేక విధాలుగా మంచి పాలసీలని అమలు చేస్తున్నారు. మన దేశ సంస్కృతి,దేశ రాజనీతి, జీవన విధి విధానాల పై పండిట్ దీన్‌దయాళ్ అందరికి తెలియచేసేవారు. దీన్ దయాళ్ ఆలోచనలని అనుసరిస్తూ గత పది సంవత్సరాల నుంచి ప్రధాని మోదీ అడుగులు వేస్తున్నారు. గ్రామ స్థాయి నుంచి దేశ స్థాయి వరకు అభివృది పై ప్రధాని మోదీ అనేక సంస్కరణలు తీసుకొచ్చారు. ప్రధాని మోదీ వికేంద్రికరణలో భాగంగా అంత్యోదయ కార్యక్రమాలు చేపట్టారు.

## వికాసం కొనసాగితేనే అభివృద్ధి


బృహత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీరాఘవ కృష్ణ మాట్లాడుతూ వికాసం కొనసాగకుండా అది వికాసం ఎలా అవుతుందన్నారు. భారతీయ జ్ఞానపరంపర, భారతీయ చింతన. ఏకాత్మ మానవతా వాద దర్శనంలో కొనసాగగలిగితేనే చింతన ఉంటుంది. ఇది లేని చోట ముందుగా వికాసం కోసం పరుగుతీస్తే అది కొనసాగగలుగుతుందా లేదా అనేచర్చ జరుగుతుంది. ఏకాత్మ మానవుడికి తననుతనతో, ప్రకృతి, మానవుడికి మరో మానవుడితో వున్న అనుబంధం కలిపిచూస్తేనే అర్థం అవుతుంది. మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత అభివృద్ధి అనేఅంశం వెలుగులోకి వచ్చింది. పదేళ్ల తర్వాత అన్ని దేశాలకు ఇది ఒక పురోగమనపు గుర్తింపుగా భావించారు. తర్వాత 20 ఏళ్ల పాటు డవెలప్‌మెంట్ నిర్మాణాలపై ఉండాలని సూచించారు. ఇప్పుడు అభివృద్ధి అంటే ఇన్నోవేషనల్, టెక్నాలజి, కో ఆర్డినేషన్ అని నిర్వచించారు. అంటే వికాసం అర్థం ప్రతి 25 ఏళ్లకు మారిపో తుంది. ఒక దేశా నికి అవసరమైన చైతన్యం మరో దేశం పొందడం సాధ్యాం కాని విషయం. ఆ చైతన్యం భారత్‌లో ఉంది. సుస్థిరాభి వృద్ధి అంటే వ్యత్యాసం లేనిఅభివృద్ధి అని అర్థం. ప్రస్తుతం ప్రపంచంలో యుద్దాలు నాలుగు కోణాల్లో జరుగుతున్నాయి. 1). ఇంధనం, 2). ఇకాలజి (ప్రకృతివైపరీత్యం), ఇకానమి (నిరుద్యోగం), ఎఐ వల్ల నిరుద్యోగం వస్తుంది. దీని వల్ల వలసలు పెరిగి యుద్దాలు వస్తాయి. 4). తగాదాలు. (దీనికి ఉదాహరణ భారత్ కెనడాల మధ్య ఖలిస్తాన్ పేచీ). ఏకాత్మ మానవతావాదం లో అర్థం చేసుకుంటే భారత్‌కున్న ప్రధాన ప్రత్యర్థి చైనా. 50 ఏళ్లలో ఆర్థిక వ్యవస్థ పెరిగినా భౌగోళిక వ్యవస్థ తగ్గింది. ఏకాత్మ మానవ దర్శన్‌ను వచ్చేతరానికి అందించాలని



భారతీయ విద్యను మార్పుచేయాలి.

# స్వదేశీ విధానంతో దేశం అభివృద్ధి

రాజ్యసభ సభ్యులు, రాజనీతి పండితుడు, కాలమిస్ట్, డాక్టర్ వినయ్ సహస్ర బుద్దే మాట్లాడుతూ, దీన్ దయాళ్ మానవదర్శన పునః స్మరణ కార్యక్రమానికి రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. దేశంలో చాలా రాజకీయ పార్టీలు ఉన్నాయి. కానీ బీజేపీ పార్టీకి మాత్రం ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. ఏకాత్మ మానవతావాదం ఇంటిగ్రల్ హ్యూమానిజం ఉంది. స్వదేశీ విధానంతో దేశం అభివృద్ధి చెందుతుంది. మనకి ఎలా గుర్తింపుఉందో అలాగే మనదేశానికి ఒకగుర్తింపు ఉండాలి. అందుకే స్వదేశీ విధానంతో అభివృద్ధి చెందితే ప్రపంచ దేశాలలో భారత దేశ సత్తా ఏంటో అందరికి తెలుస్తుంది. మన ప్రధాని మోదీ దేశాన్ని సబ్ కా సాత్, సబ్ కా వికాస్,సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్ వైపు తీసుకెళ్తున్నారు. ప్రధాని మోదీ దేశ ప్రజల కోసం అనేక పథకాలని అమలు చేస్తున్నారు. ప్రత్యేకంగా మహిళల కోసం గొప్ప సంస్కరణలని తీసుకొచ్చారు. బడుగు బలహీన వర్గాల కొరకు సంక్షేమ పథకాలని అమలు చేస్తున్నారు. వెనుకబడిన రాష్ట్రాల అభివృద్ధి కొరకు ఎంతగానో కృషి చేస్తున్నారు. విశ్వ విద్యాలయాలని అందుబాటులోకి తీసుకొస్తున్నారు. మహిళలకి 33శాతం రిజర్వేషన్ కలిపించి చట్టసభల్లోకి అవకాశం కలిపించారు. గ్రామ స్థాయిలో అభివృద్ధి జరిగితే దేశ అభివృద్ధికి నాంది పలకడమే అని నినాదంతో పండిట్ దీన్ దయాల్ ఆలోచనలు ఉండేవి. అదే విధానంతో ప్రధాని మోదీ దేశంలో అమలు చేస్తున్నారు.



ఏకాత్మ మానవతా వాదంలో వికేంద్రికరణ ప్రధాన పాత్ర ఉంటుంది. గుతుంది. మన అస్తిత్వం, మూలాల గురించి తెలుసుకోవాలి. పోఖ్రాన్–2 అణు పరీక్షలు, నూతన రాష్ట్రాలను సాఫీగా ఏర్పాటు, పార్లమెంటు ఉమ్మడి సమావేశం ద్వారా పోటా (ఉగ్రవాద నిరోధక) చట్టాన్ని తీసుకురావడం వంటి పలు అంశాల్లో ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పేయి సాధించిన అద్భుత విజయాలను చరిత్రకారులు కాదనలేరు. ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ స్థాయిలో ఎదగడానికి కూడా పాలనా రంగంలో ఆయన సాధించిన విశేష విజయాలే కారణం. సుపరిపాలనను ఎలా వాస్తవం చేయవచ్చో ఆయన నిరూపించారు.

# ప్రపంచ మానవాళికి దారి చూపే ఏకాత్మ మానవత

రాజకీయ కోణంలో మాట్లాడేటప్పుడు దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఏకత్మ మానవతా దర్శనంతో కాపిటలైజేషన్, కమ్యూనిజం, సోషలిజంపై కూడా లోతుగా విమర్శించారని ఆర్థిక నిపుణులు, రచయిత డా.బొమ్మరాజు సారంగపాణి పేర్కొన్నారు. స్వాతంత్ర్యం తర్వాత రెండు దశాబ్దాల్లో ఏకాత్మ మానవతావాదాన్ని ప్రవచించారు. అప్పటికి రెండు పంచవర్ష ప్రయాణికలు పూర్తవ్వగా వాటి ఫలితాలు విశ్లేషించారు. రెండో ప్రణాళిక రష్యన్ నమూనాతో తయారైంది. కాని అది సరిగా అమలుకాలేదు. మూడో ప్రణాళిక నాటికి ఆహార లోటు ఏర్పడింది. దాంతో అమెరికా నుంచి పెద్ద ఎత్తున ఆహార ధాన్యాలు దిగుమతి చేసుకున్నాం. 62 లోచైనా, 65 లో పాకిస్థాన్‌లతో యుద్ధాలు వచ్చాయి. ఈ పరిస్థితుల్లో దీన్ దయాళ్ మరో మార్గం చూపించారు.ఈ మార్గం భారతీయులకు మాత్రమే కాదు ప్రపంచ మానవాళికి దారి చూపించారు. ఆయన గణితం, సంస్కృతం చదివారు. రాజకీయ అనుభవంతో రష్యన్ విధానాన్ని సవాలు చేశారు. ప్రపంచం మొత్తం కేంద్రీకృతమౌతున్నపుడు వికేంద్రీరణ గురించి చెప్పారు. పొలిటికల్ డెమొక్రసి, ఇకనామిక్ డెమొక్రసి, కల్చరల్ డెమొక్రసీ, డీసెంట్రలైజేషన్ గురించి చెప్పారు. స్థానిక సంస్థలకు అధికారం గురించి వాదించారు. రాజీవ్ గాంధీ తర్వాత కొంత ప్రయత్నం చేసినా అది ఫలితం ఇవ్వలేదు. ప్రతి సమాజానికి ఒక ఆత్మ ఉంటుంది. వికేంద్రీకణకు బదులుగా పార్టీల్లో అధికారాలు కేంద్రీకృతమౌతున్నాయి. ఆర్థికకేంద్రీకరణ, రాజకీయ కేంద్రీకణ మంచిదికాదని అయన 60 ఏళ్ల క్రితమే చెప్పారు. సోష లిజం మనిషిని యంత్రంగా చేస్తుంది. ప్రకృతి నుంచి పరాయీ కరణ జరుగుతుంది. మన అస్తిత్వం, మూలాల గురించి తెలుసుకోవాలి.
















INTEGRAL HUMANISM


60 INTEGRAL HUMANISM

# కన్వీనర్ కోడూరి లక్ష్మీనారాయణ కృతజ్ఞతలు



విజయవాడ వేదికగా భారతీయ జనతా పార్టీ నిర్వహించిన 1965 ఏకాత్మ మానవత దర్శన్ కార్యక్రమం అత్యంత విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమ విజయం వెనుక ఎంతో మంది నాయకులు, కార్యకర్తల అంకితభావం, నిరంతర శ్రమ దాగిఉన్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కృతజ్ఞతా సభలో, కార్యక్రమ కన్వీనర్ కోడూరి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, సభను విజయవంతం చేయడానికి అహర్నిశలు శ్రమించిన ప్రతిఒక్కరినీ వేదికపైకి పరిచయంచేసి, వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యంగా, ఎన్‌టిఆర్ విజయవాడ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరాం అందించిన సంపూర్ణ సహకారం ఈ కార్యక్రమ నిర్వహణను సులభతరం చేసింది. సభకు అత్యం త కీలకమైన మౌలిక సదుపాయాల కల్పనలో రమేష్ నాయుడు చేసిన కృషి ప్రశంసనీయం. ఆయన గ్రౌం డ్ నిర్మాణం, షెడ్ నిర్మాణం, వేదిక నిర్మాణ బాధ్యతలను భుజాన వేసు కుని సమర్థవంతంగా పూర్తిచేశారు. ఆయనకు తోడుగా మట్టా ప్రసాద్ స్టేషనరీ పనులను పర్యవేక్షిస్తూనే, షెడ్ నిర్మాణంలోనూ తన వంతు సహకారాన్ని అందించారు. సభకు ప్రజలను, కార్యకర్తలను సమీకరించడంలో, ఆహుతులను సభాప్రాంగణానికి తీసు కురావడంలో దయాకర్‌రెడ్డి కీలక పాత్ర పోషించారు. అలాగే సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేకప్రదర్శన బాధ్యతలను లక్ష్మీప్రసన్న నిర్వహించగా, ప్రదర్శనశాల నిర్వహణలో సిద్ధార్థ, భోగిరెడ్డి ఆదిలక్ష్మీ, భాస్కర్, పైలాసురేష్ బృందం తమ సేవలనందించారు. కార్యక్రమానికి విచ్చేసిన వేలాది మందికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా రుచికరమైన ఆహార పదార్థాల సరఫరా బాధ్యతలను కుమార్‌స్వామి, గణేష్ అత్యంత బాధ్యతాయుతంగా నిర్వర్తించారు. సుధీర్‌రెడ్డి గారి నేతృత్వంలోని వాలంటీర్ల బృందం సభ ఆద్యంతం క్రమశిక్షణతో సేవలందించడం విశేషం. సభా ప్రాంగణాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దిన ఘనత దళిత మోర్చా అధ్యక్షులు పనతల సురేష్ బృందానికి దక్కుతుంది. వారి అలంకరణ ఏర్పాట్లు అందరినీ ఆకట్టుకున్నాయి. దూరప్రాంతాల నుంచి వచ్చిన అతిథులకు వసతి , వారి సమన్వయ బాధ్యతలను గారపాటి సీతారామాంజనేయ చౌదరి, సయ్యద్ భాషా చక్కబెట్టారు. సభలోని వివిధ సెషన్ల నిర్వహణను రెడ్డి పావని, రవికిరణ్, మల్లపూడి రేణుక, సామంచి శ్రీనివాస్ సమర్థవంతంగా పర్యవేక్షించారు. ప్రధాన వేదిక నిర్వహణలో ఓబీసీ మోర్చా అధ్యక్షులు రొంగల గోపి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు విజయకుమార్, నాగేంద్ర కీలక పాత్ర పోషించారు. ఎంతో ఓపికతో కూడుకున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియను మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు నిషితా రాజ్, విజయవాడ మహిళా మోర్చా సభ్యులు ఎంతో సమన్వయంతో నిర్వహించారు. ఇలా ప్రతి ఒక్కరూ తమకు అప్పగించిన బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వర్తించడం వల్లే ఈ కార్యక్రమం ఇంతటి ఘనవిజయం సాధించిందని కన్వీనర్ కొనియాడారు.

## పాల్గొన్నవారు

ఎమ్మెల్యేలు పెన్మత్స విష్ణుకుమారరాజు, డాక్టర్ పివి.పార్థసారధి, మాజీ ఎంపీ జీవిఎల్ నరసింహారావు, భాజపా సంఘటనా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుకర్‌జీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, నాగోతి రమేష్ నాయుడు ), మట్టా ప్రసాద్, సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు బిట్ర శివన్నారాయణ, గారపాటి సీతారామాంజనేయ చౌదరి, కాపు రామచంద్రా రెడ్డి, పుట్టేటి సురేందర్ రెడ్డి , పైడి వేణు గోపాలం, కోలా ఆనంద్, బొల్లి నిర్మలా కిషోర్, గుడిసె దేవానంద్, డాక్టర్ అశోక్ రాజు, ఆదారి ఆనంద్ కుమార్, ప్రధాన కార్యాలయం ఇన్చార్జి ఉప్పలపాటి శ్రీనివాస రాజు, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ ఏ. కేశవకాంత్, రాష్ట్రఐటీ కన్వీనర్ : మకుటం శివ, రాష్ట్ర ప్రధాన అధికార ప్రతినిధి వల్లూరి జయప్రకాష్ నారాయణ, వాకాటి నారాయణ రెడ్డి, పూడి తిరుపతి రావు, సాదినేని యామిని శర్మ, రాష్ట్ర మీడియా ఇన్చార్జి కిలారు దిలీప్, రాష్ట్ర కార్యక్రమాలు, ప్రొటోకాల్ ఇన్చార్జి పాతూరి నాగ భూషణం, ఓబీసీ మోర్చా అధ్యక్షులు రొంగల గోపీ శ్రీనివాస్, రాష్ట్ర యువమోర్చా అధ్యక్షులు ఎస్. సునీల్ కుమార్ రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పనతల సురేష్, మహిళా మోర్చా అధ్యక్షురాలు నిషితారాజ్, ఎస్టీమోర్చా అధ్యక్షులు పాంగి రాజారావు, కిసాన్ మోర్చా అధ్యక్షులు చిగురుపాటి కుమార స్వామి, మైనారిటీ మోర్చా అధ్యక్షులు సయ్యద్ భాషా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రిపబ్లిక్ డే దినోత్సవం



- కర్తవ్యపథ్‌లో కనువిందు చేసిన భారతీయ వైభవం
- తొలిసారిగా 'బ్యాటిల్ ఆరే' ఫార్మాట్‌లో అబ్బురపరిచిన సైనిక కవాతు
- ముఖ్య అతిథులుగా హాజరైన ఐరోపా దిగ్గజాలు
- ఆకట్టుకున్న కీరవాణి 'వందేమాతరం' కొత్త బాణీ,
- 2500 మంది కళాకారుల నృత్యం

భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలతో దేశ రాజధాని ఢిల్లీ జనవరి 26న మువ్వన్నెల శోభను సంతరించుకుంది. దేశ సైనిక పటిమ, సాంస్కృతిక వైభవం, భవిష్యత్ భారతావని దార్శనికత కలగలిసి కర్తవ్యపథ్‌లో కన్నుల పండుగగా సాగాయి. ఉదయం 10.30 గంటలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించడంతో వేడుకలు లాంఛనంగా ప్రారంభమయ్యాయి. 21 తుపాకుల గౌరవ వందనం మధ్య త్రివర్ణ పతాకం రెపరెపలాడుతుండగా, జాతి యావత్తు గర్వంతో పులకించిపోయింది. ఈ వేడుకలకు ఉప రాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు, ఇతర ప్రముఖులు హాజరయ్యారు.

**యుద్ధక్షేత్రాన్ని తలపించిన కర్తవ్యపథ్:**

ఈ ఏడాది గణతంత్ర వేడుకల ప్రధాన ఆకర్షణగా భారత సైన్యం నిర్వహించిన కవాతు నిలిచింది. గతంలో ఎన్నడూ లేని విధంగా, తొలిసారిగా సైన్యం 'బ్యాటిల్ ఆరే' ఫార్మాట్‌లో కవాతు నిర్వహించడం చూపరులను విస్మయానికి గురిచేసింది. కేవలం కవాతులా కాకుండా, యుద్ధభూమిలో సైన్యం మోహరించే తీరును, వ్యూహరచనను ప్రతిబింబించేలా ప్రదర్శన సాగింది. ముఖ్యంగా అశ్విక దళం ఈసారి సంప్రదాయ దుస్తుల్లో కాకుండా, యుద్ధంలో పాల్గొనేటప్పుడు ధరించే ప్రత్యేకమైన 'కంబాట్ డ్రెస్'లో కవాతు చేయడం విశేషం.

యుద్ధం జరిగే ప్రతి దశను అంటే గూఢచర్యం నుంచి మొదలుకొని, ప్రధాన దాడి, రక్షణ






చర్యలు, మద్దతు వ్యవస్థల వరకు ఒక క్రమపద్ధతిలో కళ్ళకు కట్టినట్లు చూపించారు.

**ఆపరేషన్ సిందూర్: త్రివిధ దళాల ఏకీకృత శక్తి**

ఈ పరేడ్‌లో చారిత్రాత్మక ఘట్టంగా 'ఆపరేషన్ సిందూర్' నిలిచింది. 'విక్టరీ త్రూ జాయింట్‌నెస్' (ఉమ్మడి కార్యాచరణ ద్వారా విజయం) అనే నినాదంతో ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ దళాలు సంయుక్తంగా నిర్వహించిన ఈ ఆపరేషన్ ప్రదర్శన, భారత రక్షణ వ్యవస్థలో వస్తున్న మార్పులకు అద్దం పట్టింది. భవిష్యత్ యుద్ధాల్లో త్రివిధ దళాలు ఎలా సమన్వయంతో పనిచేస్తాయో చెప్పడానికి ఇది నిదర్శనంగా నిలిచింది.

అలాగే, భైరవ్ లైట్ కమాండో బెటాలియన్ తొలిసారిగా పరేడ్‌లో పాల్గొని తమ సత్తా చాటారు. స్వయంప్రతిపత్తి కలిగిన అధునాతన రక్షణ వ్యవస్థలైన నిగ్రహ, భైరవ్, భువిరక్ష, కృష్ణ వంటివి కూడా మొదటిసారి ప్రజల ముందుకు వచ్చాయి. డీఆర్‌డీవో ప్రదర్శన ఈసారి అందరి దృష్టిని ఆకర్షించింది. సాంకేతికతతో పాటు, సరిహద్దుల్లో సైన్యానికి సహకరించే జంతువుల పాత్రను కూడా ఇందులో చూపించారు. బాక్ట్రియన్ ఒంటెలు, జాన్స్కర్ పోనీలు, రాప్టర్స్‌తో పాటు, బుల్లెట్ ప్రూఫ్ గేర్లు, కెమెరాలు, జీపీఎస్ అమర్చిన దేశీయ శునకాల ప్రదర్శన రక్షణ రంగంలో భారత స్వయం సమృద్ధిని చాటిచెప్పింది.

మహిళలతో కూడిన ఇండియన్ కోస్ట్ గార్డ్ బృందం చేసిన కవాతు మహిళా శక్తికి ప్రతీకగా నిలిచింది.

**ఐరోపా అతిథులు - దౌత్యపరమైన మైలురాయి**

ఈ గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథులుగా యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్ హాజరుకావడం భారత్-ఐరోపా సంబంధాల్లో కొత్త అధ్యాయానికి నాంది పలికింది. ఐరోపా సమాఖ్యకు చెందిన సైనిక విభాగం కూడా కర్తవ్యపథ్‌లో భారత సైనికులతో కలిసి కవాతు చేయడం ఇరు దేశాల మధ్య ఉన్న సాన్నిహిత్యాన్ని చాటింది.

వేడుకల అనంతరం ఉర్సులా వాన్ డెర్ లేయెన్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ, "భారత గణతంత్ర దినోత్సవంలో పాల్గొనడం నా జీవితంలో లభించిన అతిపెద్ద గౌరవం. భారతదేశ విజయం ప్రపంచానికి సుస్థిరతను, శాంతి సౌభాగ్యాలను అందిస్తుంది" అని ప్రశంసించారు. జరగబోయే భారత్-ఈయూ శిఖరాగ్ర సమావేశం, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం చర్చల నేపథ్యంలో వీరి రాకకు అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది.

**వందేమాతరం @ 150: కీరవాణి మాయాజాలం**

సైనిక గంభీర్యం ఒకవైపు ఉంటే, సాంస్కృతిక వైభవం మరోవైపు అలరించింది. వందేమాతర గీతం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని, ఆస్కార్ అవార్డు గ్రహీత, ప్రముఖ సంగీత దర్శకుడు ఎం.ఎం. కీరవాణి స్వరపరిచిన కొత్త బాణీ ఈ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

పరేడ్ ముగింపులో, కీరవాణి కూర్చిన సంగీతానికి అనుగుణంగా 2,500 మంది కళాకారులు చేసిన 'వందేమాతరం - ది ఎటర్నల్ రెజోనెన్స్



# గర్వంగా జరుపుకున్నాం - ప్రధాని మోడీ



గణతంత్ర దినోత్సవ వేడుకలను భారత్ ఎంతో ఉత్సాహంతో, గర్వంతో జరుపుకుందని ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోడీ పేర్కొన్నారు. కర్తవ్య పథ్ లో జరిగిన అద్భుతమైన కవాతు.. భారత ప్రజాస్వామ్య శక్తిని, మన గొప్ప వారసత్వ సంపదను, దేశాన్ని ఏకం చేసే ఐక్యతను చాటిచెప్పిందని ఆయన తెలిపారు. ఈ వేడుకలకు సంబంధించిన దృశ్యాలను పంచుకుంటూ.. గణతంత్ర దినోత్సవ వేడుకల వేళ కర్తవ్యపథ్‌లో దేశ గర్వానికి ప్రతీకగా నిలిచిన శక్తిమంతమైన ప్రదర్శనకు సాక్ష్యంగా నిలిచిందని ప్రధా నమంత్రి అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు శ్రీమతి ఉర్సులా వాన్ డెర్ లేయన్‌లకు ఆతిథ్యం ఇవ్వడం భారత్‌కు దక్కిన గౌరవమని ప్రధానమంత్రి అన్నారు. వారి రాక భారత్-యూరోపియన్ యూనియన్ భాగస్వామ్యానికి పెరుగుతున్న బలాన్ని, ఉమ్మడి విలువలపై దేశానికి ఉన్న నిబద్ధతను ప్రతిబింబిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ పర్యటన భారత్-యూరప్ మధ్య వివిధ రంగాలలో లోతైన నిబద్ధత, సహకారానికి మరింత ఊపునిస్తుందని అన్నారు. గణతంత్ర దినోత్సవ కవాతు భారతీయ అద్భుతమైన భద్రతా వ్యవస్థను ప్రదర్శించిందని, ఇది దేశ సన్నద్ధతను, సాంకేతిక సామర్థ్యాన్ని, పౌరుల రక్షణ పట్ల అచంచలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుందని ప్రధానమంత్రి అన్నారు. బలోపేతమవుతున్న దేశ భద్రతా దళాల సామర్థ్యాలను గణతంత్ర దినోత్సవ కవాతు కళ్లకు కట్టిందని శ్రీ మోడీ అన్నారు. మన భద్రతా దళాలు నిజంగా దేశానికే గర్వకారణమని పేర్కొన్నారు. కవాతు సమయంలో భద్రతా దళాల ఆకట్టుకునే ప్రదర్శనలకు సంబంధించిన దృశ్యాలను ఆయన పంచుకున్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కర్తవ్య పథ్‌లో భారతదేశ సాంస్కృతిక వైవిధ్యం కనువిందు చేసిందని ఆయన అన్నారు. వైవిధ్యభరితమైన ప్రదర్శనలు, శకటాల ద్వారా ఈ కవాతు దేశ సాంస్కృతిక వైవిధ్యాన్ని చాటిచెప్పిందని అన్నారు. ఇది దేశం సుసంపన్నమైన, వైవిధ్యమైన వారసత్వాన్ని ప్రతిబింబిస్తుందని శ్రీ మోడీ పేర్కొన్నారు.

ఆఫ్ భారత్' నృత్య ప్రదర్శన ఆహూతులను మంత్రముగ్ధులను చేసింది. దేశం నలుమూలల నుంచి వచ్చిన కళాకారులు ఒకే వేదికపైకి వచ్చి చేసిన ఈ విన్యాసం భారతీయ ఆత్మను ఆవిష్కరించింది.

**తెలుగుతేజం:**

కర్తవ్యపథ్‌లో ఒగ్గు డప్పుల మోత ఈ వేడుకల్లో తెలుగు రాష్ట్రాల ప్రాతినిధ్యం ఘనంగా కనిపించింది. 'భిన్నత్వంలో ఏకత్వం' థీమ్‌తో జరిగిన సాంస్కృతిక ప్రదర్శనలో తెలంగాణకు చెందిన ప్రముఖ ఒగ్గుడోలు కళాకారుడు డాక్టర్ ఒగ్గు రవి బృందం పాల్గొంది. వారి డప్పుల మోత ఢిల్లీ వీధుల్లో మార్మోగింది. మొత్తం 270 మంది కళాకారులు పాల్గొన్న వాద్య బృందంలో వీరి ప్రదర్శన ప్రత్యేకంగా నిలిచింది. అంతేకాకుండా, తొలిసారిగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు చెందిన 133 మంది ఎన్.సి.సి క్యాడెట్లు కవాతులో పాల్గొని సత్తా చాటారు.

**శకటాల సందడి**

ఆకాశంలో యుద్ధ విమానాల గర్జన దేశ సంస్కృతి, వారసత్వం, ప్రగతిని ప్రతిబింబిస్తూ 17 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, 13 కేంద్ర మంత్రిత్వ శాఖలకు చెందిన మొత్తం 30 శకటాలు ప్రదర్శనలో పాల్గొన్నాయి. ఆత్మనిర్భర్ భారత్, నారీ శక్తి, సాంకేతిక ప్రగతి వంటి ఇతివృత్తాలతో రూపొందించిన ఈ శకటాలు ఆకట్టుకున్నాయి.

చివరగా, వాయుసేన నిర్వహించిన 'ఫ్లై పాస్ట్' చూపరులను కట్టిపడేసింది. రఫేల్, సుఖోయ్-30 MKI, మిగ్-29, జాగ్వార్ వంటి 29 యుద్ధ విమానాలు ఆకాశంలో చేసిన విన్యాసాలు, గాల్లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన తీరు రోమాలు నిక్కబొడుచుకునేలా చేసింది. మొత్తానికి, 2026 గణతంత్ర వేడుకలు భారత్ తన గతాన్ని స్మరించుకుంటూ, వర్తమానంలో తన శక్తిని చాటుతూ, భవిష్యత్తు వైపు బలమైన అడుగులు వేస్తోందని ప్రపంచానికి చాటిచెప్పాయి.



# మత విద్వేషాలకు తావులేని 'వికసిత భారతం' మన లక్ష్యం




## భాజపా కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పి.వి.ఎన్. మాధవ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పార్టీ శ్రేణులకు, ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ దేశ సమగ్రత, లౌకికవాదం భవిష్యత్ భారత్ నిర్మాణంపై కీలక వ్యాఖ్యలు చేశారు. గణతంత్ర దినోత్సవం కేవలం ఒక పండగ రోజు మాత్రమే కాదని, దేశ చరిత్రను, మహనీయులత్యాగ ఫలితమనే విషయాన్ని ఆయన గుర్తుచేశారు. దేశంలోని అనేక సంస్థానాలను, గణరాజ్యాలను ఏకం చేసి ఒక అఖండ భారత దేశంగా మలిచిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్ దేనని ఆయన కొనియాడారు. అలాగే, దేశ పౌరులందరికీ హక్కులను, బాధ్యతలను నిర్దేశిస్తూ అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌ను స్మరించుకున్నారు. వీరిద్దరి చొరవ లేకపోతే భారతదేశం ముక్కలు చెక్కలుగా విడిపోయి, అశాంతితో నిండి ఉండేదని ఆయన అభిప్రాయపడ్డారు.

దేశంలో మతం పేరుతో జరిగే ఘర్షణలపై మాధవ్ స్పందిస్తూ.. దేవుడి పేరు మీద కొట్టుకునే పరిస్థితి పోవాలని ఆకాంక్షించారు. పాకిస్తాన్ వంటి దేశాల్లో మతం ఆధారంగా వివక్ష ఉంటుందని, కానీ భారతదేశం 'సర్వధర్మ సమభావన' అనేగొప్పపునాదిపై నిర్మించబడిందని స్పష్టంచేశారు. ఈ సందర్భంగా ఆయన ఒక ఆసక్తికరమైన ఉదాహరణను ప్రస్తావించారు. "ఒకరికి తీపి ఇష్టమని, మరొకరికి కారం ఇష్టమని.. అందరూ తీపే తినాలని బలవంతం చేయడం ఎంత హాస్యాస్పదమో, నా మతమే గొప్పదని, నా దేవుడినే కొలవాలని ఇతరులపై రుద్దడం కూడా అంతే మూర్ఖత్వం" అని ఆయన వ్యాఖ్యానించారు. ఇతరుల విశ్వాసాలను గౌరవించని ఆలోచనలకు ఈ దేశంలో స్థానం లేదని తేల్చిచెప్పారు.

భాజపా సిద్ధాంతమైన "నేషన్ ఫస్ట్, పార్టీ నెక్స్ట్, సెల్ఫ్ లాస్ట్" (దేశం ముందు, పార్టీ తర్వాత, వ్యక్తి చివర) అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ తారకమంత్రంగా స్వీకరించాలని పిలుపునిచ్చారు. "ఈ పుడమి నా తల్లి, నేనామె పుత్రుడిని" అనే భావనతో కుల, మత విభేదాలను పక్కనపెట్టి దేశం కోసం పనిచేయాలన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం 'ఆత్మనిర్భర్ భారత్' దిశగా వడివడిగా అడుగులు వేస్తోందని మాధవ్ ఉద్ఘాటించారు. 2047 నాటికి భారతదేశం పూర్తిగా అభివృద్ధి చెందిన దేశంగా (వికసిత భారత్) మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. గతంలో అమెరికా, యూరప్, రష్యా వంటి దేశాలు ఇతర దేశాలను దోచుకొని (శోషణ) ఎదిగితే, భారతదేశం మాత్రం ఇతర దేశాలను కూడా పోషిస్తూ 'విశ్వగురువు'గా నిలుస్తుందని ఆయన వివరించారు. ఈ మహా యజ్ఞంలో "సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా ప్రయాస్, సబ్ కా విశ్వాస్" అనే స్ఫూర్తితో ప్రతి భారతీయుడు భాగస్వామ్యం కావాలని కోరారు. ఢిల్లీలో జరిగిన గణతంత్ర వేడుకలు దేశ వైభవాన్ని, సైనిక పటిమను ప్రపంచానికి చాటిచెప్పాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు. భాజపా సంఘటనా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుకర్‌జీ, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి, మైనార్టీ మోర్చా అధ్యక్షులు సయ్యద్ భాషా, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పనతల సురేష్, పాతూరి నాగభూషణం, అడ్డూరి శ్రీరాం, సాదినేని యామినిశర్మ, బొద్దు నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరులో వాజ్‌పేయి విగ్రహ ఆవిష్కరణ






భారతదేశ అభివృద్ధికి బాటలు వేసిన దార్శనికుడు, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహావిష్కరణ కార్యక్రమం గుంటూరు లక్ష్మీపురం కూడలిలో వైభవంగా జరిగింది. భారతీయ జనతా పార్టీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన 'అటల్ మోదీ సుపరిపాలన యాత్ర'లో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పివిఎన్ మాధవ్ ముఖ్య అతిథిగా విచ్చేసి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజకీయాలకు అతీతంగా కేవలం దేశాభివృద్ధే ధ్యేయంగా శ్రమించిన వాజ్‌పేయి గారు నేటి రాజకీయాలకు అసలైన దిక్సూచి అభివృద్ధికి ఒక విశిష్ట నమూనా అని కొనియాడారు. ఈ అద్భుత ఘట్టాన్ని వీక్షించేందుకు పార్టీ శ్రేణులు, అభిమానులు, స్థానిక నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. గుంటూరు నగరంలో ఈ వేడుక అందరినీ ఎంతో ఆకట్టుకొని విజయవంతంగా ముగిసింది. మాధవ్‌తో పాటు గుంటూరు పశ్చిమ శాసనసభ్యురాలు గళ్లా మాధవి, మేయర్ కోవెలమూడి రవీంద్ర, బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరు తిరుపతిరావు, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు పిల్లి మాణిక్యరావు, బోన బోయిన శ్రీనివాస్ యాదవ్ తదితరులు హాజరయ్యారు. వీరితో పాటు అటల్ మోదీ సుపరిపాలన యాత్ర రాష్ట్ర కన్వీనర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, బిజెపి రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ కూడా పాల్గొని వాజ్‌పేయి విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. విగ్రహావిష్కరణ అనంతరం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ ప్రసంగిస్తూ గుంటూరు నగరం రాజకీయ చైతన్యానికి మారుపేరుగా నిలుస్తుందని కొనియాడారు. అటువంటి చారిత్రక నగరంలో వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరించడం తమకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని తెలిపారు. ఇకపై లక్ష్మీపురం కూడలిని 'వాజ్‌పేయి కూడలి'గా నామకరణం చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. వాజ్‌పేయి కేవలం ఒక పార్టీకి పరిమితమైన నాయకుడు కాదని, ఆయన సమైక్య వాదంతో రాజకీయాలు నడిపిన గొప్ప మానవతావాది అని గుర్తు చేశారు. దేశంలోని అన్ని ప్రధాన నగరాల్లో ఆయన విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. రాజకీయాల్లో ఎటువంటి అవినీతి మచ్చలేని నాయకుడు ఎవరైనా ఉ





న్నారంటే అది కేవలం వాజ్‌పేయి మాత్రమేనని, ఆయన నాయకత్వ పటిమ దేశ ప్రజలందరినీ ఆకట్టుకుందని ప్రశంసించారు. యువత ఆయన్ను స్ఫూర్తిగా తీసుకోవాలని ఆకాంక్షించారు. వాజ్‌పేయి తన పాలనా కాలంలో ఒక్క అవినీతి ఆరోపణ కూడా లేకుండా అత్యంత పారదర్శకంగా ప్రభుత్వాన్ని నడిపిన తీరును మాధవ్ కొనియాడారు. ఆయన వ్యక్తిత్వం, కవిత్వం రెండూ ప్రజలను ఇప్పటికీ అలరిస్తూనే ఉంటాయని గుర్తు చేశారు. దేశంలో సమాచార వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన మహనీయుడు వాజ్‌పేయి అని, ఆయన తెచ్చిన దూర సంచార విప్లవం వల్లే నేడు మనమందరం ఇంత సులభంగా సంభాషించుకోగలుగుతున్నామని తెలిపారు. రాజకీయ అనుసంధానం ద్వారా ఐదేళ్ల పాటు సుస్థిర పాలన అందించిన మచ్చలేని వ్యక్తి ఆయన అని, ఆ ఐదేళ్ల పాలన ఫలాలనే దేశం ఇప్పుడు అనుభవిస్తోందని పేర్కొన్నారు.

నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్‌పేయిని బహుముఖ ప్రజ్ఞాశాలిగా అభివర్ణించారు. అటువంటి గొప్ప నాయకుడి విగ్రహాన్ని మన నగర వీధుల్లో ఆవిష్కరించుకోవడం శుభపరిణామం అని హర్షం వ్యక్తం చేశారు. ఆయన జీవిత చరిత్ర, దేశానికి ఆయన చేసిన సేవలు భవిష్యత్తు తరాలకు తెలియాల్సిన ఆవశ్యకత ఉందని నొక్కి చెప్పారు. రాజకీయాల్లో ఉన్న ప్రతి ఒక్కరూ ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

## మహోన్నత నాయకుడు

గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి తన ప్రసంగంలో వాజ్‌పేయి వ్యక్తిత్వాన్ని గొప్పగా ఆవిష్కరించారు. ఆయన కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదని, దేశం గర్వించదగ్గ మహోన్నత నాయకుడని కొనియాడారు. కార్గిల్ యుద్ధ సమయంలో దేశ భద్రత కోసం కఠినమైన నిర్ణయాలు తీసుకుంటూనే, మరోవైపు పొరుగు దేశాలతో శాంతి కోసం, సౌభ్రాతృత్వం కోసం కృషి చేసిన అరుదైన నాయకుడు వాజ్‌పేయి అని గుర్తు చేశారు. కఠినత్వం, శాంతి అనే రెండు విభిన్న కోణాలు ఒకే వ్యక్తిలో కనిపించడం కేవలం అటల్ జీకి మాత్రమే సాధ్యమైందని తెలిపారు. 'అటల్' అనే పేరుకు తగ్గట్టే ఎవరూ విడదీయలేని దృఢ సంకల్పం కలిగిన నాయకుడు ఆయన అని ప్రశంసించారు. నేటి తరం రాజకీయ నాయకులు వాజ్‌పేయి ఆశయాలను మార్గదర్శకంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. లక్ష్మీపురం కూడలికి వాజ్‌పేయి పేరు పెట్టడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. అటల్ జీ ఆశయాలు మనందరికీ ఎప్పటికీ మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, ఆయా పార్టీల శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారు.

♣♣♣



# ప్రజలతో మమేకమైతేనే రాజకీయ భవిష్యత్తు



## విజయవాడలో వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరించిన వెంకయ్య నాయుడు

ప్రజలతో మమేకమై వారి కష్టసుఖాల్లో పాలుపంచుకున్నప్పుడే ఏ రాజకీయ నాయకుడికైనా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, ఇందుకు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జీవితమే ప్రత్యక్ష నిదర్శనమని భారత మాజీ ఉప రాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు ఉద్ఘాటించారు. విజయవాడ నగరంలోని ప్రముఖ వాణిజ్య కేంద్రమైన కాళేశ్వరరావు మార్కెట్ కూడలిలో ఏర్పాటు చేసిన మాజీ ప్రధాని వాజ్‌పేయి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు సుజనా చౌదరి చొరవతో ఏర్పాటు చేసిన ఈ విగ్రహాన్ని, అలాగే పేదలకోసం ఉద్దేశించిన సంచార వైద్యశాలను వెంకయ్య నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన ప్రసంగిస్తూ వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. రాజకీయ నాయకులకు ఉండాల్సిన ప్రాథమిక లక్షణం నిత్యం ప్రజల్లో ఉండటమేనని వెంకయ్య నాయుడు స్పష్టం చేశారు. వాజ్‌పేయి ఎప్పుడూ ప్రజల మధ్యే ఉండేవారని, దేశంలోని ప్రతి




జిల్లాను పర్యటిస్తూ పార్టీ సిద్ధాంతాలను సామాన్యులకు సైతం అర్థమయ్యేలా వివరించేవారని గుర్తు చేశారు. కేవలం సిద్ధాంతాలపట్ల నిబద్ధత, ప్రజలపట్ల ఉన్న ప్రేమవల్లే ఒక సాధారణ కార్యకర్త స్థాయి నుంచి దేశ ప్రధాని స్థాయి వరకు ఆయన ఎదిగారని కొనియాడారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ వాజ్‌పేయి జీవిత చరిత్రను చదివి ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. దేశ ప్రగతికి వాజ్‌పేయి వేసిన బాటలు అమోఘమని ప్రశంసించారు. దేశంలో జాతీయ రహదారుల అభివృద్ధి, విద్యుత్ రంగంలో సంస్కరణలు, దూరసంచార వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు ఆయన హయాంలోనే జరిగాయని వివరించారు. దేశ రక్షణ, విదేశాంగ విధానాల్లో వాజ్‌పేయి చూపిన చొరవ అద్భుతమని కొనియాడారు. పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న సమయంలోనే శాంతి స్థాపన కోసం లాహోర్‌కు బస్సు యాత్ర



చేసిన సాహసి వాజ్‌పేయి అని, అదే సమయంలో శత్రుదేశం మరోసారి కవ్వింపులకు దిగితే పోఖ్రాన్ అణుపరీక్షలు నిర్వహించి దేశ సత్తాను ప్రపంచానికి చాటిన ధీశాలి అని అభివర్ణించారు.

## తెలుగుదేశం, బిజెపి మైత్రికి వాజ్‌పేయి పునాది

ఈ కార్యక్రమంలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీపివిఎన్ మాధవ్ మాట్లాడుతూ వాజ్‌పేయి గొప్పతనాన్ని వివరించారు. ఆరు దశాబ్దాల పాటు పార్లమెంటు సభ్యుడిగా, మూడుసార్లు దేశ ప్రధానిగా సేవలందించిన ఏకైక నాయకుడు వాజ్‌పేయి అని గుర్తు చేశారు. ఆయన ప్రతిభను, వాక్చాతుర్యాన్ని చూసి అప్పటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ఎప్పుడో ఆయన కాబోయే ప్రధాని అని ప్రశంసించిన విషయాన్ని ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలతో వాజ్‌పేయికి ఉన్న అనుబంధాన్ని మాధవ్ గుర్తు చేశారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావుకు కష్టకాలంలో ఆపన్నహస్తం అందించడం ద్వారా తెలుగుదేశం, బిజెపి మైత్రికి వాజ్‌పేయి అప్పుడే పునాదులు వేశారని తెలిపారు. ఆనాడు ఆయన వేసిన బాటలోనే నేడు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో బిజెపి, తెలుగుదేశం, జనసేన పార్టీలు కలిసి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నాయని వివరించారు. ఈ కూటమి కృషితో రాష్ట్రానికి లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తున్నాయని సంతోషం వ్యక్తం చేశారు.




విగ్రహ దాత, పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ సుజనా చౌదరి మాట్లాడుతూ వర్తమాన రాజకీయాల్లో విలువలు నానాటికీ దిగజారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తరుణంలో రాజకీయాల్లో విలువలను గుర్తు చేసేందుకు వాజ్‌పేయి విగ్రహం ఎంతైనా అవసరమని అభిప్రాయపడ్డారు. దేశాభివృద్ధికి సమర్థత, సామర్థ్యం ఉన్న నాయకత్వం అవసరమని వాజ్‌పేయి బలంగా నమ్మేవారని, అటువంటి నాయకత్వాన్ని ఆయన తయారు చేశారని తెలిపారు. మహోన్నత వ్యక్తి విగ్రహాన్ని తన నియోజకవర్గంలో ఏర్పాటు చేసుకునే అవకాశం ప్రజలు తనకు కల్పించడం సంతోషంగా ఉందన్నారు.


ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ అధ్యక్షతన జరిగిన ఈ ఆత్మీయ సమ్మేళనంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. విజయవాడ తూర్పు శాసనసభ్యులు గద్దె రామ్మోహన్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు సామ్మిని ఉదయభాను, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, రాష్ట్ర కార్యదర్శి బొడ్డు నాగలక్ష్మి తమ సందేశాన్ని వినిపించారు. వీరితో పాటు బిజెపి మీడియా రాష్ట్ర ఇన్‌చార్జి కిలారి దిలీప్, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి, మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ భాషా, పాతూరి నాగభూషణం తదితరులు హాజరై వాజ్‌పేయి సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.



# దేశ గతిని మార్చిన దార్శనికుడు వాజ్‌పేయి



భారతదేశ రాజకీయ చరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేక పేజీని లిఖించుకున్న మహనీయుడు, మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయిగా నేతలు కొనియాడారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో పార్వతీపురంలోని నవిరి మూడు రోడ్ల కూడలి వద్ద మాజీ ప్రధాని వాజ్‌పేయి విగ్రహాన్ని అత్యంత వైభవంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీపివిఎన్ మాధవ్ ముఖ్య అతిథిగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. విగ్రహావిష్కరణ అనంతరం జరిగిన సభలో శ్రీపివిఎన్ మాధవ్ ప్రసంగిస్తూ వాజ్‌పేయి వ్యక్తిత్వాన్ని, రాజకీయ ప్రస్థానాన్ని సోదాహరణంగా వివరించారు. దేశ రూపురేఖలను మార్చిన గొప్ప దార్శనికుడు వాజ్‌పేయి అని ఆయన కొనియాడారు. భారత రాజకీయాల్లో 'అజాతశత్రువు' ఎవరైనా ఉన్నారంటే అది కేవలం అటల్ బిహారీ వాజ్‌పేయి మాత్రమేనని స్పష్టం చేశారు. ఆయనకున్న ప్రజాదరణ, నాయకత్వ పటిమ కారణంగానే మొత్తం పది సార్లు లోక్‌సభ సభ్యుడిగా ఎన్నికై చరిత్ర సృష్టించారని గుర్తు చేశారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యం నడుస్తున్న రోజుల్లో, మొట్టమొదటిసారిగా కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని విజయవంతంగా ఏర్పాటు చేసి, ఐదేళ్లపాటు సుస్థిర పాలన అందించిన ఘనత వాజ్‌పేయికి మాత్రమే దక్కుతుందని తెలిపారు.




తెలుగు నేలతో, ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీ రామారావుతో వాజ్‌పేయికి ఉన్న అనుబంధాన్ని మాధవ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ ఉన్న సమయంలో అప్పటి గవర్నర్ రాంలాల్ అప్రజాస్వామికంగా వ్యవహరించారని గుర్తు చేశారు. అన్యాయంగా ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించి, నాదెండ్ల భాస్కరరావును ముఖ్యమంత్రిగా చేసిన క్లిష్ట సమయంలో ఎన్టీఆర్‌కు అండగా నిలిచింది వాజ్‌పేయి అని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ఎన్టీఆర్, వాజ్‌పేయి కలిసి శాసనసభ్యులను రాష్ట్రపతి వద్దకు, గవర్నర్ వద్దకు తీసుకువెళ్లి గట్టిగా నిలదీశారని వివరించారు. వారి పోరాట ఫలితంగానే నెల రోజుల వ్యవధిలో ఎన్టీఆర్ తిరి



గి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయగలిగా రని, ఈ ఘట్టంలో వాజ్‌పేయి పాత్ర ఎంతో కీల కమని వివరించారు. ఆయన చేసిన కృషి వల్లే దేశంలో భారతీయ జనతాపార్టీ తిరుగులేని జాతీ య శక్తిగా అవతరించిందని తెలిపారు. ప్రస్తుతం ఆయన చూపిన బాటలోనే ప్రధాని నరేంద్రమోదీ ముచ్చటగా మూడోసారి దేశ పాలనా పగ్గాలు చేపట్టారని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో బిజెపికి మంచి అనుబంధం కొనసాగుతోం దని పేర్కొన్నారు.

వాజ్‌పేయి హయాంలో జరిగిన అభివృద్ధిని వివ రిస్తూ... దేశంలోని ఏడు లక్షల యాభై వేల గ్రామాలకు పక్కా రోడ్లు వేయించి గ్రామీణ ముఖచిత్రాన్ని మార్చేశారని మాధవ్ తెలిపారు. సర్వశిక్ష అభియాన్ ద్వారా విద్యను అందరికీ చేరువ చేశారని, పేద మహిళల కష్టాలు తీర్చేం దుకు గ్యాస్ కనెక్షన్లు అందించిన ఘనత ఆయ నకే దక్కుతుందని ప్రశంసించారు. ఇవన్నీ నేటికీ ప్రజోపకార పథకాలుగా నిలిచిపోయాయని తెలిపారు.

అనంతరం ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి శ్రీమతి గుమ్మిడి సంధ్యారాణి ప్రసంగించారు. జాతీయ స్థాయిలో నేషనల్ ఫ్రంట్ ఏర్పాటులో ఎన్టీఆర్, వాజ్‌పేయి ఎంతో వ్యూహాత్మకంగా, కీలకంగా వ్యవహరించా రని గుర్తు చేశారు. అధికారంలో ఉన్నప్పుడు



కూడా ప్రతిపక్ష నాయకులను గౌరవించే గొప్ప సంస్కృతి వాజ్‌పేయి సొంతం అని కొనియా డారు. దేశంలోని వివిధ రాష్ట్రాలను, రాజధాను లను అనుసంధానం చేస్తూ స్వర్ణ చతుర్భుజి వం టి రహదారుల నిర్మాణంతో దేశాభివృద్ధికి ఆయ న బలమైన బాటలు వేశారని తెలిపారు. ప్రస్తు తం రాష్ట్రంలో తెలుగుదేశం, బిజెపి, జనసేన కూటమి బలంగా ఉందని, ఈ కూటమికి తిరుగులేదని ఆమె స్పష్టం చేశారు.

ప్రభుత్వ విప్ శ్రీమతి తోయక జగదీ శ్వరి మాట్లాడుతూ వాజ్‌పేయి రాజకీయ జీవితం వర్తమాన నాయకులందరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. పార్వతీపురం శాసనసభ్యులు బోనె ల విజయచంద్ర, పాలకొండ మాజీ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ మాట్లాడుతూ దేశానికి వాజ్ పేయి అందించిన సేవలను ప్రజలు ఎప్పటికీ మరువలేరని నివాళులర్పించారు.

ఈ బహిరంగ సభకు ముందు పట్ట ణంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఎమ్మెల్యే విజయచంద్ర నివాస కార్యాలయం నుండి నవిరి కూడలి వరకు కార్యకర్తలు, నాయకులు ద్విచక్ర వాహన ర్యాలీని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు వేణు గోపాల్, ప్రసాద్, పార్టీ జిల్లాఅధ్యక్షులు డి. శ్రీని వాసరావు, తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ అధ్యక్షురాలు తేజోవతి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డి. రామకృష్ణ, పాలకొండ నియోజకవర్గ తెలుగుదేశం ఇన్-ఛార్జి భూదేవి తదితరులు పాల్గొని వాజ్‌పేయికి ఘన నివాళులర్పించారు.



# ప్రకృతి వ్యవసాయంతోనే భారత్ స్వయం సమృద్ధి- మాధవ్



రసాయన రహిత సాగు విధానాలను అవలంబిస్తూ, ప్రకృతితో మమేకమై జీవించే రైతులే దేశానికి నిజమైన సైనికులని భారతీయ జనతా పార్టీ రాష్ట్రఅధ్యక్షులు శ్రీపివిఎన్ మాధవ్ కొనియాడారు. కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన సహజ రైతు సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. గత మూడు, నాలుగు దశాబ్దాలుగా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ, మార్కెట్లో సరైన గిట్టుబాటు ధర లభించకపోయినా వెరవకుండా, తాము నమ్ముకున్న సిద్ధాంతం కోసం పారంపరిక వ్యవసాయ పద్ధతులను కొనసాగిస్తున్న రైతులకృషి అనన్య సామాన్యమని ఆయన ప్రశంసించారు. వీరు చేస్తున్న పనిని కేవలం వ్యవసాయంగా మాత్రమే చూడలేమని, అది భారతమాతకు, భూమాతకు ప్రకృతి మాతకు చేస్తున్న గొప్ప సేవగా, ఒక పవిత్ర యజ్ఞంగా ఆయన అభివర్ణించారు.

ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల విక్రయాల విషయంలో రైతులు ఎదుర్కొంటున్నసవాళ్లను మాధవ్ ప్రధానంగా ప్రస్తావించారు. విశాఖపట్నంలోని ఆంధ్రా విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ప్రతి ఆదివారం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న 'సేంద్రియ సంత' తరహాలోనే రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ ప్రత్యేక విపణులను ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందని నొక్కి చెప్పారు. సాధారణ రైతు బజార్లలో సేంద్రియ ఉత్పత్తులను విక్రయించడం వల్ల అనేక ఆచరణాత్మక సమస్యలు తలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడ రసాయనాలతో పండించిన సాధారణ కూరగాయలతో వీటిని కలిపి విక్రయించడం వల్ల వినియోగదారులు అయోమయానికి గురవుతున్నారని, అలాగే కొందరు వ్యాపారులు సాధారణ ఉత్పత్తులనే సేంద్రియమైనవిగా నమ్మించి అమ్మడం వంటి మోసపూరిత చర్యల వల్ల నిజమైన ప్రకృతి వ్యవసాయదారుడికి తీవ్ర అన్యాయం జరుగుతోందని వివరించారు. ఈ సమస్యను అధిగమించి వినియోగదారుడికి నమ్మకం కలిగించాలంటే, కచ్చితమైన ధృవీకరణ పత్రాల ఆధారంగా నడిచే ప్రత్యేక మార్కెటింగ్ వ్యవస్థను నిర్మించుకోవాలని, అప్పుడే రైతులకు న్యాయం జరుగుతుందని సూచించారు.

కొత్తగా ప్రకృతి వ్యవసాయం వైపు రావాలనుకునే ఔత్సాహిక రైతులకు సరైన మార్గదర్శకత్వం అవసరమని మాధవ్ అభిప్రాయపడ్డారు. ఇందుకోసం వ్యవసాయ విజ్ఞాన కేంద్రాలను (కెవికె) మరింత సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఆదర్శ క్షేత్రాలను ఈ విజ్ఞాన కేంద్రాలతో అనుసంధానించడం ద్వారా క్షేత్ర స్థాయి పర్యటనలు ఏర్పాటు చేయవచ్చని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రకృతి వ్యవసాయాన్ని మరింత విస్తరించేందుకు రాష్ట్రాన్ని ఐదు ప్రాంతీయ విభాగాలుగా (జోన్లు గా) విభజించి కార్యాచరణ రూపొందించాలని మాధవ్ ప్రతిపాదించారు. ప్రతి విభాగంలో ప్రకృతి సాగు చేసే రైతులను గుర్తించి వారికి తగిన ప్రోత్సాహకాలు, మార్కెటింగ్ సదుపాయా లు కల్పించడం ముఖ్యమని తెలిపారు.

ప్రధానంగా ధృవీకరణ ప్రక్రియను సులభతరం చేయాల్సిన అవసరం ఉందన్నారు. వ్యక్తిగతంగా సర్టిఫికేషన్ పొందడం ఖర్చుతో



కూడుకున్న వ్యవహారం కాబట్టి, రైతులను క్లస్టర్లుగా (సమూహాలుగా) ఏర్పరచి సామూహిక ధృవీకరణ పత్రాలు ఇప్పించే వ్యవస్థను ఏర్పాటు చేయాలని సంకల్పించారు. మన ఉత్పత్తులకు అమెరికా, ఐరోపా దేశాల ప్రమాణాలకు తగ్గట్లుగా గుర్తింపు లభిస్తే ఎగుమతులకు విస్తృత అవకాశాలు ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్దేశించిన 'వికసిత భారత్ – 2047' లక్ష్యాన్ని చేరుకోవడంలో సుస్థిర వ్యవసాయం కీలక పాత్ర పోషిస్తుందని, రాబోయే ఇరవై ఏళ్లలో దేశంలోని సాగు విస్తీర్ణంలో కనీసం 30 శాతం భూమిని సేంద్రియ వ్యవసాయం కిందికి తీసుకురావాలన్నది కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఇకపై ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఇటువంటి సమావేశాలు నిర్వహిస్తామని, క్షేత్ర స్థాయి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని రైతులకు మాధవ్ భరోసా ఇచ్చారు.

## రైతు భూమాతను రక్షించే సైనికుడు కావాలి: చిగురుపాటి కుమారస్వామి

రైతులను సమాజం కేవలం పంటలు పండించే వారిగా మాత్రమే చూడకూడదని, వారు భూమాతను కాపాడే నిజమైన రక్షకులని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ చిగురుపాటి కుమారస్వామి పిలుపునిచ్చారు. సహజ రైతు సదస్సులో ఆయన మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతిలో భూమిని మట్టిగా కాకుండా తల్లిగా, భూమాతగా గౌరవిస్తామని గుర్తుచేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఏ శుభకార్యం తలపెట్టినా, వ్యవసాయ పనులు మొదలుపెట్టినా తొలుత భూమికి నమస్కరించే గొప్ప సంప్రదాయం మనదని తెలిపారు. అటువంటి పవిత్రమైన భూతల్లిని కాపాడే బాధ్యత రైతులపైనే ఉందని, కానీ దురదృష్టవశాత్తు నేడు భూమిని రక్షించే వారు కరువయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

గత కొన్ని దశాబ్దాలుగా విచ్చలవిడిగా వాడుతున్న రసాయనిక ఎరువులు, పురుగు మందుల



కారణంగా భూసారం పూర్తిగా దెబ్బతిన్నదని కుమారస్వామి విశ్లేషించారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా, మనం అభివృద్ధి చెందామని గొప్పలు చెప్పుకుంటున్నా, క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉందన్నారు. ఒకప్పుడు ప్రతి ఇంటి పెరట్లో కూరగాయలు పండించుకుని ప్రజలు ఆరోగ్యకరమైన జీవనం సాగించేవారని, కానీ నేడు యాభై ఎకరాలు సాగు చేసే రైతు ఇంట్లో కూడా సొంత అవసరాలకు సరిపడా కూరగాయలు లేకపోవడం అత్యంత విచారకరమని అన్నారు. మార్కెట్లో దొరికే విషతుల్యమైన కూరగాయలను కొనుగోలు చేసి తినే దుస్థితికి రైతులు వచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పాడిపశువులు, గోవులతో కళకళలాడే రైతుల ఇళ్లు నేడు బోసిపోతున్నాయని, ఈ పరిస్థితిలో మార్పు రావాలని, రైతుల ఆలోచనా విధానం మారాలని ఆయన ఆకాంక్షించారు.

దేశంలో రైతుల జీవితాలను మార్చేందుకు ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఎరువుల కోసం లక్షల కోట్ల రూపాయల రాయితీలు ఇస్తూ, రైతును ఒకపారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తోందని తెలిపారు. అయితే, ప్రస్తుతం రైతులు పండించే పంటకు గిట్టుబాటు ధర రావడం లేదని, అదే సమయంలో వినియోగదారులు మాత్రం అధిక ధరలకు కొనుగోలు చేయాల్సి వస్తోందని వాపోయారు. మినపప్పు, కందిపప్పు వంటి నిత్యావసరాలను పండించే రైతుకు లాభం రావడం లేదని, కొనుగోలు చేసే సామాన్యుడికి ధరల భారం తప్పడం లేదని, దీనికి ప్రధాన కారణం దళారులు, మధ్యవర్తుల వ్యవస్థేనని ఆయన స్పష్టం చేశారు.

ఈ సమస్యలన్నింటికీ ఏకైక పరిష్కారం 'ప్రకృతి వ్యవసాయమే'నని కుమారస్వామి తేల్చిచెప్పారు. రైతులు తమ సాగు ఖర్చును తగ్గించుకోవాలని, రసాయనిక ఎరువుల కోసం చేసే అధిక ఖర్చు వల్లే అప్పుల పాలవుతున్నారని విశ్లేషించారు. దీనికి ప్రత్యామ్నాయంగా పొలంలో లభించే ఆకులతో కషాయాలు తయారు చేసుకుని చీడ పీడలను నివారించవచ్చని, తద్వారా పెట్టుబడి తగ్గి, విషరహిత ఆహారాన్ని సమాజానికి అందించిన వారవుతారని సలహా ఇచ్చారు. గతంలో మన పూర్వీకులు వందేళ్లకు పైగా ఆరోగ్యంగా జీవించేవారని, ఇప్పుడు రసాయన ఆహారం వల్ల అరవై ఏళ్లు దాటగానే అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. కష్టపడి సంపాదించిన డబ్బును ఆసుపత్రుల పాలు చేస్తున్నారని, వంద ఎకరాల ఆస్తిఉన్నా జేబులో వంద రూపాయలు లేని పరిస్థితిలో రైతులు ఉన్నారని వాపోయారు. 'ఆరోగ్యమే మహాభాగ్యం' అనే నానుడిని నిజం చేస్తూ, లాభసాటి ఆరోగ్యకరమైన ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు అడుగులు వేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# వికసిత్ భారత్ దిశగా కేంద్ర బడ్జెట్ 2026-27




## బడ్జెట్ 2026-27

కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ 2026-2027 ఆర్థిక సంవత్సరానికిగాను కేంద్ర బడ్జెట్‌ను రూ.53.47 లక్షల కోట్ల ప్రతిపాదనలతో పార్లమెంటులో ప్రవేశపెట్టారు. "వికసిత్ భారత్" (అభివృద్ధి చెందిన భారత్) లక్ష్య సాధన దిశగా సంస్కరణల వేగాన్ని పెంచడమే ఈ బడ్జెట్ ప్రధాన ఉద్దేశమని ఆమె స్పష్టం చేశారు. ముఖ్యంగా యువత ఆలోచనలు, ఆకాంక్షలకు అద్దం పడుతూ, 'కర్తవ్య భవన్' వేదికగా రూపొందిన తొలి బడ్జెట్ ఇదని, దీనిని "యువశక్తి ఆధారిత బడ్జెట్"గా అభివర్ణించారు.

దేశ ప్రగతికి చోదక శక్తులుగా మూడు ప్రధాన కర్తవ్యాలను ఆర్థిక మంత్రి ప్రతిపాదించారు.

**1. ఆర్థికవృద్ధి - స్థిరత్వం:** ఉత్పాదకతను, పోటీతత్వాన్ని పెంచడం ద్వారా ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడం మొదటి కర్తవ్యం. ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితులను తట్టుకుని నిలబడేలా భారత ఆర్థిక వ్యవస్థలో స్థిరత్వాన్ని పెంపొందించడంపై ప్రభుత్వం దృష్టి సారించింది.

**2. సామర్థ్యాల పెంపు - ఆకాంక్షల నెరవేర్పు:** కేవలం సంక్షేమం మాత్రమే కాకుండా, ప్రజల నైపుణ్యాలను, సామర్థ్యాన్ని పెంపొందించడం ద్వారా వారిని దేశాభివృద్ధిలో బలమైన భాగస్వాములుగా మార్చడం రెండో కర్తవ్యం. ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ వారిని ప్రగతి పథంలో నడిపించడమే లక్ష్యం.

**3. సబ్ కా సాత్ - సబ్ కా వికాస్ :** ప్రతి కుటుంబం, ప్రతి ప్రాంతం, ప్రతి రంగానికి అవసరమైన వనరులు, సౌకర్యాలు సమానంగా అందేలా చూడటం మూడో కర్తవ్యం. దేశాభివృద్ధి ఫలాలు అట్టడుగు వర్గాలకు కూడా చేరాలన్నదే ఈ దార్శనికత ఉద్దేశం.

**గడిచిన 12 ఏళ్ల ప్రస్థానం:**

గత పుష్కర కాలంలో భారత ఆర్థిక గమనం అద్భుతమైన స్థిరత్వాన్ని, క్రమశిక్షణను ప్రదర్శించిందని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకున్న దూరదృష్టితో కూడిన నిర్ణయాలు, సంస్కరణల వల్ల దేశం సుమారు 7% వృద్ధి రేటును సాధించింది. ఇది పేదరిక నిర్మూలనలోనూ, ప్రజల జీవన ప్రమాణాలను పెంచడంలోనూ కీలక పాత్ర పోషించింది. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యంతో దేశీయఉత్పాదకతను పెంచడం, ఇంధన భద్రత సాధించడం ద్వారా ఇతర దేశాలపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గించగలిగామని ఆమె వెల్లడించారు.

## కీలక ప్రతిపాదనలు - రంగాల వారీగా :

ఈ బడ్జెట్‌లో ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడానికి మంత్రి ఆరు కీలక అంశాలపై ప్రతిపాదనలు చేశారు:

తయారీ రంగం: 7 వ్యూహాత్మక రంగాల్లో తయారీని విస్తరించడం, పాత పరిశ్రమలకు పునరుజ్జీవం పోయడం.

ఎంఎస్ఎంఈ : భవిష్యత్తులో ప్రపంచ స్థాయి పోటీని తట్టుకునేలా 'ఛాంపియన్ ఎంఎస్ఎంఈ'లను తయారు చేయడం.

**మౌలిక సదుపాయాలు - ఇంధన భద్రత :**

ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు భారీ ఊతం ఇవ్వడంతో పాటు, దీర్ఘకాలిక ఇంధన భద్రతపై దృష్టి.

నగరాల అభివృద్ధి: నగర ఆర్థిక ప్రాంతాలను అభివృద్ధి చేయడం.

### బడ్జెట్ కేటాయింపులు

**రవాణా రంగం - రూ.5,98,520 కోట్లు**
**రక్షణ రంగం - రూ.5,94,585 కోట్లు**
**గ్రామీణాభివృద్ధి - రూ.2,73,108 కోట్లు**
**హోంశాఖ - రూ.2,55,234 కోట్లు**
**వ్యవసాయం - రూ.1,62,671 కోట్లు**
**విద్యా రంగం - రూ.1,39,289 కోట్లు**
**ఇంధన రంగం - రూ.1,09,029 కోట్లు**
**ఆరోగ్య రంగం - రూ.1,04,599 కోట్లు**
**పట్టణాభివృద్ధి - రూ.85,522 కోట్లు**
**కామర్స్ అండ్ ఇండస్ట్రీ - రూ.70,296 కోట్లు**
**సోషల్ వెల్ఫేర్ - రూ.62,362 కోట్లు**
**సైంటిఫిక్ డెవలప్‌మెంట్ - రూ.55,756 కోట్లు**
**ట్యాక్స్ అడ్మినిస్ట్రేషన్ - రూ.45,500 కోట్లు**
**విదేశీ వ్యవహారాలు - రూ.22,119 కోట్లు**
**ఫైనాన్స్ - రూ.20,649**
**ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి - రూ.6,812 కోట్లు**



## సేవా రంగం - యువతకు బంగారు బాట :

వికసిత్ భారత్ లక్ష్య సాధనలో సేవా రంగం అత్యంత కీలకమని ప్రభుత్వం గుర్తించింది. "ఎడ్యుకేషన్ టు ఎంప్లాయిమెంట్" (చదువు నుండి ఉద్యోగం వైపు) విధానం ద్వారా యువతకు ఉపాధి కల్పించనున్నారు. ఇందుకోసం ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయనున్నారు. ఏఐ వంటి ఆధునిక సాంకేతికతలను ఉపయోగించుకుంటూ, 2047 నాటికి అంతర్జాతీయ సేవా రంగంలో భారత్ వాటాను 10 శాతానికి పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నారు.

## రైతులు - సామాజిక భద్రత:

రైతుల ఆదాయాన్ని పెంచేందుకు ఉత్పాదకత పెంపుతో పాటు వ్యాపార దృక్పథాన్ని ప్రోత్సహించనున్నారు. చిన్న, సన్నకారు రైతులపై ప్రత్యేక శ్రద్ధ వహించనున్నారు. అలాగే, దివ్యాంగులకు నాణ్యమైన సహాయక పరికరాలు, శిక్షణ అందించడం, బలహీన వర్గాలకు మానసిక ఆరోగ్య సేవలు, ట్రామా కేర్ అందుబాటులోకి తీసుకురావడం వంటిఅంశాలకు ప్రాధాన్యతనిచ్చారు. తూర్పు , ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి (పూర్వోదయ) ప్రత్యేక ప్రణాళికలు అమలు చేయనున్నారు. అంతర్జాతీయంగా వాణిజ్య యుద్ధాలు, సరఫరా గొలుసుల అంతరాయాలు ఉన్నప్పటికీ, భారత్ ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తోందని, ప్రపంచ మార్కెట్లతో లోతైన సంబంధాలను కొనసాగిస్తూనే స్వశక్తితో ఎదిగేందుకు ఈ బడ్జెట్ దోహద

# బడ్జెట్ 2026-27

పడుతుందని ఆర్థిక మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

## మూలధన వ్యయం పెంపు

ప్రస్తుత అభివృద్ధి వేగాన్ని కొనసాగించడానికి రాబోయే ఆర్థికసంవత్సరానికి మూలధన వ్యయాన్ని 9శాతం పెంచుతున్నారు. ఈ కేటాయింపులు రూ. 12.2 లక్షల కోట్లకు చేరతాయి. మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ఊపును కొనసాగించడం, ఆర్థిక వృద్ధికి తోడ్పాటు అందించడం దీని లక్ష్యం.

## వ్యవసాయానికి

కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ. 1,62,671 కోట్లు కేటాయించారు. కేంద్రం 'భారత్-విస్తార్ (వర్చువల్లీ ఇంటిగ్రేటెడ్ సిస్టమ్ టు యాక్సెస్ అగ్రికల్చరల్ రీసోర్సెస్)' అనే పేరుతో బహుళ భాషా కృత్రిమ మేధ టూల్ను ప్రకటించింది. దీనికోసం రూ. 150 కోట్లు కేటాయించింది. వ్యవసాయ ఉత్పాదకతను పెంచడానికి, రైతులకు సలహాలు అందించడానికి ఇది తోడ్పడుతుంది. ఈ టూల్ అగ్రిస్టాక్ పోర్టల్ లను, సాగు పద్ధతులపై ఐకార్ ప్యాకేజీని ఏఐ వ్యవస్థలతో అనుసంధానం చేస్తుంది. పండ్లు, కూరగాయల మిషన్‌ను క్రిషినోన్నతి యోజన కింద కలిపేసి రూ. 700 కోట్లు కేటాయించారు. మఖానా బోర్డు పేరును బీహార్, ఇతర రాష్ట్రాల్లో మఖానా అభివృద్ధి పథకంగా మార్చారు. దీనికి రూ. 90 కోట్లు కేటాయించారు. పీఎం-కిసాన్ కు రూ. 63,500 కోట్లు కేటాయించారు.

## కొత్త ఏఐ టూల్..

వ్యవసాయ విద్య, పరిశోధనకు రూ. 9,964 కోట్లు కేటాయించారు. ఇన్లాండ్ ఫిషరీల కోసం 500 రిజర్వాయర్లు, అమృత్ సరోవర్‌లను స్టార్టప్‌లు, మహిళా సంఘాలు, చేపల పెంపకందారుల ద్వారా పటిష్టం చేస్తారు. ప్రధానమంత్రి సంపదయోజనకు కేటాయింపులను రూ. 1,500 కోట్ల నుంచి 2,500 కోట్లకు పెంచారు. కోస్తా, కొండ ప్రాంతాల్లో అధిక వ్యయమయ్యే పంటలైన కొబ్బరి, గంధం, కోకో, జీడిపప్పు, బాదం, వాల్ నట్స్ సాగుకు రూ. 350 కోట్ల ప్రోత్సాహకాలను ప్రకటించారు. పేద, సన్నకారు రైతులకు వస్తున్న ఆదాయంలో దాదాపు 16 శాతం పశుసంపద నుంచి వస్తోందంటూ.. 20, 000 కంటే ఎక్కువ పశువైద్య నిపుణుల లభ్యతను పెంచడానికి రుణ-సంబంధిత మూలధన సబ్సిడీ పథకాన్ని బడ్జెట్ లో ప్రతిపాదించారు.





## బడ్జెట్ 2026-27

ఈ పథకం ప్రైవేట్ రంగంలో వెటర్నరీ, పారావెట్ (పారా–వెటర్నరీ) కళాశాలలు, వెటర్నరీ ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ కేంద్రాలు, బ్రీడింగ్ సౌకర్యాల స్థాపనకు తోడ్పడుతుంది. గత బడ్జెట్ లో ప్రకటించిన కాటన్ టెక్నాలజీ మిషన్, నేషనల్ మిషన్ ఫర్ హైబ్రిడ్ సీడ్స్‌కు ఈ బడ్జెట్‌లో కేటాయింపులు చేయలేదు. దీంతో ఈ పథకాలు ఇంకా ప్రారంభంకాలేదు.

### ఎర్త్ కారిడార్ల ఏర్పాటు

అరుదైన ఖనిజాలు..ఖనిజాల మైనింగ్, ప్రాసెసింగ్, పరిశోధన, తయారీని ప్రోత్సహించడానికి ఎర్త్ కారిడార్‌ల ఏర్పాటుకోసం ఖనిజాలు అధికంగా ఉండే ఒడిశా, కేరళ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలకు ప్రభుత్వం మద్దతు ఇస్తుంది. చైనా నుంచి అరుదైన ఖనిజాలను దిగుమతి చేసుకుంటున్న దేశాల్లో జపాన్, యూఎస్ మొదటి రెండు స్థానాల్లో ఉండగా, మనదేశం కూడా బీజింగ్ పై ఎక్కువగా ఆధారపడుతోంది. ఈ నేపథ్యంలో ఎర్త్ కారిడార్ల ఏర్పాటుకు కీలక నిర్ణయం తీసుకున్నారు.

### బయోఫార్మాకు రూ 10,000 కోట్లు

రాబోయే ఐదేళ్లలో బయోఫార్మారంగంలో రూ.10,000 కోట్లు పెట్టుబడులు పెడతారు. ఈ చర్య దేశ ఔషధ పరిశ్రమకు ఊతం ఇస్తుంది. ఈ పెట్టుబడులతో 3 కొత్త నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (నైపర్)తో బయోఫార్మా నెట్‌వర్క్ ఉంటుంది. ఇప్పటికే ఉన్న రీసెర్చ్ ఇన్ స్టిట్యూట్ లను అప్‌గ్రేడ్ చేయబడతాయి. ఇందులో భాగంగా 1000కి పైగా గుర్తింపు పొందిన ఇండియా క్లినికల్ ట్రయల్స్ సైట్ల నెట్‌వర్క్ ఆవిష్కృతం అవుతుంది.

### 7 హైస్పీడ్ రైల్ కారిడార్లు..

హైస్పీడ్ రైల్ కారిడార్లు రాబోతున్నాయి. దేశవ్యాప్తంగా కొత్తగా 7 కారిడార్లు నిర్మిస్తారు. ఈ కారిడార్లు ముంబై–పుణే, పుణే – హైదరాబాద్, హైదరాబాద్–చెన్నై, హైదరాబాద్– బెంగళూరు, చెన్నై – బెంగళూరు, ఢిల్లీ –వారణాసి, వారణాసి– సిలిగురిని కలుపుతాయి. పర్యావరణపరంగా స్థిరమైన ప్రయాణీకుల వ్యవస్థ అభివృద్ధికి ఇది తోడ్పడుతుంది.

### టెక్స్‌టైల్‌కు ప్రోత్సాహం

టెక్స్‌టైల్ రంగాన్ని పెంచడానికి ఐదు విభాగాలతో కూడిన ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్‌ను సీతారామన్ ప్రకటించారు. ఈ భాగాలలో నేషనల్ ఫైబర్ స్కీమ్, టెక్స్‌టైల్ ఎక్స్పాన్షన్ అండ్ ఎంప్లాయ్‌మెంట్ స్కీమ్, నేషనల్ హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ ప్రోగ్రామ్, టెక్స్–ఎకో ఇనిషియేటివ్, టెక్స్‌ప్రెస్ స్కిల్లింగ్ ఎకోసిస్టమ్ ను ఆధునికీరించడానికి సమర్థ్ 2.0 వంటివి ఉన్నాయి. అలాగే, టెక్స్‌టైల్ పార్కుల ఏర్పాటు, ఖాదీ, చేనేత, హస్తకళలను బలోపేతానికి మహాత్మా గాంధీ గ్రామ స్వరాజ్ పథకాన్ని కూడా ప్రతిపాదించారు. క్రీడా వస్తువులను భారత్ ను గ్లోబల్ హబ్ గా తీర్చిదిద్దే చొరవను కూడా నిర్మలమ్మ ప్రస్తావించారు.

### సెమీకండక్టర్ మిషన్ 2.0

ఎలక్ట్రానిక్ పరికరాలు, మెటీరియల్స్ ను ఉత్పత్తి చేయడానికి, ఫుల్‌స్టాక్ ఇండియన్ ఐపీని రూపొందించడానికి, సరఫరా గొలుసులను పటిష్టం చేయడానికి ఇండియా సెమీకండక్టర్ మిషన్ (ఐఎస్ఎం) 2.0ని ప్రారంభిస్తున్నారు. సాంకేతికత, నైపుణ్యం కలిగిన వర్క్ ఫోర్స్ ను అభివృద్ధి చేయడానికి, పరిశ్రమ నేతృత్వంలోని పరిశోధన, శిక్షణా కేంద్రాలపై కూడా దృష్టి పెడతాం. ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ స్కీమ్ కోసం ఖర్చును రూ.40,000 కోట్లకు పెంచుతున్నారు.

### సేవారంగం పునరుద్ధరణ

యువత ఆకాంక్షలను నెరవేర్చడానికి ప్రభుత్వం సేవల రంగానికి మరింత ప్రాధాన్యతనివ్వాలని నిర్ణయించింది. 2047 నాటికి వికసిత్ భారత్



లో సేవలు రంగం 10శాతం వాటాతో ప్రధాన చోదకశక్తిగా ఉండబోతున్నది. దీనికోసం కీలక ఏర్పాట్లు చేపట్టనున్నాం అని సీతారామన్ చెప్పారు. వీటిలో..

'ఎడ్యుకేషన్ టు ఎంప్లాయ్‌మెంట్ అండ్ ఎంటర్‌ప్రైజ్' స్టాండింగ్ కమిటీ.

అనుబంధ ఆరోగ్యనిపుణుల కోసం ఇప్పటికే ఉన్న సంస్థల అప్‌గ్రేడ్.

ప్రైవేట్ – ప్రభుత్వ రంగాలలో బలమైన సంరక్షణ పర్యావరణ వ్యవస్థను నిర్మించడం, వృద్ధాప్య, అనుబంధ సంరక్షణ సేవలను కవర్ చేయడం.

ఐదు ప్రాంతీయ వైద్య కేంద్రాల ఏర్పాటులో రాష్ట్రాలకు మద్దతుగా ప్రత్యేక పథకం.

కొత్తగా మూడు ఆల్ ఇండియా ఆయుర్వేద ఇన్‌స్టిట్యూట్‌ల ఏర్పాటు.

20,000 వేలకుపైగా పశువైద్య నిపుణులను సిద్ధం చేయడం వంటివి ఉంటాయన్నారు.

## ఛాంపియన్ ఎంఎస్ఎంఈలకు త్రిముఖ వ్యూహం

మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్ ప్రైజెస్ (ఎంఎస్ఎంఈ)లు ఆర్థిక వృద్ధికి కీలకమైన ఇంజన్. అందుకే ఎంఎస్ఎంఈలను ఛాంపియన్ లుగా తీర్చిదిద్దేందుకు ఈ బడ్జెట్ త్రిముఖ విధానాన్ని అవలంబించింది. దేశంలోని ఎంఎస్ఎంఈల వృద్ధికి చేయూతనిచ్చేందుకు రూ.10వేల కోట్లను గ్రోత్ ఫండ్ రూపంలో సమకూర్చనున్నారు. ఇందులో ఈక్విటీ మద్దతు కూడా ఉంది. ఆర్థిక ఒత్తిళ్లు, కాలం చెల్లిన టెక్నాలజీలతో బలహీనపడిన కంపెనీలకు ఈచొరవ సరికొత్త ఊపునిస్తుంది. మైక్రో ఎంటర్ ప్రైజెస్‌కు మద్దతును కొనసాగించడానికి, రిస్క్ క్యాపిటల్ కి వారి యాక్సెస్‌ను కొనసాగించడానికి 2021లో రూ.2,000 కోట్లతో ఏర్పాటు చేసిన సెల్ఫ్-రిలయంట్ ఇండియా ఫండ్ కు టాప్ అప్‌ను కూడా ప్రతిపాదించారు.. ఐసీఏఐ, ఐసీఎస్ఐ, ఐసీఎంఏఐ, సంస్థలకు స్వల్పకాలిక, మాడ్యులర్ కోర్సులు, 'కార్పొరేట్ మిత్రల' కేడర్ అభివృద్ధి చేయడానికి ఆచరణాత్మక సాధనాలను రూపొందించడానికి ప్రభుత్వం చేయూతిస్తుంది. ప్రత్యేకించి టైర్-2,



# బడ్జెట్ 2026-27

టైర్-3 పట్టణాలలో ఈ సంస్థలు నిపుణులైన మానవ వనరుల కొరతను తీర్చగలవు.

## ఏప్రిల్ 1నుంచి కొత్త ఐటీ చట్టం

జూలై 2024లో కేంద్ర ప్రభుత్వం పాత ఆదాయపు పన్నునిబంధనలను సమీక్షించడం ప్రారంభించిందని సీతారామన్ చెప్పారు. కొత్త ఆదాయపు పన్ను చట్టం ఏప్రిల్ 1, 2026 నుండి అమలులోకి వస్తుందన్నారు. సరళీకృత కొత్తపన్ను నియమాలు త్వరలో ప్రకటిస్తామని, ప్రజలే నేరుగా రిటర్నులు దాఖలుచేసేలా ఫారమ్‌లు పునఃరూపకల్పన చేసినట్లు వివరించారు.

## క్లౌడ్ సంస్థలకు ట్యాక్స్ హాలిడే

దేశంలోని డేటా సెంటర్లద్వారా ప్రపంచవ్యాప్తంగా క్లౌడ్ సేవలను అందించే విదేశీ కంపెనీలకు 2047 వరకు ట్యాక్స్ హాలిడేని సీతారామన్ ప్రతిపాదించారు. సంబంధించిన సంస్థలకు కొన్ని షరతులకు లోబడి ట్యాక్స్ హాలిడే పొడిగించబడుతుంది అనిచెప్పారు. పన్ను విరామాలను పొందేందుకు, కంపెనీలు భారతీయ వినియోగదారులకు భారతీయ పునఃవిక్రేతసంస్థ ద్వారా సేవలను అందించాల్సి ఉంటుందని స్పష్టంచేశారు.

## షేర్ల బైబ్యాక్‌పై పన్ను..

క్యాపిటల్ గెయిన్స్ మాదిరిగా ఇకపై కంపెనీలు చేపట్టే షేర్ల బైబ్యాక్ కు పన్నులు విధించాలని కేంద్రం నిర్ణయించింది. మైనారిటీ షేర్‌హోల్డర్ల ప్రయోజనాల దృష్ట్యా బైబ్యాక్ రాబడిని క్యాపిటల్ గెయిన్స్ గా పరిగణిస్తారు. ఈ పన్ను కార్పొరేట్ ప్రమోటర్లకు 22శాతం, నాన్-కార్పొరేట్ ప్రమోటర్లకు 30శాతంగా ఉంటుంది.

## ఎస్టీటీ పెంపు..

స్టాక్‌మార్కెట్ ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో విధించే సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ ట్యాక్స్‌ను (ఎస్టీటీ) ఈ బడ్జెట్‌లో పెంచారు. ఫ్యూచర్స్ లావాదేవీలపై 0.02శాతం నుండి 0.05శాతానికి, ఆప్షన్స్ లావాదేవీలపై 0.01శాతం నుండి 0.15 శాతానికి ఎస్టీటీ పెంచాలని ప్రతిపాదించారు.

## ఈజ్ ఆఫ్ డూయింగ్.. ఈజ్ ఆఫ్ లివింగ్..

ఎన్ఆర్ఐలు పోర్ట్‌ఫోలియో ఇన్వెస్ట్‌మెంట్ స్కీమ్ (పీఐఎస్) ద్వారా లిస్టెడ్ కంపెనీల ఈక్విటీ సాధనాల్లో పెట్టుబడికి లైన్ క్లియర్.

విదేశీ టూర్లపై టీసీఎస్ రేటును 2శాతానికి తగ్గింపు.

లిబరలైజ్డ్ రెమిటెన్స్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) కింద వైద్య అవసరాల కోసం, విద్యకోసం టీసీఎస్ ను 5శాతం నుంచి 2 శాతానికి తగ్గించారు.

ఐటీ రిటర్న్‌ల సవరణకు గడువు పొడిగింపు. ఈ సమయం డిసెంబర్ 31 నుంచి మార్చి 31కి మార్పు. అయితే ఇందుకు నామమాత్రపు రుసుము చెల్లించాల్సి ఉంటుంది.

నిజాయితీ కలిగిన పన్ను చెల్లింపుదారులు ఇకపై వివాదాల పరిష్కారానికి పెనాల్టీలకు బదులుగా అదనపు మొత్తం చెల్లించడం ద్వారా కేసులను ముగించవచ్చు.

# కేంద్ర బడ్జెట్ 2026-27లో ఏపీకి కేటాయింపులు

**భారతదేశాన్ని 2047 నాటికి 'వికసిత్ భారత్' (అభివృద్ధి చెందిన దేశం)గా తీర్చిదిద్దాలనే మహత్తర లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక ఆర్థిక నివేదిక, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ఒక బృహత్తర ప్రణాళికగా నిలుస్తోంది. కేవలం ఆర్థిక గణాంకాలకే పరిమితం కాకుండా, సామాన్యుడి జీవితంలో గుణాత్మక మార్పును ఆకాంక్షిస్తూ రూపొందించిన ఈ బడ్జెట్, ఏపీ ప్రజలకు అనేక వరాలను కురిపించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్, రాష్ట్రంలోని రైతులు, యువత, మహిళలు, మత్స్యకారులు, పారిశ్రామికవేత్తలకు భరోసా కల్పిస్తోంది.**



## బడ్జెట్ 2026-27

### పోలవరంకు నిధులు :

పోలవరం జాతీయ ప్రాజెక్టు పనులను వేగవంతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో కీలక కేటాయింపులు చేసింది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.3,320 కోట్లు కేటాయించగా, ప్రాజెక్టు తొలి దశ (41.15 మీటర్ల ఎత్తు) పూర్తి చేయడానికి అవసరమైన రూ.12,157 కోట్లలో.. తాజా కేటాయింపులతో కలిపి ఇప్పటి వరకు రూ.11,850 కోట్లు సమకూరినట్లయింది. దీంతో తొలి దశకు కేంద్రం ఇంకా ఇవ్వాల్సిన మొత్తం కేవలం రూ.306 కోట్లు మాత్రమే. ఈ నిధులను కేంద్రం రాష్ట్రానికి అప్పు రూపంలో ఇస్తూ, చేసిన ఖర్చును జలవనరుల శాఖ ద్వారా రీయింబర్స్ చేస్తోంది. 2024-25లో రూ.5,512 కోట్లు కేటాయించగా, 2025-26లో రూ.5,936 కోట్లు ప్రతిపాదించారు. అయితే, రాష్ట్ర అవసరాలు, నిధుల వినియోగాన్ని బట్టి ఈమొత్తాన్ని రూ.3,017.40 కోట్లకు కుదించారు. ఇందులో ప్రస్తుతం రూ.1,500 కోట్లు విడుదల చేసి, అవి ఖర్చయ్యాక మరో విడత నిధులు ఇవ్వనున్నారు. అడ్వాన్సుగా ఇచ్చిన నిధుల్లో రాష్ట్రం రూ.4,318.96 కోట్లు (80%) ఖర్చు చేయడంతో, మిగిలిన నిధుల విడుదలకు ప్రతిపాదనలుపంపారు. ఇప్పటివరకు పోలవరంపై మొత్తం ఖర్చు రూ.26,236.18 కోట్లు కాగా, జాతీయహోదా వచ్చాక కేంద్రం రూ.21,505.



47 కోట్లు వెచ్చించింది.

### అమరావతి రాజధానికి నిధులు :

రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌కు ఒక ప్రపంచస్థాయి రాజధాని అవసరం ఎంతైనా ఉంది. ఈ ఆకాంక్షను నెరవేరుస్తూ, గతంలో ప్రకటించిన రూ. 15,000 కోట్లకు అదనంగా, ఈ బడ్జెట్‌లో మరో రూ. 1,561 కోట్లు కేటాయించారు. ఈ నిధులతో రోడ్లు, సచివాలయం, హైకోర్టు వంటి శాశ్వత భవనాల నిర్మాణం వేగవంతం అవుతుంది. రాజధాని నిర్మాణం పూర్తయితే, అక్కడ పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తారు. ఇది రాష్ట్ర జీఎస్టీ వసూళ్లను పెంచడమే కాకుండా, సేవా రంగాన్ని



విస్తృతం చేస్తుంది.

### రైల్వే - రవాణా సౌకర్యాలు

రైల్వే బడ్జెట్‌లో రాష్ట్రానికి రూ.10,134 కోట్లు కేటాయించారు. గత బడ్జెట్‌తో పోలిస్తే ఇది రూ.717 కోట్లు అదనం. ప్రస్తుతం రాష్ట్రంలో రూ.92,649 కోట్ల విలువైన పనులు జరుగుతున్నాయి. 2014 నుంచి రాష్ట్రంలో కొత్తగా 1,700 కి.మీ.రైల్వే ట్రాక్‌ను కొత్తగా నిర్మించారు. 73 రైల్వేస్టేషన్లను రూ.3,418 కోట్ల ఖర్చుతో అమృత్‌స్టేషన్ కింద అభివృద్ధిచేస్తున్నారు. రూ.2014 నుంచి 1,949 కి.మీ.లైన్లను విద్యుదీకరించారు. 805 ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు నిర్మించారు. 8 జతల వందేభారత్ రైళ్లు, 8 జతల అమృత్‌భారత్ రైళ్లు నడుస్తున్నాయి. ఇక ఈ బడ్జెట్‌లో ప్రకటించిన మూడు ప్రధాన హైస్పీడ్ రైల్వే కారిడార్లు (హైదరాబాద్ - అమరావతి - చెన్నై, హైదరాబాద్ - బెంగళూరు, చెన్నై - బెంగ ళూరు) రాష్ట్రం మీదుగా వెళ్తుండటం విశేషం. మొత్తం 1,671 కిలోమీటర్ల పొడవున్న ఈ కారిడార్లలో 51 శాతం (857 కి.మీ.) రైల్వే లైన్ ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే నిర్మితం కానుంది. ఇది ఏపీ భౌగోళిక ప్రాముఖ్యతకు నిదర్శనం. అమరావతి కనెక్టివిటీ: హైదరాబాద్-అమరావతి-చెన్నై కారిడార్ ద్వారా రాజధాని అమరావతికి అంతర్జాతీయ స్థాయి అనుసంధానం లభి

స్తుంది. దాచేపల్లి, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి వంటి నగరాలు ఈ నెట్‌వర్క్‌లో భాగం కానున్నాయి. పర్యావరణ హితం కోసం మంజూరు చేసిన ఎలక్ట్రిక్ బస్సుల్లో సుమారు 900 బస్సులు ఏపీకి రావడం ప్రజా రవాణాను




మెరుగుపరుస్తుంది.

### అరుదైన ఖనిజాల వెలికితీత:

ఆంధ్రప్రదేశ్, ఒడిశా, జార్ఖండ్ రాష్ట్రాల్లో ప్రత్యేక ఖనిజ కారిడార్లను ఏర్పాటు చేయనున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఈ నిర్ణయం ఆంధ్రప్రదేశ్ లోని ఉత్తరాంధ్ర, కోస్తా, జిల్లాలు, రాయలసీమ, ప్రాంతాలకు ఎంతో మేలు కలుగుతుంది. ఈ ప్రాంతాలు భౌగోళికంగా ఖనిజ సంపదకు నిలయం. 211 మిలియన్ టన్నుల బీచ్‌శాండ్ ఉంది., మోనజైట్, ఇలిమినైట్, రైటైల్, గార్నెట్, సిలిమనైట్, జిర్కాన్, బాక్సైట్, గ్రాఫైట్ వంటి అరుదైన ఖనిజాలున్నాయి. వీటి వెలికితీతకు కారిడార్ ఏర్పాటు చేయడం వల్ల ఆ ప్రాంతంలో పారిశ్రామిక కార్యకలాపాలు ఊపందుకుంటాయి. ఎలక్ట్రానిక్స్, రక్షణ రంగం, ఆధునిక బ్యాటరీల తయారీలో ఈ ఖనిజాలు అత్యంత కీలకం. వీటి వెలికితీతవల్ల స్థానికంగా మైనింగ్, ప్రాసెసింగ్ పరిశ్రమలు ఏర్పడి, రాయలసీమ జిల్లాల ఆర్థిక ముఖచిత్రం మారుతుంది. ఇది ఆ ప్రాంత వెనుకబాటుతనాన్ని పారద్రోలి, సంపద సృష్టికి దోహదపడుతుంది.

### భవిష్యత్ టెక్నాలజీకి కేంద్రంగా ఏపీ

కేవలం మౌలిక వసతులే కాకుండా, భవిష్యత్ తరాలకు అవసరమైన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునేలా కేంద్రం ఏపీని తీర్చిదిద్దుతోంది. రూ. 40,000 కోట్లతో కేంద్రం ప్రతిపాదించిన 'ఇండియా సెమీకండక్టర్ మిషన్ 2.0' లో భాగంగా ఏపీకి భారీ లబ్ధి చేకూరనుంది. కర్నూలు, తిరుపతిలో చిప్స్ తయారీ, అడ్వాన్స్‌డ్ ప్యాకేజింగ్ పరిశ్రమల ఏర్పాటుకు కేంద్రం సహకారం అందించనుంది. కర్నూలు జిల్లా ఓర్వకల్లులో రూ. 14,000 కోట్ల పెట్టుబడితో 'సిలికాన్ కార్బైడ్ సెమీకండక్టర్' తయారీ పరిశ్రమ ఏర్పాటుకు ఇప్పటికే ఒప్పందం కుదిరింది.



రాబోయే రోజుల్లో ఏపీలో సెమీకండక్టర్ తయారీ చేపట్టే మరిన్ని పరిశ్రమలకు కేంద్రం నుండి ప్రోత్సాహకాలు అందే అవకాశం ఉంది. ఇది ఏపీని 'సిలికాన్ ఆంధ్ర'గా మార్చే దిశగా వేస్తున్న బలమైన అడుగు. సాఫ్ట్‌వేర్ రంగంతో పాటు హార్డ్‌వేర్ తయారీ రంగంలోనూ ఏపీని అగ్రగామిగా నిలబెట్టాలన్నది మోదీ ప్రభుత్వ సంకల్పం. పారిశ్రామిక రంగానికి పునరుజ్జీవం కార్యక్రమం ద్వారా వచ్చే నిధులు విశాఖపట్నం-చెన్నై, బెంగళూరు-చెన్నై కారిడార్ల పరిధిలోని ఎంఎస్ఎంఈలకు లబ్ధిని చేకూర్చి నిరుద్యోగులకు ఉపాధిని





కల్పిస్తాయి.

### డేటా సెంటర్లకు ప్రోత్సాహం :

విశాఖపట్నంలో కృత్రిమ మేధ ఆధారిత డేటా సెంటర్ల ఏర్పాటుకు బడ్జెట్ పెద్దపీట వేసింది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ద్వారా వచ్చే డేటా సెంటర్లకు 2047 వరకు పన్నులు వేయకపోవడం అనేది ఒక విప్లవాత్మక నిర్ణయం. ఈ దీర్ఘకాలిక పన్ను మినహాయింపు కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న టెక్ దిగ్గజాలు విశాఖపట్నం వైపు చూస్తాయి. డేటా సెంటర్ల ఏర్పాటు వల్ల కేవలం భవనాలు మాత్రమే రావు, వాటి నిర్వహణకు అవసరమైన అధిక నైపుణ్యం కలిగిన మానవ వనరుల అవసరం ఏర్పడుతుంది. ఇది స్థానిక ఇంజనీరింగ్ యువతకు భారీ ఎత్తున ఉపాధి అవకాశాలను కల్పిస్తుంది. విశాఖపట్నం త్వరలోనే సిలికాన్ వ్యాలీ తరహాలో ఒక ఐటీ హబ్‌గా మారడానికి ఈ నిర్ణయం దోహదపడుతుంది.

### అన్నదాతకు అండగా..

సౌరశక్తిద్వారా రైతులకు ఉచిత విద్యుత్ అందించే లక్ష్యంతో ప్రవేశపెట్టిన పీఎం కుసుమ్, పీఎం సూర్యఘర్ పథకాల ద్వారా రాష్ట్ర రైతులకు మేలు జరగనుంది. కుసుమ్ పథకంలో 3 లక్షల వ్యవసాయ కనెక్షన్లు, సూర్యఘర్ పథకంలో 2 లక్షల కనెక్షన్లు అదనంగా వస్తాయని అంచనా వేస్తున్నారు. ఏపీ సహజ వ్యవసాయ సాగు ప్రాజెక్టు కోసం జీఐడీఈ నుంచి రూ. 155.32 కోట్లు కేటాయించారు. ఇది రసాయన రహిత వ్యవసాయాన్ని ప్రోత్సహించి, ప్రజారోగ్యాన్ని కాపాడటానికి దోహదపడుతుంది. అధిక విలువ కలిగిన పంటల సాగును ప్రోత్సహించడంలో భాగంగా



రాష్ట్రంలో సాగయ్యే కొబ్బరి, కోకో, జీడిమామిడి వంటి ఉద్యాన పంటలకు కేంద్రం ఆర్థిక సాయం అందించనుంది. ఇది కోస్తా జిల్లాల రైతులకు ఎంతో ఊరటనిస్తుంది. బడ్జెట్‌లో మత్స్యకారుల కోసం ప్రకటించిన 'మార్కెట్ లింకేజి' పథకం వారి జీవితాల్లో వెలుగులు నింపనుంది.

గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడానికి గ్రామీణ రహదారుల ప్రాజెక్టుకు ఏఐఐబీ నుంచి రూ. 500.99 కోట్లు కేటాయించారు.

'పూర్వోదయ' పథకంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగానికి ఊతం లభించింది. అరకు లోయలో ట్రెక్కింగ్, హైకింగ్ వంటి సాహస క్రీడలను ప్రోత్సహించడం, పులికాట్ సరస్సును పక్షుల సంరక్షణ కేంద్రంగా తీర్చిదిద్దడం వల్ల పర్యాటకుల తాకిడి పెరుగుతుంది.

### విద్యా, పారిశ్రామిక మౌలిక వసతులు

యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉన్నత విద్యను అందించే సంస్థలకు కేంద్రం బడ్జెట్‌లో నిధులు కేటాయించింది.

విశాఖ పెట్రో యూనివర్సిటీ: విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం ఎనర్జీకి పెట్రోలియంశాఖ రూ. 302 కోట్లు కేటాయించింది. గత సంవత్సరం కేటాయించిన రూ. 50 కోట్లతో పోలిస్తే ఇది చాలా రెట్లు అధికం. ఇది ఇంధన రంగంలో పరిశోధనలకు ఊతమిస్తుంది. రాష్ట్రంలోని స్వయం ప్రతిపత్తి సంస్థలకు ఆర్థిక సాయంలో భాగంగా గీతం యూనివర్సిటీకి రూ. 50 లక్షలు, వీఆర్ సిద్ధార్థ

## బడ్జెట్ 2026-27

ఇంజనీరింగ్ కాలేజీకి రూ. 12 లక్షలు కేటాయించారు. దేశవ్యాప్తంగా మెగా టెక్స్‌టైల్ పార్కుల ఏర్పాటులో భాగంగా రాష్ట్రం నుంచి ప్రతిపాదించిన ధర్మవరం, పిఠాపురం, మంగళగిరి పార్కుల ఏర్పాటుకు కేంద్ర ప్రోత్సాహకాలు అందనున్నాయి. ఇది చేనేత కార్మికులకు, వస్త్ర పరిశ్రమపై ఆధారపడిన వేలాదిమందికి జీవనోపాధిని మెరుగుపరుస్తుంది. మహిళా సాధికారతలో భాగంగా, క్లస్టర్ స్థాయిలో షీమార్ట్‌ల ఏర్పాటు ద్వారా రాష్ట్రంలో 670 పైగా మండలాల్లో ఒక్కోదానికి రూ. 20 లక్షల మేర కేంద్ర గ్రాంట్ అందనుంది.

సమగ్రంగా పరిశీలిస్తే, 2026-27 కేంద్ర బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ఒక "రోడ్ మ్యాప్"ను అందించింది. అటు వ్యవసాయాన్ని (పోలవరం, ప్రకృతి సాగు), ఇటు ఆధునిక సాంకేతికతను (డేటా సెంటర్లు, సెమీ కండక్టర్లు) సమతుల్యం చేస్తూ రూపొందించిన



ఈ బడ్జెట్, రాష్ట్ర ఆర్థిక పురోభివృద్ధికి దోహదపడుతుంది. మత్స్యకారులు, రైతులు, నిరుద్యోగులు, పారిశ్రామికవేత్తలు.. ఇలా ప్రతి ఒక్కరికీ ప్రయోజనం చేకూర్చేలా ఉన్న ఈ బడ్జెట్, 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా మార్చడానికి అవసరమైన ఇంధనాన్ని సమకూర్చిందని చెప్పవచ్చు. రాజకీయాలకు అతీతంగా, అభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒక్కరూ స్వాగతించదగ్గ కీలక పరిణామం ఇది.



# ఏపీ అభివృద్ధికి స్వర్ణయుగం - మాధవ్




ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో రూపొందించిన కేంద్ర బడ్జెట్ (2026–27) దేశాభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్‌కు కీలక పాత్ర కల్పించిందని భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పి.వి.ఎన్. మాధవ్ పేర్కొన్నారు. విశాఖపట్నంలోని 'హైటెక్ ఏఐ హబ్' మొదలుకొని ధర్మవరం 'చేనేత మగ్గాల' వరకు రాష్ట్రంలోని అన్ని వర్గాలకు ఈ బడ్జెట్ ప్రయోజనం చేకూరుస్తుందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. విశాఖపట్నంలో భాజపా జిల్లా అధ్యక్షులు ఎం.ఎం.ఎన్. పరశురామరాజు అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో పి.వి.ఎన్. మాధవ్ ముఖ్య అతిథిగా పాల్గొని బడ్జెట్ కేటాయింపులపై విశ్లేషించారు. రాష్ట్ర మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్రం గట్టి మద్దతు ప్రకటించిందని మాధవ్ తెలిపారు. అమరావతి అభివృద్ధికి: రూ. 1,128.91 కోట్లు. రాజధాని ప్రాంత సమగ్ర పట్టణాభివృద్ధికి: రూ. 432.09 కోట్లు. గ్రామీణ రహదారులు: రూ. 500.99 కోట్లు. పట్టణ తాగునీరు, మురుగునీటి నిర్వహణ: రూ. 800 కోట్లు. రోడ్లు, వంతెనల పునర్నిర్మాణం: రూ. 350 కోట్లు కేటాయించినట్లు చెప్పారు.

## బడ్జెట్ 2026-27

రాష్ట్ర జల భద్రతకు అత్యంత ప్రాధాన్యత నిస్తూ, పోలవరం ప్రాజెక్టుకు సవరించిన అంచనాల ప్రకారం రూ. 3,320 కోట్లు కేటాయించారు. కనీస నీటి మట్టం 41.15 మీటర్ల వరకు నీటి నిల్వను సాధించే దిశగా ఈ నిధులు ఉపయోగపడతాయని తెలిపారు.

అరుదైన ఖనిజ కారిడార్లకు ఆమోదం లభించడంతో రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు, నైపుణ్యాధారిత ఉద్యోగాలు పెరుగుతాయి. ఇంటిగ్రేటెడ్ ఈస్ట్ కోస్ట్ ఇండస్ట్రియల్ కారిడార్ కింద రాష్ట్రానికి 4,000 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించారు. హైదరాబాద్–బెంగళూరు, హైదరాబాద్–చెన్నై, చెన్నై–బెంగళూరు హైస్పీడ్ రైలు మార్గాలతో ఏపీని దక్షిణ భారత దేశంలో కీలక రవాణా కేంద్రంగా నిలబెట్టనున్నారు.

కొబ్బరి, కోకో, జీడిమామిడి పంటలను 2030 నాటికి అంతర్జాతీయ బ్రాండ్లుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక వ్యూహం రూపొందించారు. దీనివల్ల కోనసీమ, ఉద్దానం రైతులకు మేలు జరుగుతుంది. అరకు లోయలో 'ట్రెక్కింగ్ ట్రైల్స్', పులికాట్ సరస్సులో 'పక్షి పరిశీలన' కేంద్రాల ఏర్పాటుతో ఏపీని అంతర్జాతీయ పర్యాటక గమ్యస్థానంగా మార్చనున్నారు. ఇప్పటికే అగ్రస్థానంలో ఉన్న ఏపీలోని 14.87 లక్షల మంది 'లఖ్పతి దీదీ'లకు అండగా కమ్యూనిటీ ఆధారిత మార్ట్‌లను ఏర్పాటు చేయనున్నారు. ఎంఎస్ఎంఈ గ్రోత్ ఫండ్, చేనేత కేంద్రాల ఆధునీకరణ, మత్స్యకార రంగానికి సుంకం మినహాయింపులు ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. పన్ను మినహాయింపుల ద్వారా ఐటీ రంగానికి ఊతం లభించనుంది. ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ ప్రాంతాల సమతుల్య అభివృద్ధే లక్ష్యంగా ఈ బడ్జెట్ ఉందని, కేంద్ర ప్రభుత్వ నిబద్ధతకు ఇది నిదర్శనమని మాధవ్ స్పష్టం చేశారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి సుజాత రాజ్, కోశాధికారి ఎం. నాగేంద్ర, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుద్ధ లక్ష్మీనారాయణ, అధికార ప్రతినిధి సుహాసిని ఆనంద్, మీడియా ప్యానలిస్ట్ చక్రవర్తి, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ వెన్నా శ్రీరామమూర్తి, ఎస్. దానేశ్, రాకేష్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తుకు రోడ్‌మ్యాప్ ప్రధాని నరేంద్ర మోదీ



## బడ్జెట్ 2026-27

కేంద్ర బడ్జెట్ భవిష్యత్తుకు రోడ్‌మ్యాప్‌గా నిలుస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 2047 కల్లా అభివృద్ధి చెందిన దేశంగా మారేందుకు భారత్‌కు ఈ బడ్జెటు రెక్కలు తొడుగుతుందని ఆయన స్పష్టం చేశారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థతోనే భారత్‌లోని 140 కోట్ల మంది పౌరులు సంతృప్తి చెందడం లేదనీ, త్వరలో ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారాలని దేశ ప్రజలు దృఢంగా తీర్మానించుకొన్నారనీ ఆయన స్పష్టంచేశారు. ఇది లక్షలాది భారతీయుల ఉమ్మడి సంకల్పమని ఆయన అన్నారు. భారత్ ఇటీవల కుదుర్చుకున్న ప్రధాన వాణిజ్య ఒప్పందాల లక్ష్యం దేశ యువతకూ, చిన్న మధ్యతరహా వాణిజ్య సంస్థలకూ గరిష్ఠ ప్రయోజనాల్ని అందించాలన్నదేననీ, ఆ దిశగా ముందు ముందుకు సాగిపోవడానికి ఈ బడ్జెటులో ముఖ్యనిర్ణయాలు తీసుకొన్నారనీ ఆయన వివరించారు. మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ ఉద్యమాలకు మరింత జోరును అందించడానికి బడ్జెటు రాజమార్గాన్ని పరిచిందని శ్రీ మోదీ స్పష్టం చేశారు. గొప్పగా రాణించడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్న రంగాలకు ఇదివరకు ఎన్నడూ ఎరుగనంత మద్దతును ఇవ్వడమైందనీ, వాటిలో బయోఫార్మా శక్తి మిషన్, సెమీకండక్టర్ మిషన్ 2.0లతో పాటు ఎలక్ట్రానిక్ కాంపొనెంట్ మాన్యుఫాక్చరింగ్ స్కీము, రేర్ ఎర్త్ కారిడార్‌కు రూపకల్పన, కీలక ఖనిజాల రంగాన్ని పటిష్ఠం చేయడం, వస్త్రరంగంలో కొత్త పథకాలు, ఉన్నత సాంకేతికతను కలిగి ఉండే సాధనాల తయారీకి ప్రోత్సాహాన్ని ఇవ్వడం, దేశ వర్తమాన, భావికాల అవసరాలను తీర్చగలిగేలా మెరికల్లాంటి సూక్ష్మ, చిన్న, మధ్యతరహా వాణిజ్య సంస్థలను తీర్చిదిద్దడంవంటివి కొన్ననీ శ్రీ మోదీ వివరించారు. చిన్న, కుటీర పరిశ్రమలు సహా ఎమ్ఎస్ఎమ్ఈలకు అందిస్తున్న మద్దతుతో ఆయా సంస్థలు స్థానిక అవసరాలను తీర్చడమే కాక ప్రపంచ దేశాలతో సై అంటే సై అని పోటీ పడగల స్తోమతను సమ కూరుస్తాయని ప్రధాన మంత్రి వర్ణించారు. మౌలిక సదుపాయాల కల్పనను బలపరిచేందుకు బడ్జెటులో అనేక ప్రధాన నిర్ణయాలు ఉన్నాయని కూడా శ్రీ మోదీ తెలిపారు. వాటిలో అచ్చంగా సరుకుల రవాణాకే కేటాయించిన కారిడార్, దేశవ్యాప్తంగా జలమార్గాల విస్తరణ, హై-స్పీడ్ రైల్ కారిడార్, 2వ అంచె 3వ అంచె నగరాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధతో పాటు నగరాలకు బలమైన ఆర్థిక పునాదిని వేసే దృష్టితో మ్యునిసిపల్ బాండ్లను ప్రోత్సహించడం వంటి నిర్ణయాలు కలిసి ఉన్నాయన్నారు. ఈ చర్యలన్నీ వికసిత్ భారత్ దిశగా పయనాన్ని వేగవంతం చేసే వేనని ఆయన ఉద్ఘాటించారు. ఏ దేశానికైనా ఆ దేశ పౌరులే అతి గొప్ప పెట్టుబడి వనరు అని ప్రధానమంత్రి వర్ణించారు. ఇటీవల కొన్నేళ్లుగా ప్రభుత్వం, పౌరుల సామర్థ్యాలను పెంపొందించడానికి ఇదివరకు ఎప్పుడూ లేనంత స్థాయిలో పెట్టుబడులు పెట్టిందని ఆయన గుర్తుచేశారు. ఇది యువజనులకు శక్తినిచ్చే బడ్జెటన్న కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ మాటల్ని ప్రధాని శ్రీ మోదీ పునరుద్ఘాటిస్తూ, బడ్జెటులో పొందుపరిచిన ప్రతిపాదనలు వివిధ రంగాల్లో నాయకుల్నీ, నూతన ఆవిష్కర్తల్నీ, సృజనకారుల్నీ తీర్చిదిద్దుతాయని స్పష్టం చేశారు. వైద్య కూడళ్లు, ఆరోగ్యరంగ సంబంధిత వృత్తినిపుణులకు తోడ్పాటు, సృజన ప్రధాన ఆర్థిక వ్యవస్థకు ప్రోత్సాహాన్ని ఇవ్వడం, గేమింగ్, పర్యటన రంగాలతో పాటు ఖేలో ఇండియాకు దన్నుగా నిలవడం.. ఇవన్నీ యువతీ–యువకులకు కొత్త కొత్త అవకాశాల్ని అందిస్తాయని ఆయన తెలిపారు. భారత్‌ను ప్రపంచానికి డేటా సెంటర్ కూడలిగా నిలబెట్టడానికి ఒక ప్రధానమైన పన్ను రాయితీని ప్రకటించిన సంగతిని ప్రధాని ప్రస్తావించారు. స్వయంసహాయ బృందాలతో 10 కోట్ల మంది కన్నా ఎక్కువ మంది మహిళలు కలిసి పనిచేస్తున్నారని శ్రీ మోదీ చెబుతూ, మహిళల నాయక త్వంలో మహిళలే నిర్వహించే స్వయంసహాయ బృందాలను ప్రధానంగా దృష్టిలో పెట్టుకొని ఒక ఆధునిక అనుబంధ విస్తారిత వ్యవస్థను నిర్మించడానికి బడ్జెటులో పెద్దపీట వేసినట్లు వివరించారు. ప్రతి ఒక్క జిల్లాలోనూ బాలికల కోసం కొత్త హాస్టళ్లను నిర్మించడానికి ఉద్దేశించిన ఒక ఉద్యమం.. విద్యను మరింత మందికి అందుబాటులోకి తీసుకువస్తుందని ఆయన వెల్లడించారు. వ్యవసాయం, పాడి రంగం, చేపల పెంపకం ప్రభుత్వ అగ్రప్రాధాన్య రంగాలని ప్రధాన మంత్రి స్పష్టం

## ముందుచూపు బడ్జెట్ : చంద్రబాబు



2026–27 కేంద్ర బడ్జెట్‌పై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ "సమతుల్యమైనది", "ముందుచూపుతో కూడినది" అని ఆయన అభివర్ణించారు. ప్రధాని మోదీ "వికసిత్ భారత్" (అభివృద్ధి చెందిన భారత్) లక్ష్యానికి ఇది బాటలు వేస్తుందని పేర్కొన్నారు. బడ్జెట్‌లో ప్రతిపాదించిన మూడు హైస్పీడ్ రైల్ కారిడార్లు (హైదరాబాద్–బెంగళూరు, హైదరాబాద్–చెన్నై, బెంగళూరు–చెన్నై) ఆంధ్రప్రదేశ్ మీదుగా వెళ్తాయని, దీనివల్ల అమరావతి, తిరుపతి, పలమనేరు, చిత్తూరు ప్రాంతాలకు మేలు జరుగుతుందని తెలిపారు. డేటా సెంటర్లకు 2047 వరకు పన్ను మినహాయింపు ఇవ్వడాన్ని స్వాగతించారు. ఇది విశాఖపట్నంలో గూగుల్ వంటి సంస్థల ఏర్పాటుకు, వైజాగ్ డేటా సెంటర్ హబ్‌గా మారడానికి దోహదపడుతుందని చెప్పారు. కొబ్బరి, జీడిమామిడి, కోకో వంటి పంటల సాగుకు బడ్జెట్‌లో ప్రత్యేక ప్రోత్సాహకాలు ప్రకటించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇది కోనసీమ, ఉత్తరాంధ్ర రైతులకు లాభదాయకమని పేర్కొన్నారు. అరుదైన ఖనిజాల వెలికితీతకు ప్రత్యేక కారిడార్ ఏర్పాటు చేయడం వల్ల, రాష్ట్రంలోని సముద్ర తీర ప్రాంతాల్లో లభించే ఖనిజాలకు ప్రాధాన్యత పెరుగుతుందని తెలిపారు. లాజిస్టిక్స్ రంగానికి ఊతమిచ్చేలా ఈస్ట్ కోస్ట్ కారిడార్ అభివృద్ధి ఉంటుందని, ఇది రాష్ట్ర నౌకాశ్రయాల అనుసంధానానికి ఉపయోగపడుతుందని వివరించారు. బడ్జెట్ పేదలు, మహిళలు, యువత, రైతుల సాధికారతకు పెద్దపీట వేసిందని కొనియాడారు.

## ఏపీ అభివృద్ధికి ఊతం : పవన్‌కల్యాణ్

'వికసిత్ భారత్ లక్ష్యాలు సాధించేలా కేంద్ర బడ్జెట్ ఉంది. యువశక్తిని మేల్కొల్పి, ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకుని మౌలిక ప్రగతికి బాటలు



వేస్తూ 2047 నాటికి భారత్‌ను ప్రబల ఆర్థికశక్తిగా నిలపాలన్న ప్రధాని మోదీ సంకల్పం ఈ బడ్జెట్‌లో కనిపిస్తోంది. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఇది ఊతం ఇచ్చేలా ఉంది' అని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అభిప్రాయపడ్డారు. 'సంస్కరణలు, సంక్షోభ నివారణ, మౌలిక ప్రగతి, దేశ భద్రత, రైతు సంక్షేమం, వికసిత గ్రామీణ భారతం, ఆర్థిక స్వావలంబన తదితర అంశాలకు ఈ బడ్జెట్ పెద్దపీట వేసింది' అని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. 'పర్యాటక రంగంలో ఇస్తున్న ప్రోత్సాహకాలు అరకు వంటి పర్యాటక ప్రాంతాలకు ఊతం ఇస్తాయి. ఏడు హైస్పీడ్ కారిడార్లలో మూడు ఆంధ్రప్రదేశ్ మీదుగానే వెళ్తాయి. కేంద్రం ఎంపిక చేసిన రేర్ ఎర్త్ మినరల్స్ కారిడార్లలో ఆంధ్రప్రదేశ్ కూడా ఉండటం వల్ల విలువైన ఖనిజాల వెలికితీత, తయారీ రంగాన్ని ప్రోత్సహిస్తుంది. ఉపాధి 100 రోజుల ప్రణాళికకు ఈ బడ్జెట్ ఊతం ఇస్తుంది. కొబ్బరి, జీడిపప్పు, కోకో రైతుల కోసం ప్రవేశపెట్టిన పథకాలు కోనసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల రైతులకు ఊరటనిస్తాయి' అని ఆయన అభిప్రాయపడ్డారు.

చేశారు. కొబ్బరి, జీడిపప్పు, కోకో, చందనం సాగులో నిమగ్నమైన రైతుల కోసం ఈ బడ్జెటులో కీలక చర్యలు తీసుకున్నారని ఆయన తెలిపారు. భారత్ విస్తార్ ఏఐ సాధనం రైతులకు వారి సొంత భాషలో సమాచారా న్ని అందించి వారికి ఎనలేని మేలు చేస్తుందని ప్రధాని చెప్పారు. మత్స్య రంగంలోనూ, పశు సంవర్ధక రంగంలోనూ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు

## భవిష్యత్తుకు రోడ్‌మ్యాప్

అండదండలను అందించడం వల్ల పల్లెటూళ్లలో ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు ఎక్కువగా అందుబాటులోకి వస్తాయని కూడా ఆయన వెల్లడించారు. ఈ బడ్జెటు అభివృద్ధి కోసం తపిస్తున్న బడ్జెటు, ఇది దేశ ప్రజల ఆకాంక్షల్ని నెరవేరుస్తుందని చెబుతూ ప్రధానమంత్రి తన స్పందనను ముగించారు. ఈ సందర్భంగా.. ముందుచూపు కలిగి ఉన్న బడ్జెటునూ, ప్రజల ఆశలను అర్థం చేసుకున్న బడ్జెటునూ, పేదలు, రైతులు, గ్రామాల సంక్షేమానికి అంకితమైన బడ్జెటునూ సమర్పించినందుకుకేంద్ర ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్‌కూ, ఆమె జట్టుకూ మరో సారి ఆయన అభినందనలు తెలిపారు.

# ఏపీకి గేమ్ ఛేంజర్ గా బుల్లెట్ రైళ్లు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బుల్లెట్ రైళ్లు గేమ్ ఛేంజర్ కానున్నాయి. హైస్పీడ్ రైల్ కారిడార్లు ఆర్థిక వృద్ధి, విద్య, ఆరోగ్యం, వ్యాపార రంగాలను బలోపేతం చేస్తాయి. ఈ ప్రాజెక్టులు పూర్తయితే ప్రయాణ సమయం గణనీయంగా తగ్గి, రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశానిర్దేశం లభిస్తుంది. బుల్లెట్ రైళ్లు గంటకు 350 కిలోమీటర్ల వేగంతో పరుగులు పెడతాయి. ఇవి ఎలివేటెడ్ కారిడార్లలో నడుస్తాయి కాబట్టి కింది భాగంలో ప్రజలు సాధారణంగా తిరగడానికి ఎలాంటి ఇబ్బందులు ఉండవు. అహ్మదాబాద్-ముంబయి మధ్య మొదటి బుల్లెట్ రైల్ ప్రాజెక్టు ఇప్పటికే చేపట్టాం. దీని అనుభవంతో రెండో దశలో దేశవ్యాప్తంగా ఏడు హైస్పీడ్ రైల్ ప్రాజెక్టులను అమలు చేస్తున్నాం. ఆంధ్ర ప్రదేశ్‌లోని ఈ ప్రాజెక్టుల తుది ఎలైన్‌మెంట్ ఖరారు, డీపీఆర్ తయారీ పనులు జరుగుతున్నాయి.

## ప్రయాణ సమయం ఆదా

హైస్పీడ్ రైల్ కారిడార్ల ద్వారా రాష్ట్రంలోని ప్రధాన నగరాల మధ్య ప్రయాణ సమయం భారీగా తగ్గనుంది. హైదరాబాద్ నుంచి అమరావతి మీదుగా చెన్నైకి కేవలం 2 గంటల 55 నిమిషాల్లో చేరుకోవచ్చు. హైదరాబాద్ నుంచి బెంగళూరుకు 2 గంటల్లో, బెంగళూరు నుంచి చెన్నైకి 1 గంట 13 నిమిషాల్లో చేరుకోవడం సాధ్యమవుతుంది. ఇది ప్రస్తుత ప్రయాణ సమయాలతో పోలిస్తే భారీ మార్పు. అమరావతి నుంచి హైదరాబాద్‌కు గంటలోనే చేరుకోవచ్చు. అమరావతి నుంచి చెన్నైకి 2 గంటల్లో వెళ్లిపోవచ్చు.కర్నూలు నుంచి హైదరాబాద్‌కు 45 నిమిషాలు, బెంగళూరుకు 80 నిమిషాల ప్రయాణమే. అనంతపురం నుంచి హైదరాబాద్‌కు 90 నిమిషాలు, బెంగళూరుకు 45 నిమిషాల్లో చేరుకోవచ్చు. చిత్తూరు నుంచి చెన్నైకు 30 నిమిషాలు, బెంగళూరుకు 45 నిమిషాల ప్రయాణ సమయం ఉంటుంది. ఈ తగ్గిన సమయం వ్యాపారం, విద్య, ఆరోగ్య సేవలు, పర్యాటకం వంటి రంగాల్లో రాష్ట్రానికి భారీ ప్రయోజనాలు చేకూరుస్తుంది. 2026-27 బడ్జెట్‌లో ఆంధ్ర ప్రదేశ్ రైల్వే ప్రాజెక్టులకు రూ.10,134 కోట్లు కేటా



రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్

యించాం. 2009-14 మధ్య కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ఏటా సగటున రూ.886 కోట్లు మాత్రమే కేటాయించారు. ఇప్పుడు ఆ స్థాయికి 11 రెట్లు అధికంగా నిధులు కేటాయించడం గమ నార్హం. ప్రస్తుతం రాష్ట్రంలో రూ.92,649 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఈ పనులు వేగంగా సాగుతున్నాయి.

## నాలుగు లైన్లు

చెన్నై-కోల్‌కతా కారిడార్‌ను నాలుగు లైన్లుగా మార్చనున్నాం. ఈ మార్గంలో ఆంధ్రప్రదేశ్, ఒడిశాలో పూర్తిగా మూడు, నాలుగు లైన్ల నిర్మాణం చేపడతాం. ఇది దక్షిణ, తూర్పు భారతదేశంలో రైలు రవాణాను బలోపేతం చేస్తుంది. దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యాలయ పనులు విశాఖపట్నంలో శర వేగంగా జరుగుతున్నాయి. కొత్త జోన్ ఏర్పడినప్పుడు సిబ్బంది, కంట్రోల్, టైమ్ టేబుల్, ఆపరేషన్ అంశాలు మారతాయి. గతంలో ఇలాంటి కార్యాలయ పనులకు 3-4 ఏళ్లు పట్టేవి. కానీ విశాఖలో ఈ పనులు వేగంగా సాగుతున్నాయి.

అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద రాష్ట్రంలో 73 స్టేషన్ల పునర్నిర్మాణం జరుగుతోంది. సూళ్లూరుపేట, రాయనపాడు, కాకినాడ టౌన్, మంగళగిరి, తుని స్టేషన్ల పనులు పూర్తయ్యాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 8 జతల వందే భారత్ రైళ్లు, 8 జతల అమృత్ భారత్ రైళ్లు నడుస్తున్నాయి. 2014 తర్వాత 1,949 కిలోమీటర్ల రైలు లైన్లను విద్యుదీకరించాం. రాష్ట్రంలో 100 శాతం రైల్వే లైన్లు విద్యుదీకరణ అయ్యాయి. 2014 నుంచి ఇప్పటి వరకు దాదాపు 1,700 కిలోమీటర్ల ట్రాక్స్ నిర్మించాం. ఇది శ్రీలంక మొత్తం రైలు నెట్‌వర్క్ కంటే ఎక్కువ. ప్రమాదాల నియంత్రణకు కవచ్ సిస్టమ్‌ను 130 కిలోమీటర్ల మేర ఏర్పాటు చేశాం. 2,507 కిలోమీటర్లలో టెండర్లు, పనులు జరుగుతున్నాయి. మరో 3,137 కిలోమీటర్లలో పనులు మంజూరు కావాలి. ఈ అన్ని అభివృద్ధి కార్యక్రమాలు ఆంధ్రప్రదేశ్‌ను రైల్వే రంగంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు దోహదపడతాయి. బుల్లెట్ రైళ్లు, హైస్పీడ్ కారిడార్లు, జోన్ అభివృద్ధి, స్టేషన్ ఆధునీకరణ, విద్యుదీకరణ, సేఫ్టీ సిస్టమ్స్ వంటివి కలిసి రాష్ట్ర రవాణా రంగాన్ని పూర్తిగా మార్చేస్తాయి. ఇవి కేవలం ప్రయాణ సౌకర్యాలు మెరుగుపరచడమే కాకుండా, ఆర్థిక వృద్ధికి కొత్త ఇంజన్‌గా పనిచేస్తాయి. రాష్ట్ర ప్రజలకు ఇది భవిష్యత్తు కలలను సాకారం చేసే అవకాశం. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఈ ప్రాధాన్యత ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కొత్త అధ్యాయాన్ని తెరుస్తుంది.

# రాయలసీమకు 'హైస్పీడ్' జోష్..

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ రాయలసీమ వాసులకు తీపి కబురు అందించింది. దేశవ్యాప్తంగా ప్రకటించిన 7 హైస్పీడ్ రైల్వే కారిడార్లలో 'హైదరాబాద్ – బెంగళూరు' మార్గం ఒకటి కావడం విశేషం. ఈ ప్రాజెక్టు రాయలసీమ ప్రాంతానికి వరప్రసాదంగా మారుతుందని, అక్కడి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ కృషి ఫలితంగానే ఈ ప్రాజెక్టు సాకారం కానుందని సమాచారం.



### ప్రాజెక్టు స్వరూపం - అంచనాలు

బడ్జెట్ ప్రతిపాదనల ప్రకారం, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలను కలుపుతూ సాగే ఈ కారిడార్ నిర్మాణానికి దాదాపు రూ. 2 లక్షల కోట్లు ఖర్చవుతుందని అంచనా. మొత్తం పొడవు: సుమారు 700 కిలోమీటర్లు. ఈ కారిడార్‌లో సుమారు 250 కిలోమీటర్ల మేర ఆంధ్రప్రదేశ్ గుండా వెళ్లే అవకాశాలు ఉన్నాయి. ఇందులో ప్రధానంగా 100 కిలోమీటర్లకు పైగా రాయలసీమలోని కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల మీదుగా సాగనున్నట్లు తెలుస్తోంది. ఈ నాలుగు జిల్లాల పరిధిలో ఆరేడు చోట్ల హైస్పీడ్ రైల్వే స్టేషన్ల నిర్మాణం జరిగే సూచనలు కనిపిస్తున్నాయి.

### భూసేకరణ - డీపీఆర్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో నిర్మితమయ్యే ఈ భారీ ప్రాజెక్టు కోసం ఏపీలో దాదాపు 1000 ఎకరాల భూమి అవసరమవుతుందని ప్రాథమిక అంచనా. ఇందులో సగానికి పైగా, అంటే సుమారు 500 హెక్టార్ల భూసేకరణ కేవలం పైన పేర్కొన్న నాలుగు జిల్లాల్లోనే జరగాల్సి ఉంది. వచ్చే మూడు, నాలుగేళ్లలో ఈ కారిడార్ వెళ్లే మూడు రాష్ట్రాల్లోనూ సాధారణ ఎన్నికలు రానున్నాయి. ఈ నేపథ్యంలో ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యత లభించే అవకాశం ఉంది. ఈ ఏడాది చివరినాటికి లేదా వచ్చే ఆర్థిక సంవత్సరం ప్రారంభం నాటికి 'సమగ్ర ప్రాజెక్టు నివేదిక' సిద్ధమయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని నిపుణులు భావిస్తున్నారు.




### సీమకు 'గేమ్ ఛేంజర్'

హైదరాబాద్ – బెంగళూరు హైస్పీడ్ రైల్ కారిడార్ రాయలసీమ ఆర్థికముఖచిత్రాన్ని మార్చేయగల 'గేమ్ ఛేంజర్'గా చెప్పవచ్చు.

రవాణా సౌలభ్యం: రెండు ఐటీనగరాల (హైదరాబాద్, బెంగళూరు) మధ్య ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది.

పారిశ్రామిక ప్రగతి: వివిధ దశల్లోఉన్న వందలాది పరిశ్రమలకు ఇది ఊతమిస్తుంది. తయారైన ఉత్పత్తుల రవాణా సులభమవుతుంది.

ఉద్యాన, ఖనిజ సంపద: ప్రతిపాదిత హార్టికల్చర్ హబ్‌లలో పండించే వాణిజ్య పంటలు, సీమలో లభించే అపార ఖనిజ సంపద రవాణా వేగవంతం అవుతుంది. రాష్ట్రంలోని ఎన్డీయే ప్రభుత్వం సాధించిన విజయాల్లో ఇది కీలకమైనది. ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. ప్రాజెక్టు పనుల్లో జాప్యం లేకుండా చూడటంతో పాటు, బడ్జెట్‌లో ప్రతిపాదించిన మరో ప్రాజెక్టైన 'బెంగళూరు – చెన్నై హైస్పీడ్ రైల్ కారిడార్' లో చిత్తూరు, తిరుపతి జిల్లాలకు ఎక్కువ ప్రాధాన్యత లభిస్తే ఈ ప్రాంత రైతులు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు, ఐటీ ఉద్యోగులకు మేలు జరుగుతుంది.

# అనుభవంతోనే సంఘ్ అవగాహన

## సర్ సంఘ్ చాలక్ డాక్టర్ మోహన్ భగవత్



రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ని అర్థం చేసుకోవాలంటే ఆ అనుభవాన్ని సంఘ్‌లో భాగం కావడం ద్వారానే పొందాలని సర్‌సంఘ్ చాలక్ డాక్టర్ మోహన్ భాగవత్ అన్నారు. వందేళ్ళు పూర్తయిన సందర్భంగా ఏ సంస్థ అయినా ఉత్సవాలు చేసుకుంటుందని, కానీ స్వయంసేవకులు అలా ఆలోచించక, వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం అనే సంఘ కార్యాన్ని మరింత విస్తరించాలని నిర్ణయించుకుని పలు కార్యక్రమాల యోజన చేశారని తెలిపారు. సంఘ కార్య శతాబ్ది సందర్భంగా ఫిబ్రవరి 1వ తేదీన హైదరాబాదులో "100 ఏళ్ళ సంఘ్ యాత్ర – కొత్త ఆశయాలు" పేరిట ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స 1200 మందికి పైగా పాల్గొన్న వివిధ రంగాల మేధావులను ఉద్దేశించి డాక్టర్ మోహన్ భాగవత్ ప్రసంగించారు. అంతకు ముందు విజయవాడ, హైదరాబాదులో సీనియర్ ఉన్నతాధికారులు, సినీరంగ, వివిధ రంగ ప్రముఖులతో సమావేశమై ఆర్‌ఎస్‌ఎస్ వందేళ్ళ ప్రస్తానం, లక్ష్యం, ఆశయాలు వంటి పలు అంశాలను తెలియజేశారు.

గత పది, ఇరవై ఏళ్లలో సంఘ కార్యం ఎంతో విస్తరించిందని తెలియజేస్తూ సంఘ్‌ను అర్థం చేసుకోవడం చాలా కష్టమని, సంఘ్ లాంటి పని సమాజంలో మరొకటి లేదని ఒకవేళ పైపైన అర్థం చేసుకుంటే తప్పుగా కూడ అర్థం కావొచ్చని అప్రమత్తం చేశారు. అందుకే, సంఘ్‌లో భాగం కావడం ద్వారానే సంఘ కార్యాన్ని అర్థం చేసుకుని అనుభవాన్ని పొందాలని అన్నారు. "సంఘ్ మొదటి సిద్ధాంతం ఉత్తమ దేశ నిర్మాణం లక్ష్యంగా వ్యక్తి నిర్మాణం చేయడం. ఇదే ముఖ్యమైన పని. దీని మీదే సంఘ్ ధ్యాసఉంచుతుంది. ఏ వ్యక్తినైతే నిర్మాణం చేస్తామో, ఆ వ్యక్తి అలాగే ఉండాలి కూడా. ఈ కార్యం ఎక్కువ సమయం తీసుకునేది, అలాగే కేంద్రీకృతంగా జరిగే పని. అందుకే వ్యక్తి నిర్మాణం అన్న ఒకే ఒక విషయంపై కేంద్రీకృతమై, సంఘ్ పనిచేస్తోంది. ఈ పని తప్ప, మరో పని చేయాల్సిన అవసరం సంఘ్‌కి లేదు" అని స్పష్టం చేశారు.

స్వయంసేవకులు దేశవ్యాప్తంగా ఒక లక్షా ముప్పై వేలకు పైగా చిన్నా పెద్ద సేవా కేంద్రాలను నిర్వహిస్తున్నారని, సమాజం నుంచి కూడా సహాయాన్ని తీసుకోగా మిగిలిన కార్యం కోసం అవసరమైనవి వారే భరిస్తూ పని కూడా పూర్తి చేస్తారని సంఘ కార్యశైలిపై అవగాహన కల్పించారు. "సంఘ్ సేవా సంస్థ కాదు. సంఘ్ స్వయంసేవకులు పథ సంచలన్ చేస్తారు. అచ్చు మిలటరీ తరహాలోనే క్రమశిక్షణగా చేస్తారు. కానీ సంఘ్ పారా మిలటరీ ఆర్గనైజేషన్ కాదు. నిత్య శాఖలో లాఠీ శిక్షణ లాంటివి ఇస్తారు. కానీ ఇదేమీ శారీరిక్ అఖాడా కాదు. అలాగే సాంఘీక్ గీత్, వ్యక్తిగత గీత్ తో పాటు బ్యాండ్ కూడా ఉంటుంది. కానీ సంఘ్ సంగీత సంస్థ కాదు. పైపై మాటలనుచూసి, సంఘ్‌ను అర్థం చేసుకుంటే తప్పుగా అర్థమవుతుంది" అని సంఘ కార్యాచరణను మోహన్ భాగవత్ పరిచయం చేశారు.

సంఘ్ స్వయంసేవకులు చాలా పనులు చేస్తున్నారని తెలియజేస్తూ.. కళారంగం మొదలు రాజకీయ క్షేత్రం వరకూ అన్ని రంగాల్లోనూ స్వయంసేవకులు ఉన్నారని, కొందరు స్వయంసేవకులు స్వయంగా ఆ రంగాలను నడుపుతుంటే, మరికొందరు ఎప్పటి నుంచో ఉన్న రంగాల్లో భాగస్వాములై నేడు అగ్రభాగంలో ఉన్నారని సర్‌సంఘ్ చాలక్ వెల్లడించారు. వీరిని ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సంఘ్ నియంత్రించదని, పూర్తి స్వయంప్రతిపత్తితో వారు పనిచేస్తుంటారని వివరించారు.



సంఘ్ భావజాలంతో, సంఘ్ ఇచ్చిన సంస్కారాల ఆధారంగా ఆ పనులన్నీ చేసేది స్వయంసేవకులే అయినప్పటికీ ఈ పనులన్నింటినీ చూడటం ద్వారా ఎవరూ సంఘ్‌ని అర్థం చేసుకోలేరన్నారు. స్నేహం, ప్రేమ ఆధారంగానే సంఘ కార్యం నడుస్తుందని, ఇచ్ఛాపూర్వకంగా, వివేకంతో స్వయంసేవకులు పనులు చేస్తారని చెప్పారు.

దేశాన్ని అభివృద్ధి చేయడం అనేది ప్రజల కోసం పనిచేసే కొన్నిసంస్థలు లేదా కొందరి పనే మాత్రమే అని అనుకుంటారని, అయితే ఈ స్వభావాన్ని మార్చి, మనల్ని మనమే ఉద్ధరించుకోవాలి అని ఉద్బోధించడమే సంఘ్ పని అని సంఘ్ దృష్టికోణాన్ని డాక్టర్ మోహన్ భాగవత్ వివరించారు. పార్టీలు, ప్రభుత్వాలు, నేతలు, మహా పురుషులు పోషించేది సహాయక పాత్ర మాత్రమేనని, సమాజమే యజమాని అని తేల్చి చెప్పారు. సమాజంలో ఏకత, గుణాత్మకత వచ్చేవరకూ దేశ భవితవ్యం మారదని, మారకుంటే మనం ప్రమాదంలో ఉన్నట్లేనని అప్రమత్తం చేశారు. ఈ నేపథ్యంలో వ్యక్తి నుంచి వ్యవస్థ వరకూ దేశ సమగ్ర ఉన్నతి లక్ష్యంగా సంఘ్ ఆశిస్తున్న పంచ పరివర్తన్ గురించి వివరించారు. ఇందులో భాగాలైన 1.కుటుంబ ప్రబోధన్ (భజన్, భోజన్, భాష, భూష, భవన్, భ్రమణ్) 2.పర్యావరణ పరిరక్షణ 3.సామాజిక సమరసత 4.స్వదేశీ 5. పౌరవిధుల గురించి పరిచయం చేశారు.

నేడు హిందూ సమాజంలో తాము హిందువులమని గర్వించేవారు, హిందువులమని వ్యక్తిగతంగా మాత్రమే అంగీకరించేవారు, హిందువుగా జీవిస్తున్నప్పటికీ బయటకు వ్యక్తం చేయనివారు, అసలు హిందువులమన్న మూలాలనే మరచినవారు... ఇలా భిన్న వర్గాలున్నాయని డాక్టర్ మోహన్ భాగవత్ తెలియజేశారు. అందరమూ ఒకే సంస్కృతికి చెందినవారం కాగా, అందరిలోనూ ఉమ్మడిగా ఈ చైతన్యం మేల్కొనేలా చేయడం నేడు సమాజం ముందున్న బాధ్యత అన్నారు.

సంఘ కార్యం గురించి వివరించిన ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ మోహన్ భాగవత్ సభికుల ప్రశ్నలకు బదులిచ్చారు. సంఘ్ గురించి, సంఘ్ ప్రేరిత సంస్థలు, సంఘ్‌లో మహిళల పాత్ర, హిందుత్వం, మతం, ధర్మం, సంస్కృతి, అంతర్గత





సమస్యలు, కులవ్యవస్థ, సామాజిక సమరసత, యువతరం పాత్ర, స్వదేశీ, విద్య, కుటుంబం, దేశ భద్రత, జనాభా మార్పులు, భారత్‌తో ముడిపడిన అంతర్జాతీయ అంశాలు, దేశ నిర్మాణం, సమాజ సంబంధంగా పలువురు అడిగిన అనేక ప్రశ్నలకు డాక్టర్ మోహన్ భాగవత్ జవాబులిచ్చారు.

సంఘ్ కార్యంలో భాగస్వాములు కావడమెలా అన్న ప్రశ్నకు బదులిస్తూ సమీపంలోని సంఘ శాఖ లేదా సంఘ ప్రేరిత సంస్థల ద్వారా నేరుగా ఆ పని చేయవచ్చని, అయితే సంఘ్ చేసే పనిని వ్యక్తిగతంగా చేస్తున్నవారు కూడా అంతే గౌరవనీయులంటూ తనను సంఘ్ ప్రేరితునిగా పేర్కొన్న భూదానోద్యమ మూలపురుషులు వినోభా భావేని డాక్టర్ మోహన్ భాగవత్ ప్రస్తుతించారు.

భారత్ – అంతర్జాతీయ సంబంధాల గురించి అడిగిన ఒక ప్రశ్నకు డాక్టర్ మోహన్ భాగవత్ స్పందిస్తూ ఏ దేశమైనా తమ జాతీయ ప్రయోజనాల మేరకే అంతర్జాతీయ వ్యవహారాలను నిర్వహిస్తుంటుందని, భారత్ కూడా ఈ విషయంలో రాజీలేని ధోరణినే అవలంబించాలని అన్నారు.

అంతర్జాతీయ పరిణామాలతో వ్యవహరించాలంటే ఏ దేశమైనా ఆర్థికంగా, సామాజికంగా శక్తిమంతమై ఉండాలన్నారు. ప్రపంచంలో ఎంత అలజడి ఉన్నప్పటికీ మన దేశంలో సామాజిక బాధ్యతతో కూడిన బలమైన కుటుంబ వ్యవస్థ కారణంగా వాటి ప్రభావం మనపై అత్యల్పమన్నారు.

అంతర్గత భద్రతకు సవాల్ విసురుతూ భారత్‌లోకి జరుగుతున్న బంగ్లాదేశీయులు, రోహింగ్యా చొరబాట్ల గురించి అడిగిన ప్రశ్నకు అక్రమంగా వచ్చినవారిని గుర్తించడం, నిర్బంధించడం, తిప్పిపంపడం ప్రభుత్వ విధులే అయినప్పటికీ, పౌరులు సైతం బాధ్యతతో వ్యవహరించి ఇలాంటివాటిని అధికారులు, భద్రతా వ్యవస్థల దృష్టికి తీసుకెళ్ళాలని పిలుపునిచ్చారు.

దేశాన్ని ఉన్నత స్థితికి తీసుకెళ్ళేందుకు సమాజ పరివర్తన జరగాలని, ఇందుకు అందరి సహాయ సహకారాలు కావాలని ఉభయ తెలుగు రాష్ట్రాల్లో జరిగిన కార్యక్రమాల్లో భాగంగా డాక్టర్ మోహన్ భాగవత్ గారిని కలుసుకున్న వివిధ రంగాల ప్రముఖులు, మేధావులను ఆయన కోరారు. సమాజాన్ని ప్రభావితం చేయగల స్థాయిలో ఉన్న ప్రముఖులు, ఆదర్శ వ్యక్తులు స్వయంఉదాహరణగా నిలిచి తద్వారా సమాజంలో మార్పు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఇటువంటివారిని చూసి సమాజం మారుతుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

# అమెరికా టారిఫ్‌లు 50% నుంచి 18 శాతానికి తగ్గింపు



భారత్‌పై విధించిన వ్యాపార పన్నులు 18 శాతానికి తగ్గిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న తాజా నిర్ణయం భారతీయ వాణిజ్య, పారిశ్రామిక వర్గాల్లో ఆనందోత్సాహాలను నింపింది. గత కొన్నాళ్లుగా అమెరికా విధించిన భారీ సుంకాలతో సతమతమవుతున్న భారతీయ ఎగుమతిదారులు ఎట్టకేలకు ఊపిరి పీల్చుకున్నారు. భారత్‌పై అమెరికా విధించిన ప్రతీకార టారిఫ్‌లు, పరస్పర సుంకాలను భారీగా తగ్గిస్తున్నట్లు ప్రకటించడమే ఇందుకు కారణం. గతంలో 50 శాతంగా ఉన్న ఈమొత్తం పన్ను భారం, తాజా ఒప్పందంతో 18 శాతానికి దిగిరానుంది. ఈ నిర్ణయం భారత ఆర్థిక వ్యవస్థకు, ముఖ్యంగా తయారీ రంగానికి కొత్త ఊపిరి పోయనుంది.

### అసలు 50% పన్ను లెక్క ఏమిటి?

గతంలో అమెరికా ప్రభుత్వం భారతీయ వస్తువులపై కఠినమైన పన్ను విధానాన్ని అమలు చేసింది. దీనిని రెండు భాగాలుగా విభజించవచ్చు:
పరస్పర సుంకం ఇది 25% ఉండేది. ప్రతీకార /పెనాల్టీ టారిఫ్. భారత్ రష్యా నుండి చమురు కొనుగోలు చేస్తున్నందుకు నిరసనగా అమెరికా అదనంగా మరో 25% పెనాల్టీని విధించింది. వెరసి, భారతీయ ఉత్పత్తులపై మొత్తం 50% పన్ను భారం పడేది. దీనివల్ల అంతర్జాతీయ మార్కెట్‌లో భారతీయ వస్తువుల ధరలు పెరిగి, డిమాండ్ పడిపోయింది. అయితే, తాజా చర్చల అనంతరం ఈ సమీకరణం మారింది. రష్యా చమురు కొనుగోలుపై విధించిన 25% పెనాల్టీ టారిఫ్‌ను అమెరికా పూర్తిగా రద్దు చేసింది. అలాగే, పరస్పర సుంకాన్ని 25% నుండి 18%కి తగ్గించింది. వెరసి, భారత ఎగుమతిదారులు ఇకపై చెల్లించాల్సింది కేవలం 18% సుంకం మాత్రమే.

సుమారు 500 బిలియన్ డాలర్ల (రూ. 45 లక్షల కోట్లు) విలువైన చమురు, బొగ్గు, సాంకేతికత, వ్యవసాయ ఉత్పత్తులను అమెరికా నుండి భారత్ కొనుగోలు చేయనున్నట్లు అమెరికా వెల్లడించింది. 2024లో వ్యవసాయ ఉత్పత్తుల పరంగా భారత్‌తో ఉన్న 1.3 బిలియన్ డాలర్ల వాణిజ్య లోటును ఈ ఒప్పందం పూడ్చుతుందని అమెరికా వ్యవసాయ మంత్రి బ్రూక్ రోలిన్స్ తెలిపారు.

### ప్రతీకార సుంకాల వల్ల నష్టపోయిన రంగాలు - ప్రస్తుత లాభాలు

గతంలో విధించిన 25% ప్రతీకార సుంకాల వల్ల దేశీయంగా అనేక రంగాలు కుదేలయ్యాయి. ఇప్పుడు టారిఫ్ 18 శాతానికి తగ్గడం వల్ల ఆయా రంగాలు ఎలా కోలుకోనున్నాయో పరిశీలిద్దాం.

1. వస్త్ర పరిశ్రమ : రెండంకెల వృద్ధి దిశగా.. అమెరికా విధించిన సుంకాల వల్ల అత్యధికంగా నష్టపోయిన రంగం వస్త్ర పరిశ్రమ. తమిళనాడులోని తిరుపూర్ వంటి ప్రధాన కేంద్రాల్లో పరిశ్రమలు కుప్పకూలాయి. వేల మంది కార్మికులు ఉపాధి కోల్పోయారు.

ప్రస్తుత పరిస్థితి: టారిఫ్ 18%కి తగ్గడం ఈ రంగానికి సంజీవని వంటిది. మన వస్తు ఎగుమతుల్లో 8.37% వాటా జౌళి రంగానిదే. 2024-25లో 36.61 బిలియన్ డాలర్ల ఎగుమతులు జరగ్గా, అందులో మూడో వంతు అమెరికాకే వెళ్లాయి.

పోటీతత్వం: బంగ్లాదేశ్, వియత్నాం వంటి దేశాల ఉత్పత్తులతో పోలిస్తే, 18% టారిఫ్ వల్ల భారతీయ వస్త్రాలకు డిమాండ్ పెరుగుతుంది. బంగ్లాదేశ్‌లో నెలకొన్న రాజకీయ అస్థిరత కూడా భారత్‌కు కలిసొచ్చే అంశం. ఎగుమతులు త్వరలోనే రెండంకెల వృద్ధిని నమోదు చేస్తాయని అంచనా.

### 2. రత్నాభరణాలు : మళ్లీ మెరుపులు

ట్రంప్ సుంకాల వల్ల ఆభరణాలపై ఏకంగా 55-57% భారం పడింది. దీనివల్ల అమెరికాకు ఎగుమతులు 40% మేర పడిపోయాయి. గుజరాత్‌లోని సూరత్ వంటి ప్రాంతాల్లో డైమండ్ కట్టింగ్, పాలిషింగ్ యూనిట్లు మూతపడి, దాదాపు లక్షన్నర మంది రోడ్డున పడ్డారు.

తాజా ఊరట: ల్యాబ్ డైమండ్లు, రంగురాళ్లపై సున్నా సుంకం ఉండే అవకాశం ఉంది. ఇది చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు వరప్రసాదం. మూతపడిన యూనిట్లు తిరిగి తెరుచుకుంటాయని, ఉపాధి అవకాశాలు మళ్లీ పెరుగుతాయని జెమ్స్ అండ్ జ్యువెలరీ ఎక్స్ పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ ఆశాభావం వ్యక్తం చేసింది.

### 3. ఆక్వా రంగం : పునరుత్తేజం

అధిక టారిఫ్‌ల దెబ్బకు 2025 ఏప్రిల్-నవంబర్ మధ్య అమెరికాకు చేపల ఎగుమతులు 15% తగ్గాయి. విలువ పరంగా 6.3% నష్టం వచ్చింది. మన సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల్లో 83% వాటా కలిగిన 'ఫ్రోజెన్ ఫిష్' ఎగుమతులు దీనివల్ల ప్రభావితమయ్యాయి.

భవిష్యత్తు: టారిఫ్ తగ్గుదలతో ఈ రంగానికి

## అతిపెద్ద ఒప్పందం-మోదీ

భారత్, అమెరికా మధ్య జరిగిన వాణిజ్య ఒప్పందాన్ని(ట్రేడ్ డీల్) 'ఈ శతాబ్దపు అతి పెద్ద ఒప్పందం'గా ప్రధాని మోదీ అభివర్ణిం చారు. ఇది అంతర్జాతీయంగా పెరుగుతున్న భారత దేశ ప్రాము ఖ్యతను మరింత పెంచుతుందని తెలిపారు. ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశానికి ప్రధాని మోదీ హాజరయ్యా రు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. భారత్, అమెరికా మధ్య కుదిరిన ట్రేడ్ డీల్ కారణంగా ఇరు దేశాల పరస్పర సుంకా లు ప్రస్తుతం ఉన్న 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గాయని వెల్లడించారు. ప్రపంచ వ్యవహా రాల్లో, సమతుల్యతను కాపాడుకోవడంలో భారత దేశ పాత్ర మరింత పెరుగుతుందని ఎన్డీఏ ఎంపీలతో ఆయన అన్నారు.



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణ యంతో కొంత మంది తీవ్రనిరాశకు గురయ్యా రని ప్రతిపక్ష పార్టీలను ఉద్దేశిస్తూ ప్రధాని మోదీ హాస్యంగా వ్యాఖ్యానిం చారు. భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధికి, ఎగుమ తులు పెరిగేందుకు ఈ ఒప్పం దం ఎంతో ఉ పకరిస్తుం దని ప్రధాని మోదీ వెల్లడించారు. మరోవైపు ఈ సమావే శం లో ఎన్డీఏ ఎంపీలు ప్రధాని నరేంద్ర మోదీ ని సత్కరించారు.

పూర్వ వైభవం రానుంది. చైనా, ఈయూ తర్వాత మనకు అతిపెద్ద మార్కెట్ అమెరికాయే కాబట్టి, రొయ్యలు, చేపల ఎగుమతులు గణనీయంగా పెరిగే అవకాశం ఉంది.

### 4. బియ్యం ఎగుమతులు:

పోటీ దేశాలపై పైచేయి టారిఫ్‌లు ఎక్కువగా ఉ న్నప్పటికీ అమెరికాలో భారతీయ బియ్యానికి ఆదరణ తగ్గలేదు. ఇప్పుడు సుంకం 18 శాతాని కి తగ్గడంతో లాభాలు మరింత పెరుగుతాయి. పోటీ: మన ప్రధాన పోటీదారులైన థాయ్‌లాండ్, పాకిస్తాన్‌లపై అమెరికా 19% టారిఫ్ విధిస్తోం ది. భారత్‌పై ఇది 18% మాత్రమే కావడంతో మన బియ్యానికి డిమాండ్ పెరుగుతుంది. 2025-26లో 149 మిలియన్ టన్నుల రికార్డు స్థాయి ధాన్యం దిగుబడి రానున్న నేపథ్యంలో, ఇది రైతులకు, ఎగుమతిదారులకు శుభవార్త.

### 5. ఫార్మా, స్పెషాలిటీ కెమికల్స్

భారత ఫార్మా రంగానికి అమెరికా అతిపెద్ద మార్కె ట్. ట్రంప్ సుంకాల భయం ఈ రంగం పై ఉన్నప్పటికీ, తాజా ఒప్పందంతో ఆ భయాలు తొలగిపోయాయి.

చైనాతో పోటీ: స్పెషాలిటీ కెమికల్స్ రంగంలో మనకు ప్రధాన పోటీదారు చైనా. చైనా ఉత్పత్తు లపై అమెరికా 34% సుంకాలు విధిస్తుండగా, భారత్‌పై అది 18% మాత్రమే. ఇది భారతీయ కంపెనీలకు భారీ సానుకూల అంశం. అమెరికా లో స్థానిక ఉత్పత్తి కంటే భారత్ నుండి దిగుమతి చేసుకోవడమే లాభదాయకమని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

### 6. ఎలక్ట్రానిక్స్ - ఆటోమొబైల్స్

ఎలక్ట్రానిక్స్: మొబైల్, సెమీకండక్టర్ల వంటి ఎల క్ట్రానిక్ ఉత్పత్తులకు టారిఫ్ నుండి పూర్తి మిన హాయింపు కొనసాగుతుందని అంచనా. ఇప్పటికే మొబైల్ తయారీలో భారత్ 30 రెట్లు వృద్ధి సాధించింది.

ఆటోమొబైల్: అమెరికాకు కార్ల ఎగుమతులు తక్కువగా ఉన్నప్పటికీ, విడిభాగాల ఎగుమతులు భారీగా ఉన్నాయి. సుంకాల తగ్గింపుతో ఈ విభాగం మళ్లీ గాడిలో పడనుంది.

అమెరికా టారిఫ్ తగ్గింపు ప్రకటన భారత ఆర్థిక వ్యవస్థకు ఒక "బూస్టర్ డోస్" లాంటిది. దేశీయ తయారీ రంగానికి ఇది నేరు గా ప్రయోజనం చేకూరుస్తుంది. మార్కెట్ విస్తృ తమై, కొత్త ఆర్డర్లు వెల్లువెత్తనున్నాయి. ముఖ్యం గా కార్మిక ఆధారిత రంగాలైన జౌళి, ఆభరణాల తయారీలో కొత్త, నాణ్యమైన ఉద్యోగాలు వస్తా- యని కేంద్రం విశ్వసిస్తోంది. స్టాక్ మార్కెట్‌లో వచ్చిన జోష్, పారిశ్రామిక దిగ్గజాల స్పందన ఈ ఒప్పందం ఎంత కీలక మైనదో స్పష్టం చేస్తున్నా యి. మొత్తంగా, "మేక్ ఇన్ ఇండియా" ఉత్పత్తు లకు అమెరికా రూపం లో ఒక పెద్ద ద్వారం మళ్లీ బార్లా తెరుచుకుంది.

# భారత్, ఈయూ మధ్య చారిత్రక 'స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం'



ప్రపంచ దేశాలన్నీ తీవ్రమైన అనిశ్చితిలో కొట్టుమిట్టాడుతున్న ప్రస్తుత తరుణంలో, అగ్రరాజ్యం అమెరికా తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాలతో అంతర్జాతీయ వాణిజ్యం దిక్కుతోచని స్థితిలో పడింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన వాణిజ్య సుంకాల యుద్ధం కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అల్లకల్లోలమవుతున్న వేళ, భారతదేశం మాత్రం తనదైన శైలిలో వ్యూహాత్మక అడుగులు వేస్తూ మరోసారి తన సత్తా చాటింది. ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ దూరదృష్టికి, ఆయన అనుసరిస్తున్న సమర్థవంతమైన విదేశాంగ విధానానికి నిలువెత్తు నిదర్శనంగా భారత్, ఐరోపా సమాఖ్య (ఈయూ) మధ్య చారిత్రక 'స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం' కుదిరింది. దాదాపు రెండు దశాబ్దాలుగా ఎటువంటి పురోగతి లేకుండా నిలిచిపోయిన ఈఒప్పందాన్ని సాకారం చేయడం ద్వారా మోదీ ప్రభుత్వం అంతర్జాతీయ యవనికపై భారత స్థానాన్ని సుస్థిరం చేసింది. భద్రత, రక్షణవాద విధానాలతో అమెరికా తన తలుపులు మూసుకుంటున్న సమయంలో, భారత్ ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించడమే కాకుండా, ప్రపంచ వాణిజ్యానికి కొత్త దిక్సూచిగా మారింది. వాణిజ్యం కోసం కేవలం అమెరికాపైనే ఆధారపడకుండా, ఐరోపా మార్కెట్లను అందిపుచ్చుకోవడం ద్వారా మోదీ ప్రభుత్వం అద్భుతమైన విజయాన్ని సొంతం చేసుకుంది. ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్ వేదికగా జరిగిన 16వ భారత్-ఐరోపా సమాఖ్య శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్, ఐరోపా మండలి అధ్యక్షుడు ఆంటోనియో కోస్టాలు ఈ ఒప్పందాలపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందాన్ని ఒప్పందాలన్నింటిలోకెల్లా అత్యంత కీలకమైనదిగా ప్రధాని మోదీ అభివర్ణించడం దీని ప్రాముఖ్యతను స్పష్టంగా తెలియజేస్తోంది. గత కొన్ని సంవత్సరాలుగా స్తంభించిపోయిన చర్చలను పునరుద్ధరించి, ఇరుపక్షాలకు ఆమోదయోగ్యమైన రీతిలో ఒప్పందాన్ని ఖరారు చేయడం భారత దౌత్యనీతికి దక్కిన గొప్ప గౌరవం.

ఈ ఒప్పందం కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, నూట నలభై కోట్ల మంది భారతీయుల జీవితాల్లో వెలుగులు నింపే ఒక ఆర్థిక విప్లవంగా మారబోతోంది. భారత్, ఐరోపా సమాఖ్య కలిస్తే ప్రపంచ స్థూల దేశీయ ఉత్పత్తిలో ఇరవై ఐదు శాతానికి ప్రాతినిధ్యం వహిస్తాయి. ప్రపంచ వాణిజ్యంలో మూడో వంతు ఈ రెండు మహాశక్తుల చేతుల్లోనే ఉండటం గమనార్హం. ఈ ఒప్పందం ద్వారా మన దేశం నుంచి ఐరోపాకు ఎగుమతి అయ్యే వస్త్రాలు, తోలు ఉత్పత్తులు, ఆభరణాలు, వ్యవసాయ ఉత్పత్తులపై విధించే సుంకాలు పూర్తిగా తొలగిపోతాయి. దీనివల్ల మన దేశంలోని రైతులు, చిన్న తరహా వ్యాపారులు, చేనేత కార్మికులకు ఐరోపాలో భారీ మార్కెట్ లభిస్తుంది. ముఖ్యంగా మన చేనేత వస్త్రాలకు, హస్తకళలకు ఐరోపా దేశాల్లో ఉన్న విపరీతమైన డిమాండ్‌ను ఇకపై మన వ్యాపారులు సులభంగా అందిపుచ్చుకోగలరు. సుంకాలభారం లేకపోవడం వల్ల భారతీయ వస్తువులు అంతర్జాతీయ మార్కెట్‌లో పోటీపడి తక్కువ ధరకే లభ్యమవుతాయి. తద్వారా ఎగుమతులు గణనీయంగా పెరిగి, దేశీయంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. 2007లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభమై, దశాబ్దాల పాటు మూలనపడిన చర్చలను, 2022లో పునరుద్ధరించి, నేడు విజయవంతంగా ముగించడం మోదీ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనంగా నిలుస్తోంది. అమెరికా, చైనాల ఆధిపత్యానికి అడ్డుకట్ట వేస్తూ, భారత్ తనదైన సొంత పంథాలో 'విశ్వగురు'గా ఎదిగే క్రమంలో ఈ ఒప్పందం ఒక మైలురాయిగా నిలిచిపోతుంది. ఇది కేవలం వాణిజ్య ఒప్పందం మాత్రమే కాదు, స్వయం సమృద్ధ భారత్ నిర్మాణంలో ఒక బలమైన ఇటుక రాయిగా చరిత్రలో లిఖించబడుతుంది.

ఈ ఒప్పందం ద్వారా సామాన్య ప్రజలకు, మధ్య తరగతి వర్గాలకు ప్రత్యక్ష ప్రయోజనాలు కలగనున్నాయి. దిగుమతి సుంకాల తగ్గింపుతో అనేక నిత్యావసర, విలాసవంతమైన వస్తువుల ధరలు గణనీయంగా తగ్గనున్నాయి. ముఖ్యంగా వైద్య రంగంలో ఈ ఒప్పందం పేదవాడికి గొప్ప వరం కానుంది. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల మందులు, జీవనశైలి వ్యాధుల చికిత్సకు వాడే ఔషధాల ధరలు పదకొండు శాతం వరకు తగ్గుతాయి. అలాగే వైద్య పరికరాల ధరలు ఇరవై ఐదు శాతం వరకు దిగివస్తాయి. ఇది పేదవాడి ఆరోగ్యానికి మోదీ ప్రభుత్వం ఇస్తున్న భరోసాగా


చెప్పవచ్చు. విమానాలు, చరవాణులు, ఇతర విద్యుత్తు ఆధారిత పరికరాలపై సుంకాలు తగ్గడం వల్ల అవి సామాన్యుడికి మరింత అందుబాటులోకి వస్తాయి. ఒకప్పుడు సామాన్యుడికి అందనంత దూరంలో ఉన్న విలాసవంతమైన కార్ల కల కూడా ఇప్పుడు సాకారం కానుంది. జర్మనీ వంటి దేశాల నుంచి దిగుమతి అయ్యే ఖరీదైన కార్ల ధరలు భారీగా తగ్గనున్నాయి. ఉదాహరణకు, మూడు కోట్లు ఎనభై లక్షల రూపాయలు ఉండే కారు ధర రెండు కోట్లకు తగ్గే అవకాశం ఉంది. అంతేకాకుండా, "యువతే దేశ బలం" అని నమ్మే కేంద్ర ప్రభుత్వం, ఈ ఒప్పందంలో యువత భవిష్యత్తుకు పెద్దపీట వేసింది. 2030 నాటికి డిజిటల్ అనుసంధానతను పెంచడం ద్వారా భారతీయ యువతకు ఐరోపాలో ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయి. మన విద్యార్థులు ఐరోపాలో ఉన్నత విద్యను అభ్యసించడానికి, పరిశోధనలు చేయడానికి ఈఒప్పందం కొత్త మార్గాలను తెరుస్తుంది. నైపుణ్యాభివృద్ధి రంగంలో ఐరోపా సమాఖ్య సహకారం భారత యువత నైపుణ్యాలను ప్రపంచ స్థాయికి తీసుకెళ్తుంది. విద్యా, ఉపాధి రంగాల్లో పరస్పర సహకారం వల్ల భారతీయ మేధాశక్తికి అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుంది.

దేశ భద్రత విషయంలో ఏమాత్రం రాజీపడని మోదీ ప్రభుత్వం, ఐరోపా సమాఖ్యతో రక్షణ



బంధాన్ని కూడా బలోపేతం చేసుకుంది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో కుదిరిన ఒప్పందాలు అంతర్జాల భద్రత, ఉగ్రవాద వ్యతిరేక పోరాటం, అంతరిక్ష రంగంలో సహకారానికి బాటలు వేశాయి. ముఖ్యంగా రక్షణ పరికరాల తయారీలో సాంకేతికత బదిలీ జరగడం వల్ల 'మేక్ ఇన్ ఇండియా'లో భాగంగా మన దేశంలోనే అధునాతన ఆయుధాల తయారీకి ఊతం లభిస్తుంది. ఇక ఈ ఒప్పందం ప్రభావం తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలపై విపరీతంగా ఉండబోతోంది. ఔషధాల తయారీకి కేంద్రంగా ఉన్న తెలంగాణకు ఇది గొప్ప వరం. మందుల తయారీకి కావాల్సిన ముడి పదార్థాలు ఐరోపా నుంచి తక్కువ ధరకు లభిస్తాయి. అలాగే, సమాచార సాంకేతిక రంగం, ఇంజనీరింగ్ ఉత్పత్తుల ఎగుమతులు పెరుగుతాయి.

మరోవైపు రొయ్యలు, చేపల ఎగుమతులకు పెట్టింది పేరైన ఆంధ్రప్రదేశ్‌కు కూడా ఈ ఒప్పందం శుభవార్త మోసుకొచ్చింది. ఐరోపా మార్కెట్లోకి ఎటువంటి సుంకాలు లేకుండా మన సముద్ర ఉత్పత్తులు వెళ్లడం వల్ల ఆక్వా రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుంది. అలాగే వస్త్ర పరిశ్రమకు కూడా కొత్త ఊపిరి అందనుంది. గుంటూరు, విజయవాడ వంటి ప్రాంతాలనుంచి బియ్యం, మామిడి, మిరప, పొగాకు వంటి వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులకు కూడా కొత్త దారులు తెరుచుకుంటాయి. మొత్తంగా చూస్తే, ఈ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం తెలుగు రాష్ట్రాల ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చడమే కాకుండా, భారత ఆర్థిక వ్యవస్థను ఐదు లక్షల కోట్ల డాలర్ల స్థాయికి చేర్చాలన్న లక్ష్యానికి ఇదొక బలమైన సోపానం.



# ప్రజా సమస్యల పరిష్కార వేదిక- జనతా వారధి



భారతీయ జనతా పార్టీ ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు జనతా వారధి పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్లలో పార్టీ తరుపున నేతలు పాల్గొని ప్రజల నుంచి వినతి పత్రాలు తీసుకుంటారు. వీటిని పీజీఆర్ఎస్(ప్రజా సమస్యల పరిష్కార వేదిక)లో పాల్గొనే అధికారులకు అందచేసి సమస్యలను వివరించి పరిష్కారంకోసం ప్రయత్నిస్తారు. ఇందుకోసం ప్రత్యేక పోర్టల్‌ను రూపొందించారు. విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ లో భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ కార్యక్రమాన్ని ప్రారంభించగా.. వివిధ జిల్లాల్లో పలువురు రాష్ట్ర నేతలు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ 126 ప్రభుత్వ శాఖల్లోని సమస్యల పరిష్కారం కోసం భాజపా పని చేస్తుందన్నారు. అనేక చోట్ల రైతుల భూములను 22ఎలో పెట్టడం, రిజిస్ట్రేషన్లు లేకపోవడం వంటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. 1987లో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ఇచ్చిన పట్టాలకు ఇప్పటి వరకు నిరభ్యంతర పత్రం (ఎన్‌వోసీ) ఇవ్వకపోవడం శోచనీయమంటూ వెంటనే ఇవ్వాలని ఆయన కోరారు. ఇప్పటికే ఆయా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. తాము వారధిగా ఉంటూ ప్రజల సమస్యలను నేతలు, కార్యకర్తల ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ఆయన చెప్పారు. విజయవాడలో ఆందోళన కలిగిస్తున్న కాలుష్యం, ఉమ్మడి కృష్ణా జిల్లాలో జామాయిల్, సుబాబుల్ రేట్లు తగ్గి రైతులు నష్టపోవడం చూశామన్నారు. వీరిని ఆదుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఇకపై ప్రతి వారం జనతా వారధి కార్యక్రమంద్వారా ప్రజల సమస్యలను అధికారులదృష్టికి తీసుకెళ్లనున్నామని ఆయన చెప్పారు. జిల్లా కేంద్రాలే కాకుండా మండలాల్లో సైతం జనతా వారధి నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. డ్రగ్స్ కట్టడికి ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. తమ పార్టీ తరుపున కూడా డ్రగ్స్ వ్యతిరేక ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధులు ముళ్ళపూడి రేణుక, యామిని శర్మ, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పనతల సురేష్, మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ బాషా, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ పాతూరి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సమస్యలు

దివ్యాంగులకు వైకల్య ధ్రువీకరణ పత్రాల జారీలో అధికారుల నిర్లక్ష్యం సరికాదని, నాణ్యమైన సేవలందేలా చర్యలు తీసుకోవాలని సోమవారం ఓ ప్రకటనలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ పేర్కొన్నారు. భాజపా నిర్వహిస్తున్న జనతా వారధికి దివ్యాంగులు వైకల్య ధ్రువీకరణ పత్రాలు పొందడంలో ఎదురవుతున్న ఇబ్బందులపై అధిక సంఖ్యలో ఫిర్యాదులు వస్తున్నాయని వెల్లడించారు. ప్రభుత్వం జారీచేసే సర్టిఫికేట్ ద్వారా పింఛను, విద్య, ఉద్యోగాలు, రిజర్వేషన్లు, పథకాలు లభిస్తున్నా.. ఆ ధ్రువపత్రం కోసం దివ్యాంగులు సచివాలయం, ప్రభుత్వసుపత్రి, జిల్లా మెడికల్ బోర్డు, ఇలా కనీసం ఆరు నుంచి తొమ్మిది మంది అధికారుల చుట్టూ తిరగాల్సి వస్తోందన్నారు. స్లాట్ల కోసం నెలల నిరీక్షణ, పలుమార్లు తిరగడం వల్ల మానసిక వేదన, ఆర్థికభారం తప్పడం లేదన్నారు. మండల స్థాయిలో మెడికల్ బోర్డు శిబిరాలు నిర్వహించి, తీవ్ర వైకల్యంతో బాధపడుతున్నవారి ఇళ్లకే వెళ్లి పరీక్షలు నిర్వహించి, ధ్రువీకరణ పత్రాల జారీ సులభతరం చేయాలని కోరారు. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.





## ఉత్సాహంగా 5కే రన్



స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని విశాఖలో జింక్ ఆంజ నేయ స్వామి ఆలయం నుంచి 5కే రన్ నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ పివిఎన్ మాధవ్, ప్రభుత్వ విప్ పి.గణబాబు, వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 5కే రన్ ను ప్రారంభించి, స్థానికులతో కలిసి పరుగులో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా మాధవ్ మాట్లాడుతూ, స్వామి వివేకానందుడి జీవితం, త్యాగం, సేవాభా వం నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణ, దేశభక్తితో యువత ముందుకుసాగితేనే బల మైన భారత్ నిర్మాణం సాధ్యమవుతుందని స్పష్టంచేశారు. యువశక్తిని నమ్ముకుని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపిస్తున్నారని తెలి పారు. యువత లోని నైపుణ్యాన్ని గుర్తించి వారిని పారిశ్రా మికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా వంటి పథకాలను అమలు చేస్తోందని చెప్పారు. వీటి ఫలితంగా దేశవ్యాప్తంగా లక్షన్న రకు పైగా స్టార్టప్‌లు ఏర్పడి, వాటిలో 25 నుంచి 30 యూనికార్న్ కంపెనీలు నిలవడం భారత యువత ప్రతిభ కు నిదర్శనమన్నారజాతీయ యువజన దినోత్సవాన్ని పుర స్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద సం ఖ్యలో యువత, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఉ త్సాహంగా మద్దతుతెలిపారు. స్వామి వివేకానంద ఆలోచనలు ప్రతి యు వ హృదయంలో నిత్యం ప్రతిధ్వనించాలనే సంకల్పంతో కార్యక్రమం ముగిసింది.భాజపా ఎస్సీ సెల్ నాయకుడు కె.విజయబాబు, ట్రేడ్ యూని యన్ జిల్లా కార్యదర్శి నక్క లక్ష్మణరావు యాదవ్, ఉరుకూటి హరియాద వ్, మజ్జి సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడలో

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా బీజేపీవైఎం ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన 5 కిలోమీటర్ల మారథాన్ రన్ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఉదయం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాఘవయ్య పార్క్ వద్ద ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం మారథన్‌ను ప్రారంభించారు. అంద రికీ స్ఫూర్తిగా నిలవాలన్న ఉద్దేశంతో మంత్రి స్వయంగా పరుగెత్తుతూ సహచరులతో కలసి ఉత్సాహంగా పాల్గొన్నా రు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ పక్కనున్న వారితో ముచ్చటిస్తూ వారిని చైతన్యపరిచారు. మారథాన్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విజేతలకు మంత్రి బహుమ తులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యువశక్తే నవభారత నిర్మాణానికి పునాదని పేర్కొన్నారు. వికసిత భారత్ నిర్మాణంలో ప్రతి యువకుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. మారథన్ వంటి కార్యక్రమాలు యువతలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ,



దేశభక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొంటూ, కార్యక్రమ నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. స్వామి వివేకానంద ఆలోచనలను ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధిలో యువత ముందుండాలని పిలుపునిచ్చారు.

# బీజేపీ బలోపేతానికి లీగల్ సెల్ కృషి చేయాలి




రాష్ట్రంలో న్యాయవాదులను బీజేపీలోకి చేర్చడం ద్వారా లీగల్ సెల్‌ను బలోపేతం చేయాలని ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ పిలుపునిచ్చారు. ఇందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని ఆయన సూచించారు. బీజేపీ న్యాయ విభాగం ఆధ్వర్యంలో విజయవాడలో రాష్ట్రస్థాయి న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. సమావేశంలో పాల్గొన్న మాధవ్ న్యాయవాదుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న కార్యక్రమాలను వివరించారు. కేంద్రంలో ప్రధాని మోదీ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధితో పాటు వివిధ వర్గాల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. డబుల్



ఇంజన్ సర్కార్‌తో రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని న్యాయవాదులు కలిసి రావాలని కోరారు. రాష్ట్ర బీజేపీ లీగల్ సెల్ అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యాలయం ఇన్చార్జి, సీనియర్ న్యాయవాది ఉప్పలపాటి శ్రీనివాస రాజు తదితరులు పాల్గొన్నారు. తొలుత మాధవ్‌ను న్యాయవాదులకు శ్రీనివాసరాజు పరిచయం చేశారు.

## ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గం

భాజపా ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గాన్ని ఆ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పనతల సురేష్ ప్రకటించారు. ఈ జాబితాను విజయవాడ లోని రాష్ట్ర కార్యాలయంలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ చేతుల మీదుగా విడుదల చేశారు. నూతనంగా నియమితులైన సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.



**ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు:** ఎం.ప్రేమ్‌కుమార్ (కర్నూలు), కె.బ్రహ్మయ్య (గుంటూరు), వై.నాగేశ్వరరావు (ఒంగోలు), ఎం.శాంతకుమార్ (అనంతపురం), కె.పద్మ (విశాఖ), పుల్లూరు గంగాధర్ (ఎన్టీఆర్)

**ప్రధాన కార్యదర్శులు:** కె.బసవరాజు (శ్రీసత్యసాయి), జి.రాకేశ్ (విశాఖ), పి.ఉదయ్‌కుమార్ (నెల్లూరు)

కార్యదర్శులుగా: బి.కృష్ణచైతన్య (బాపట్ల), బి.శ్రీనివాసులు (కడప), టి.రాజేశ్ (చిత్తూరు), ఎం.వెంకటరమణ (తూర్పుగోదావరి), డి.విష్ణువర్ధన్‌రావు (తిరుపతి), ఎన్.పురుషోత్తం (అన్నమయ్య)

కార్యాలయ కార్యదర్శి: ఎ.చిన్న (బాపట్ల)

మీడియా ఇన్‌ఛార్జి: పి.రామాంజనేయప్రసాద్ (అనంతపురం)

సోషల్ మీడియా కన్వీనర్: ఎం.లావిన్‌బాబు (ఎన్టీఆర్), కో–కన్వీనర్: ఎం.హరికృష్ణ (కడప)

ఐటీ కన్వీనర్: కె.నరేష్‌కుమార్ (తిరుపతి)

జోనల్ ఇన్‌ఛార్జ్‌లు: ఉత్తరాంధ్ర జోన్ కె.సంజీవరావు (విశాఖ), గోదావరి జోన్ డి.సుమన్‌బాబు (తూర్పుగోదావరి), కోస్టల్ జోన్ ఎం.లక్ష్మణ్ (గుంటూరు), రాయలసీమ జోన్ ఎం.రమణయ్య (అన్నమయ్య)

అధికార ప్రతినిధులు: ఎన్.అనంతకేశవరావు (కడప), ఈ.సుబ్రహ్మణ్యం (తిరుపతి)

# సోమనాథ్ వైభవం.. దేశ వైభవానికి ప్రతీక



సోమనాథ్ ఆలయ వైభవం భారతదేశ వైభవంతో సమానమని భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీపీవీఎన్ మాధవ్ ఉద్ఘాటించారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన 'సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్' కార్యక్రమంలో భాగంగా విజయవాడ, సత్యనారాయణపురంలోని కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో ఆయన విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆయనకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మాధవ్ మాట్లాడుతూ.. చారిత్రక సోమనాథ్ ఆలయంపై విదేశీ దురాక్రమణదారులు చేసిన దాడులు కేవలం ఒక కట్టడంపై జరిగినవి కావని, అవి భారతీయ సంస్కృతి, సనాతన ధర్మంపై జరిగిన దాడులని ఆవేదన వ్యక్తం చేశారు. మహమ్మద్ ఘోరీ, గజిని వంటి వారు ఆలయంపై దాడి చేసి నేటికి వెయ్యేళ్లు పూర్తయ్యిందని గుర్తుచేశారు. నాడు శివలింగాన్ని ధ్వంసం చేసిన వారికి ఘోర పరాజయం తప్పలేదని పేర్కొన్నారు. ప్రధాని మోదీ పిలుపు మేరకు నేడు దేశవ్యాప్తంగా అన్ని శివాలయాల్లో 'ఓంకార' నాదాన్ని వినిపిస్తున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం సర్దార్ పటేల్ సోమనాథ్ పునర్నిర్మాణానికి నడుం బిగించారని, కానీ నాటి కాంగ్రెస్ ప్రభుత్వం దీనిపై తగిన నిర్ణయం తీసుకోలేదని ఆయన విమర్శించారు. 1951 లో ఆలయ పునర్నిర్మాణానికి నిర్ణయం జరిగిందని గుర్తుచేశారు. నేడు ప్రధాని మోదీ ప్రారంభించిన ఈ 'స్వాభిమాన్ పర్వ్' దేశవ్యాప్తంగా ఒక గొప్ప సంకల్ప కార్యక్రమంగా మారుతోందని తెలిపారు. భాజపా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాధామనోహర స్వామీజీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇంకా ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నపురెడ్డి దయాకర్ రెడ్డి, అధికార ప్రతినిధి షేక్ బాజి, పాతూరి నాగభూషణం, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పనతాల సురేష్, నాయకులు బొడ్డు నాగలక్ష్మి, కర్రి నాగలక్ష్మి, తోట కృష్ణ భగవాన్, తూములూరి కృష్ణ చైతన్య, మువ్వల సుబ్బయ్య, పల్లర్ కాట్ దిలీప్, రాధామనోహర స్వామీజి, కొలపల్లి గణేష్, పిట్టల గోవిందు, నున్న కృష్ణ, వెంకటేష్, వీరబాబు, ప్రవీణ్ రాంక, గొట్టిముక్కల రమేష్, రవితేజ, కర్రి సాంబయ్య,పోతం శెట్టి నాగేశ్వరరావు రాజశేఖర్, తదితరులు ఉన్నారు.ఇతర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బీజేపీ కార్యాలయంలో భోగి వేడుకలు

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో భోగి పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్‌జీ ఈ వేడుకలను ప్రారంభించారు. భాజపా హెడ్ క్వార్టర్స్ ఇంచార్జి ఉప్పల పాటి శ్రీనివాసరాజు, పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీ రామ్, రాష్ట్ర కార్యదర్శి బొడ్డు నాగలక్ష్మి, రాష్ట్ర మీడియా ఇంచార్జి కిలారి దిలీప్, అధికార ప్రతినిధి షేక్ బాజీ, మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ బాషా, దుర్గగుడి పాలకమండలి సభ్యుడు అవ్వారు బుల్లెబ్బాయి తదితరులు పాల్గొన్నారు. కొత్త పంటలతో పాటు కొత్త ఆశలను తీర్చే పండగ భోగి అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. పండగ రోజు తెలుగు వారంతా పాడిపంటలతో సమృద్ధిగా, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.




संगठन पर्व






కేంద్ర బడ్జెట్ 2026-27
వికసిత ఆంధ్రప్రదేశ్ - వికసిత భారత్ లక్ష్యం
Amaravati
ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర పన్నుల వాటా
₹64,362.16 కోట్లు
పారిశ్రామిక & ఖనిజ అభివృద్ధి
రేర్ ఎర్త్ కారిడార్ - ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక మద్దతు
మైనింగ్, ప్రాసెసింగ్, పరిశోధన & తయారీకి ప్రోత్సాహం
మేక్ ఇన్ ఇండియా లక్ష్యాలకు రాష్ట్రం కీలక భాగస్వామి
పర్యాటకం & ప్రకృతి వారసత్వం
అరకు లోయలో పర్యావరణ హిత ట్రెక్కింగ్ & హైకింగ్ ట్రైల్ అభివృద్ధి
తూర్పు కనుమల్లో ఎకో-టూరిజానికి కొత్త దిశ
స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు
Araku
తీర ప్రాంతం & మత్స్యకార అభివృద్ధి
తీర ప్రాంతాల్లో మత్స్య పరిశ్రమ విలువ గొలుసు బలోపేతం
మహిళా సంఘాలు, స్టార్టప్‌లకు భాగస్వామ్యం
కోస్టల్ ఎకానమీకి కొత్త ఊపిరి
పులికాట్ సరస్సు వద్ద బర్డ్ వాచింగ్ ట్రైల్ అభివృద్ధికి కేంద్ర బడ్జెట్‌లో ప్రాధాన్యం
వ్యవసాయం & తోటల అభివృద్ధి
కొబ్బరి, జీడిపప్పు, కోకో, గంధపు చెక్కకు ప్రోత్సాహం
అధిక ఆదాయ పంటలతో రైతుల ఆదాయం పెంపు
భారత్-విస్తార్ (AI ఆధారిత వ్యవసాయ సలహా వ్యవస్థ)
మౌలిక వసతులు & కనెక్టివిటీ
హైస్పీడ్ రైలు కారిడార్లతో దక్షిణ భారతానికి మెరుగైన కనెక్టివిటీ
పోర్టులు, జలమార్గాలు, లాజిస్టిక్స్ అభివృద్ధి
నగర-ఆర్థిక ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర మద్దతు

Declaration : Rc.(A11)A9/150-11/2023 RNI.NO.70770I1999.




Published and Printed by NOOKALA MADHUKAR on behalf of Bharateeya Janata Party and Printed at Kala Jyothi Process Pvt Ltd, Nidumukkula Village, Guntur -522016, Andhra Pradesh , A.P. Editor : VAMARAJU SREE SATYA MURTHY Phone: 0866-2441135, 9494949059. Email.kamalavani2017@gmail.com